ఈనాడు
విశాఖపట్నం

శుక్రవారం 5 జనవరి 2018 16 పేజీలు



హాయ్! బుజ్జీ!!

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.


honest - ఆనెస్ట్
honor - ఆనర్





కొన్ని రకాల చెట్లున్నాయి... ఒకటినొకటి అస్సలు ముట్టుకోవు... ఎందుకో ఏమిటో? వెంటనే తెలుసుకోవాలనుందా? ఆలస్యం దేనికి చదివేయండి మరి!

ఈ చెట్లకు సిగ్గెక్కువ!



నేలపై నెర్రలు ఏర్పడటం చూశాం కానీ ఇదేంటీ చెట్ల మధ్య పగుళ్లు కనిపిస్తున్నాయి' అనుకుంటారు ఈ ఫొటోల్ని చూసినవారెవరైనా. దీనికి కారణం చెట్లకున్న ఓ గమ్మత్తయిన తీరు. దీన్ని 'క్రౌన్ షైనెస్' అని పిలుస్తారు.

✦ ఈ స్వభావం వల్లే చెట్లు ఒకదాన్నొకటి 'అంటను ముట్టను' అన్నట్లు భలేగా పెరుగుతాయి. గుబుర్లు గుబుర్లుగా, చెట్ల కొమ్మలన్నీ దట్టమైన ఆకులతో ఉన్నా పక్క చెట్టుకు తగలకుండా ఉంటాయి. అందుకే ఈ వృక్షాల పందిర్లపైన చివర్లో సన్నని కాలువల్లా ఖాళీ స్థలం కనిపించేస్తుంది. చూడ్డానికి ఎవరో గీసిన చిత్రలేఖనంలా గమ్మత్తుగా అనిపిస్తుంది. అందుకే ఫొటోగ్రాఫర్లు కూడా కింది నుంచి వీటి అందాల్ని కెమెరాల్లో బంధించడానికి ఆసక్తి చూపిస్తుంటారు.

✦ ఎక్కువగా మలేషియా, ఇండోనేషియా దేశాల్లోని అడవుల్లో డ్రయోబలనొప్స్, యూకలిప్టస్ వంటి కొన్ని రకాల జాతి చెట్లలో చూడొచ్చు ఈ తీరు.

✦ మొదటిసారిగా 1920లో చెట్లలోని ఈ క్రౌన్ షైనెస్ గురించి ప్రపంచానికి తెలిసింది.

✦ టచ్ మి నాట్ అన్నట్లు చెట్లలో ఈ వింతేంటో అన్న దానిపై భిన్నమైన కారణాలున్నాయి అంటూ చెబుతున్నారు పరిశోధకులు. ఒకటేమో... ఆకులు తినే ఓ రకమైన పురుగులు ఒక చెట్టు నుంచి మరో చెట్టుపైకి చేరకుండా ఉండటానికే ఈ చెట్లు ఇలా ఖాళీ స్థలాల్ని వదులుతూ పెరుగుతాయని. రెండోదేమో ఒక చెట్టు ఆకులు మరో చెట్టుకు తగలకుండా, చెట్ల కిరణజన్యసంయోగ క్రియకు అడ్డు రాకుండా ఉండటానికేనని.

✦ కారణం కచ్చితంగా తెలియకపోయినా ఈ స్వభావంతో అందర్నీ ఆకట్టుకుంటున్నాయీ చెట్లు.

సబ్జెక్ట్ ల్యాబ్ - సోషల్

కనుక్కోండి!


ఒకే దేశం ఉన్న ఏకైక ఖండం ఆస్ట్రేలియా మాత్రమే అని మనకు తెలుసు. ఇక్కడున్న మ్యాప్‌ను సరిగ్గా చూడండి. మన దేశం కింద శ్రీలంక ఎలా ఉంటుందో, సరిగ్గా ఆస్ట్రేలియా కింద కూడా ఓ భూభాగం ఉంది. అయితే ఇది ప్రత్యేక దేశం కాదు. ఆస్ట్రేలియాలోని ఓ రాష్ట్రం. అయితే దాని పేరేంటో చెప్పుకోండి?



పూర్తి చేస్తారా?



గడుల సాయంతో మిగతా బొమ్మని పూర్తి చేసి రంగులేయండి



మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?

స్కూల్ సవాల్

1. హరిత విప్లవ పితామహుడెవరు?
2. ఆర్య సమాజాన్ని స్థాపించిందెవరు?
3. మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?



- ఆకల శ్రీధాత్రి, తొమ్మిదో తరగతి



- ఎంఎస్‌విఐఆర్ ఉత్తేజ్, ఏడో తరగతి, కె.వి.ఎస్, విజయనగరం

జవాబులు: స్కూల్ సవాల్:
1. ఎంఎస్ స్వామినాథన్
2. స్వామి దయానంద సరస్వతి
3. ఆర్యభట్ట

సబ్జెక్ట్ ల్యాబ్ - సోషల్: టాస్మేనియా

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు ప్రధాన కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501512
email: hb.eenadu@gmail.com


ఆణిముత్యం

మన సుగుణం మనల్ని రాజును చేస్తే,
మన మూర్ఖత్వం మనల్ని బానిసల్ని చేస్తుంది
– ఆస్కార్ వైల్డ్

అవునా!



● హిప్పోలు మనిషికంటే వేగంగా పరిగెడతాయి.



● కప్పలు నీరు తాగవు. వాటి చర్మం నుంచే దాన్ని లోపలికి గ్రహిస్తాయి.



● అంత శరీర ఆకారంతో ఉండే ఏనుగులకు చిన్న తేనెటీగల్ని చూస్తే చెప్పలేనంత భయమట.

● కొన్ని ఉడుతలు పిల్లల్ని వదిలి పెట్టేస్తుంటాయి. అలాంటప్పుడు వేరే ఉడుత వాటి బాధ్యత తల్లి తీసుకుంటుంది.





● సాలీళ్లు ఎగరలేవు, దూకుతాయంతే.

చదువుల తల్లి మురిసేలా..!



ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ విద్యాలయాలు

డిజిటల్ చదువులు.. సాంకేతిక సొబగులు

	పాఠశాలలు	విద్యార్థులు
ప్రభుత్వ	4005	3,02,966
ఎయిడెడ్	83	16,532
ప్రైవేట్	1158	2,67,304
మొత్తం	5311	6,25,035

ఈనాడు, విశాఖపట్నం – అనకాపల్లి, న్యూస్‌టుడే

వేళకు హాజరయ్యే దిశగా ఉపాధ్యాయులకు బయోమెట్రిక్ హాజరు.. పిల్లలకు డిజిటల్ తరగతులు.. సమర్థంగా మధ్యాహ్న భోజన పథకం.. బాలికలకు వృత్యంతర శిక్షణ.. వారిలో ఆత్మవిశ్వాసం పెంచి పాఠశాలలకు రప్పించేందుకు సైకిళ్ల పంపిణీ, ఆత్మరక్షణ విద్యల్లో తర్ఫీదు.. తదితర కార్యక్రమాలు సర్కారీ బడుల తీరును మార్చేస్తున్నాయి. మరో వైపు విద్యార్థులలో పోటీ పెంచి సత్ఫలితాలు సాధించే దిశగా ప్రత్యేక తరగతులు.. విజేతలకు గుర్తింపు కార్యక్రమం తదితర అంశాలతో ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్ఠ పెంచే చర్యలు ముమ్మరం అయ్యాయి. జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 'విద్యా ప్రగతి' అంశంపై వాడవాడలా చర్చలు సాగనున్నాయి.. విద్యాలయాల్లో సమస్యలు గుర్తించి పరిష్కారానికి బాటలు పడనున్నాయి. జిల్లాలోని నర్సీపట్నం మండలంలోని ధర్మసాగరం గ్రామంలో జరిగే జన్మభూమి గ్రామసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాలో విద్యాప్రగతిపై చర్చించనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో విద్య ప్రగతి దిశగా పడుతున్న అడుగులపై 'ఈనాడు' ప్రత్యేక కథనం.

తీరు మారుతోంది..

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నారు. మానవీయ విలువలు జోడించి ఒత్తిడి లేని విద్యను విద్యార్థులకు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగానే ఇటీవల విశాఖలో ఎడ్యూటెక్ సదస్సు నిర్వహించారు. పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నారు. ఇందుకు ప్రభుత్వం రూ.3,600 కోట్లు కేటాయించింది. వచ్చే నెల నుంచి ఈ పనులు కార్యరూపంలోకి వెళ్లనున్నాయి. అదనపు గదులు, మరుగుదొడ్లు, వంట గదులు, ఆటస్థలాలు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఆంగ్లమాధ్యమ పాఠశాలలను ప్రవేశపెట్టారు. ఇదివరకు అయిదేళ్లు..

మిగతా 8లో



వావ్.. వలదర్

ఈ ఏడాది మిస్ వరల్డ్ ఆస్ట్రేలియాగా ఎన్నికైన ఎస్మా వలదర్ కాకినాడలో ఒక సేవా కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తూ గురువారం విశాఖలో సందడి చేశారు.

ఈనాడు విశాఖపట్నం

శుక్రవారం 5 జనవరి 2018 | 16 పేజీలు

ధర్మసాగరానికి...

నేడు ముఖ్యమంత్రి రాక

ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి, జిల్లా అధికారులు



ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో పాల్గొనేందుకు శుక్రవారం నర్సీపట్నం మండలం ధర్మసాగరానికి విచ్చేస్తున్నారు. గ్రామసభని, బహిరంగ సభని వేర్వేరుగా నిర్వహించాలని తొలుత నిర్ణయించినా గురువారం ఈ కార్యక్రమంలో మార్పులు చేశారు.

ధర్మసాగరం (నర్సీపట్నం గ్రామీణం), న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి హెలిపాడ్ నుంచి నేరుగా గ్రామంలోకి వెళతారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం రావిచెట్టు ప్రాంతానికి చేరుకుంటారు. ఇక్కడ ముగ్గులపోటీ, ఆటల పోటీలను తిలకిస్తారు. ఐ.సి.డి.ఎస్. ఆధ్వర్యంలో అన్నప్రాశన కార్యక్రమంలో పాల్గొంటారు. కోలాటాలు, నృత్యాలను తిలకిస్తారు. ఇక్కడే విజేతలకు బహుమతులు అందజేస్తారు. అనంతరం గ్రామసభకి వస్తారు. మంత్రి అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి, ఎంపీపీ సుకల రమణమ్మ కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను కలిసి సభ ఏర్పాట్లపై మాట్లాడారు. సభలో దాదాపు పదిహేను వేలమంది కూర్చునేలా ఏర్పాటు చేశారు. సభ పక్కన విద్యావికాసం స్టాల్ ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తారు. ఈ స్టాల్ ప్రత్యేకత చాటుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి లింగేశ్వరరెడ్డి, సర్వ శిక్ష అభియాన్ పిఒ శివరామప్రసాద్‌కు కలెక్టర్ సూచించారు. సందర్శకులకు చైతన్యం కలిగించే స్థాయిలో ఏర్పాట్లు ఉండాలని సూచించారు. దీంతోపాటు వివిధ శాఖల స్టాళ్లు ఏర్పాటు అవుతాయి. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నారు. కార్పొరేట్ ఆసుపత్రుల నుంచి వైద్యులు శిబిరంలో సేవలు అందిస్తారు. రైతులకు ట్రాక్టర్లు పంపిణీ చేస్తారు.

కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ బుధవారం మధ్యాహ్నం ధర్మసాగరం సందర్శించారు. హెలిపాడ్, సభాస్థలి, గ్రామం పరిశీలించారు. పరిశుభ్రత పనులు పూర్తికాకపోవడం గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా పంచాయతీ అధికారి, డివిజినల్ పంచాయతీ అధికారి ఎక్కడని అడిగారు. వారిద్దరు అందుబాటులోకి లేరు. కాసేపటి తర్వాత డీఎల్‌పీఓ శిరీషారాణి కలెక్టర్‌ను కలిశారు. స్టాళ్లు ఏర్పాటు చేసే ప్రదేశం వరి కోతలు జరిగిన ప్రదేశం కావడంతో నేలలో వరి దుబ్బులు గుచ్చుకోవడం గమనించి నేలను సరిచేయించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. డీఆర్డీడీఏ పీడీ సత్యసాయిశ్రీనివాస్ ఏర్పాట్లను కలెక్టర్‌కు వివరించారు. జాయింట్ కలెక్టర్లు సృజన, సిరి, ఆర్డీఓ కోరాడ సూర్యారావు, డిప్యూటీ డీఎర్‌హెచ్‌ఓ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ధర్మసాగరంలో మంత్రి అయ్యన్న సతీమణి పద్మావతి, ఎంపీపీ రమణమ్మతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

అనకాపల్లి


సినిమాలు

రాజా : **ఒక్క క్షణం**
రామచంద్ర : **2 కంట్రీస్**
శ్రీసత్యనారాయణ : **హలో**
శ్రీ సత్యనారాయణ స్క్రీన్2- **జుమాంజి**
షిర్డిసాయి : **అమెజాన్ అడ్వంచర్**
పర్తిసాయి : **ఎంసీఏ**
వేంకటేశ్వర : **ఇన్‌సైడస్**

బెల్లం ధరలు

అనకాపల్లి: అనకాపల్లి బెల్లం మార్కెట్‌లో గురువారం 18,809 దిమ్మలు అమ్మకాలు చేశారు.

రకం	ధర పదికిలోలు రూ.
రంగులు	350
మధ్యరకాలు	312
నాసిరకాలు	270





కోడూరు సభలో పింఛన్ల కోసం పుస్తకాలతో నిరీక్షిస్తున్న వృద్ధులు

పింఛన్ల కోసం.. ఎదురుచూపులు

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో నిర్వహిస్తున్న జన్మభూమి మాఊరు సభల్లో పింఛను సొమ్ముకోసం వృద్ధులు, దివ్యాంగులు నానాపాట్లు పడుతున్నారు. ప్రతినెలా ఒకటో తేదీ నుంచి నాలుగో తేదీలోపు పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు ఆయా గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాలకు వెళ్లి బయోమెట్రిక్ ద్వారా వేలిముద్రలు సేకరించి వృద్ధులకు, వికలాంగులకు పింఛను సొమ్ము క్రమం తప్పకుండా ఇచ్చేవారు. అయితే రెండో తేదీ నుంచి జన్మభూమి ప్రారంభం అవ్వడంతో.. ఆయా పంచాయతీ పరిధిలోని ఎప్పుడు జన్మభూమి జరుగుతుందో అప్పుడే పింఛను సొమ్ములు ఇస్తుండటంతో అవస్థలు తప్పలేదు. సభలు సాయంత్రం 5 గంటల వరకు జరుగుతున్నాయి. చివరిగా సీఎం ప్రసంగం వినేంత వరకు పింఛను సొమ్ము ఇవ్వకపోవడంతో వృద్ధులు, దివ్యాంగులు సభల్లో ఉండలేక, వెళ్లలేక అవస్థలు పడుతున్నారు. కొంతమంది నీరసించిపోతున్నారు. సభలతో సంబంధం లేకుండా ముందుగానే పింఛను ఇవ్వాలని వృద్ధులు కోరుతున్నారు.

సంక్రాంతికి ముందే గ్రామాల్లో సన్నాహక కోడిపందేలు ఊపందుకున్నాయి. రణరంగంలో పందెంకోళ్లు కాలు దువ్వుతున్నాయి. గత ఏడాది కంటే ఈ సంక్రాంతికి పెద్దఎత్తున పందేలు నిర్వహించడానికి నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. మరో 10 రోజుల్లో పెద్దపండగ కావడంతో కోళ్లపందేలకు దీటుగా పేకాటడెన్‌లు సిద్ధమవుతున్నాయి. జూదరుల ఆట కట్టించడానికి పోలీసులూ రంగంలోకి దూకుతున్నారు.

– న్యూస్‌టుడే, అనకాపల్లి గ్రామీణం



నెమలి సై.. డేగ సైసై..



అనకాపల్లి మండలంలోని గ్రామాల్లో ఏటా సంక్రాంతి పండగ నాడు కోళ్ల పందేలు పెద్దఎత్తున నిర్వహిస్తారు. ఉభయగోదావరి జిల్లాలకు దీటుగా జిల్లాలో రాంబిల్లి, నర్సీపట్నం, ఎస్.రాయవరం, నక్కపల్లి, పాయకరావుపేట, నాతవరం, గొలుగొండ తదితర ప్రాంతాలతోపాటు అనకాపల్లిలో కోడిపందేలు జరుగుతుంటాయి. ప్రస్తుతం ఎక్కడ చూసినా పందెంకోళ్లను సన్నద్ధం చేస్తున్నారు. ప్రతిరోజు వాటికి శిక్షణ ఇస్తూ జీడిపప్పు, బాదం వంటివి అందిస్తున్నారు. గ్రామాలకు చివర పోలీసులు చేరుకోలేని విధంగా మామిడితోటలు, చెరువు గట్లను సిద్ధం చేస్తున్నారు. గత ఏడాది కోడి పందేలను అడ్డుకోవాలని కోర్టులు ఆదేశించినా ఎక్కడా అమలు కాలేదు. పోలీసుల కళ్లుగప్పి మరీ పందేలు నిర్వహించారు. ఈ ఏడాదీ అలాగే చేయాలని ఒకపక్క నిర్వాహకులు స్థావరాలు సిద్ధం చేస్తున్నారు.

మొదలైన సన్నాహక సందడి



కొండుపాలెంలో ముందస్తుగా నిర్వహిస్తున్న కోడిపందేలు

గ్రామాల్లో సన్నాహక పందేలు జోరుగా సాగుతున్నాయి. గుట్టుచప్పుడు కాకుండా తోటల్లో, చెరువుగట్లపై పందేలు నిర్వహిస్తున్నారు. పోలీసులు స్థావరాలు కనుక్కొని దాడులు చేస్తే తప్పించుకొనేందుకు వీలుగా తమ అనుచరులతో గస్తీ పెట్టారు. కొత్తవాళ్లు గ్రామాలకు వస్తే వారి వివరాలు ఆరా తీస్తున్నారు. పోలీసులు, పత్రికా విలేకరులు అవునో కాదో తెలుసుకొని పందెం నిర్వాహకులకు ముందుగానే సమాచారం ఇచ్చేందుకు ఏర్పాట్లు సైతం పూర్తి చేశారు. గ్రామాల్లో సంక్రాంతి మొదలుకొని ఉగాది వరకు తీర్థాలు ఉండటంతో అప్పటివరకు పందేలు జరుగుతూనే ఉంటాయి. ఇటీవల వెంకటరమణపేటలో సంక్రాంతి సన్నాహక కోడిపందేలు నిర్వహిస్తున్నారని సమాచారం అందడంతో గ్రామీణ పోలీసులు దాడులు చేసి కోళ్లు, నగదు, ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. గస్తీ నిర్వహిస్తున్న తమ అనుచరులు ముందుగా సమాచారం ఇవ్వడంతో పందెం నిర్వాహకులు పోలీసులకు దొరక్కుండా జారుకున్నారు.

తర్ఫీదు పొందుతున్న పుంజులు

ఈ ఏడాది ఇప్పటికే పుంజులను సిద్ధం చేశారు. సుదూర ప్రాంతాల నుంచి కోడిపందేలు ఆడటానికి నమ్మకంగా వచ్చే వారికి ముందుగానే స్థావరాల సమాచారం అందించారు. ఉభయ గోదావరి జిల్లాలతోపాటు కోరాపుట్, ఒడిశా వంటి ప్రాంతాల నుంచి పందెం కోళ్లను రూ.10వేలు నుంచి 20 వేలు పెట్టి తెప్పిస్తున్నారు. రోజు వీటికి ఉదయపు నడకతోపాటు నీటిలో ఈత వంటివి చేయిస్తున్నారు. ఎప్పటికప్పుడు వీటి పని తీరు పరిశీలించడానికి పందెంరాయుళ్లు వచ్చి వెళుతున్నారు.

సిద్ధం అవుతున్న నగదు

కొందరు జోరుగా బ్యాంకులకు చేరుకొని ఖాతాల్లో నగదును దఫదఫాలుగా అనుమానం రాకుండా విత్‌డ్రా చేసుకుంటున్నారు. దీంతో బ్యాంకుల్లో భారీగా రూ.లక్షల కొద్దీ నగదు గత ఐదు రోజులుగా విత్‌డ్రా అవుతోంది. మరోపక్క అధిక వడ్డీలకు నగదు తెచ్చి మరీ పోటీల్లో పాల్గొనడానికి పందెంరాయుళ్లు సిద్ధం అవుతున్నారు. సన్నాహక పందేల్లోనే రూ.లక్షల నగదు చేతులు మారుతోంది. ఇక పండగకు రూ.కోట్లలో పందేలు ఉంటాయి.

కోడిపందేలు నిర్వహిస్తే ఉపేక్షించం



కోడి పందేలు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదు. దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తాం. సంక్రాంతి పండగ ముసుగులో జరిగే కోడిపందేలు, పేకాటలు నిర్వహించకూడదు. గ్రామాల్లో పోలీసు గస్తీ నిర్వహిస్తున్నాం. స్థావరాలను ముందుగా గుర్తించి వాటిపై నిఘా పెట్టాం. అన్ని ప్రాంతాల నుంచి పక్కా సమాచారం సేకరిస్తున్నాం. గతంలో కోడిపందేలు నిర్వహిస్తూ పట్టుబడిన వారిని పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తున్నాం. ఈ సంక్రాంతికి ఎక్కడా కోడిపందేలు నిర్వహించకుండా గట్టి చర్యలు తీసుకుంటాం. – **ఆదినారాయణరెడ్డి, గ్రామీణ, ఎస్సై, అనకాపల్లి**

ఘనంగా కొణతాల జన్మదిన వేడుకలు



పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న పెదబాబు

అనకాపల్లి, న్యూస్‌టుడే: మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ జన్మదిన వేడుకలు పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. రింగ్‌రోడ్డులోని కొణతాల క్యాంప్ కార్యాలయం ఆవరణలో వర్తక సంఘం అధ్యక్షుడు కొణతాల పెదబాబు కేక్ కోశారు. సుమారు రూ.60వేల విలువైన చీరలు 250 మందికి, 120 మందికి బియ్యం పంపిణీ చేశారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పలువురు మాట్లాడారు. మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ మలసాల కిశోర్, మాజీ కౌన్సిలర్‌లు డీవీ కృష్ణరావు, పీలా నాగశ్రీను, మడగల శ్రీను, సిరసపల్లి ఆదిబాబు, పి.జగన్‌మోహనరావు, ఆళ్ల రామచంద్రరావు, ఎంఎల్‌పీ ప్రసాద్, వల్లభ నారాయణ పాల్గొన్నారు. ఎటీఆర్ ఆసుపత్రిలో ఉత్తరాంధ్ర సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు కాండ్రేగుల చందు ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చిన్న, బాను, నాని, నాయుడు పాల్గొన్నారు.

కశింకోట: కొణతాల జన్మదిన వేడుకలు కశింకోటలో నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ మలసాల కిశోర్, ఎంపీటీసీ దాడి నాగరాజు, పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు వేగి రామకోటేశ్వరరావు పాల్గొన్నారు.

పెరుగుబజార్ రహదారి విస్తరణపై పరిశీలన

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని పెరుగుబజార్ రహదారి విస్తరణ పనులపై ప్రైవేటు కన్సల్టెన్సీతో తయారుచేసిన మ్యాప్ ఆధారంగా ఇక్కడ చేపట్టబోయే పనులను టౌన్ ప్లానింగ్ అధికారులు గురువారం పరిశీలించారు. విస్తరణ చేపట్టనున్న 50 అడుగులతో రహదారి ఏ విధంగా ఉంటుందన్నది మ్యాప్ తయారుచేశారు. దీన్ని ఇక్కడి భవన యజమానులకు చూపించారు. రహదారి విస్తరణ పనులు ఎలా జరుగుతాయి.. అనంతరం రూపురేఖలు వివరించారు. ఈసందర్భంగా ఏసీపీ అమ్మాజీరావు మాట్లాడుతూ పెరుగుబజార్‌లో 50 అడుగుల మేర చేపట్టనున్న విస్తరణ ఈ నెలలో ప్రారంభిస్తామని పేర్కొన్నారు. 131 భవనాలను నిర్ణయించిన మార్కుమేరకు తొలగిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో టౌన్‌ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ ఏడాది మార్చి31 వరకు బీపీఎస్‌ను పొడిగించినట్లు ఏసీపీ అమ్మాజీరావు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



మ్యాప్ ఆధారంగా పరిశీలిస్తున్న ఏసీపీ అమ్మాజీరావు



ప్రదర్శన ఇస్తున్న చిన్నారులు

ఆకట్టుకున్న బొమ్మలాట

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కొండకొప్పాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా 9వ తరగతి విద్యార్థులు స్వచ్ఛ భారత్, మొక్కల సంరక్షణపై బొమ్మలాట ప్రదర్శించారు. ఉపాధ్యాయురాలు పిళ్లా నిర్మల ఆధ్వర్యంలో విద్యార్థులు స్వచ్ఛ భారత్‌పై నిర్వహించిన బొమ్మలాట ఆకట్టుకుంది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బుద్ద శివనాయుడు, ఉపాధ్యాయులు ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతిఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకొని స్వచ్ఛాంధ్రప్రదేశ్‌లో భాగస్వామ్యం కావాలని గొలగాం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాండ్రేగుల సత్యనారాయణ పేర్కొన్నారు. మండలంలోని గొలగాంలో జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం స్వచ్ఛాంధ్రప్రదేశ్ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులతో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. పంచాయతీ కార్యదర్శి నరసింగరావు మాట్లాడుతూ ప్రభుత్వం మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.15 వేలు అందిస్తుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీఆర్వో సత్యవతి, అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

తాళ్లపాలెం(కశింకోట), న్యూస్‌టుడే: ప్రతిఇంటా మరుగుదొడ్లు తప్పనిసరిగా నిర్మించుకొని గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులంతా నినాదాలు చేశారు. మండలంలోని తాళ్లపాలెం, బంగారయ్యపేట గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులంతా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన కల్పిస్తూ గురువారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. మరుగుదొడ్లు ఉపయోగం, పరిశుభ్రతపై నినాదాలు చేశారు. అనకాపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కాయల మురళీధర్, ప్రిన్సిపల్ మళ్ల మాణిక్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గొలగాంలో అవగాహన కల్పిస్తున్న ప్రధానోపాధ్యాయుడు

అనకాపల్లి

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

అనకాపల్లి గ్రామీణం: మహిళలు అన్నిరంగాల్లో రాణించి సమాజంలో కీలకపాత్ర పోషించాలని మారేడిపూడి సర్పంచి ఈగల నూకరత్నం పేర్కొన్నారు. మారేడిపూడి ప్రాథమిక పాఠశాలలో గురువారం సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని ఉపాధ్యాయురాలు లక్ష్మిని సత్కరించారు. ఎంపీటీసీ సభ్యుడు రేబాక ప్రసాద్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే స్త్రీల విద్యకోసం ఎనలేని కృషి చేశారన్నారు. సాలాపు కనకరాజు, పద్మ, ఈగల కృష్ణమూర్తి పాల్గొన్నారు.

జన్మభూమిలో ప్రజాప్రతినిధులు

స్వచ్ఛత పాటిస్తామని మాటివ్వండి..



ఉపాధి కూలీలకు గునపాలు పంపిణీ చేస్తున్న పీలా

అనకాపల్లి, న్యూస్‌టుడే: 'మీరంతా నాకు మాట ఇవ్వాలి. స్వచ్ఛభారత్‌లో అనకాపల్లి ప్రథమ స్థానం సాధించే విధంగా సహకరిస్తామని ప్రమాణం చెయ్యాలి' అంటూ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పిలుపునిచ్చారు. స్థానిక భీమునిగుమ్మంలో గురువారం నిర్వహించిన జన్మభూమి సభలో పాల్గొన్న అందరిచేత స్వచ్ఛభారత్‌కు కట్టుబడి ఉంటామని ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చాలామంది చెత్తను తీసుకువచ్చి మురుగుకాలువలు, రహదారులపై వేస్తున్నారని.. ఇది సరికాదని అన్నారు. చెత్త వేసేందుకు మరో 100 డబ్బాలు రప్పిస్తున్నామని, అందులోనే వేయాలని పేర్కొన్నారు. చాలామంది పారిశుద్ధ్య కార్మికులు సరిగ్గా రావడం లేదని ఫిర్యాదులు చేస్తున్నారని.. అసలు చెత్తను డబ్బాలో వేస్తే వారితో పనేముందని ప్రశ్నించారు. చంద్రన్నబీమా పథకం కింద రూ.5 లక్షలు చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. చంద్రన్న కానుకలు, గృహనిర్మాణాలకు సంబంధించిన ధ్రువపత్రాలు అందించారు. జోనల్ కమిషనర్ సుబాని, తెలుగుదేశం పార్టీ నేతలు బొలిశెట్టి శ్రీనివాసరావు, కొణతాల వెంకటరావు, బీఎస్ఎంకే జోగినాయుడు, కొణతాల రత్నకుమారి, ఆడారి జగన్నాథరావు పాల్గొన్నారు.

అనకాపల్లి గ్రామీణం: పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనేక సంక్షేమ పథకాలు రూపొందిస్తున్నారని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పేర్కొన్నారు. చింతనిప్పుల అగ్రహారంలో గురువారం జన్మభూమి-మాఊరు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉగాదికి కొత్తగా మంజూరైన 35 పింఛన్లు అందిస్తామని తెలిపారు. నియోజకవర్గంలో 14వేలు రేషన్‌కార్డులు మంజూరు చేశామని, వడ్డీలేని రుణాలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.750కోట్లు మంజూరు చేశారని అన్నారు. గ్రామంలో ఇళ్లులేని 100 మందికి ఎన్టీఆర్ హౌసింగ్ స్కీంలో లేఅవుట్ వేసి మంజూరు చేస్తామన్నారు. అనంతరం ఉపాధి హామీ కూలీలకు గునపాలు, చంద్రన్న సరకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సూర్యచంద్రరావు, ఆర్డీవో సూర్యకళ, ఈవోఆర్డీ అప్పలరాజు, డిప్యూటీ తహసీల్దార్ శ్రీరామ్మూర్తి, జన్మభూమి కమిటీ సభ్యులు, మండల శాఖల అధికారులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చంద్రన్న కానుక అందజేస్తున్న ఆర్డీవో



సమస్యలు వింటున్న ఎమ్మెల్యే

సుందరయ్యపేట(కశింకోట): మహిళా సాధికారికతే ధ్యేయంగా ప్రభుత్వం కృషిచేస్తుందని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని సుందరయ్యపేటలో ఈవోఆర్డీ కె.ధర్మారావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన గ్రామసభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామంలో ఎల్ఈడీ దీపాలను స్విచ్ ఆన్ చేసి ఎంపీపీ పంచదార్ల లక్ష్మి చేతుల మీదుగా ప్రారంభించారు. కొత్తపల్లిలో తహసీల్దారు కుంచె జ్ఞానవేణి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో అనకాపల్లి ఆర్డీవో ఎం.వి.సూర్యకళ లబ్ధిదారులకు చంద్రన్న కానుకలను అందజేశారు. అచ్చెర్ల గ్రామంలో ఎంపీడీవో బి.వి.సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో వివిధ సంక్షేమ పథకాలను వివరించారు. జడ్పీటీసీ సభ్యురాలు మలసాల ధనమ్మ, సర్పంచులు బండారు శ్రీను, బుదిరెడ్డి గంగయ్య, పొన్నాడ రాజు, మండల తెదేపా అధ్యక్షులు మలసాల రమణరావు, డీసీసీబీ ఛైర్మన్ సిదిరెడ్డి శ్రీనివాసరావు, అనకాపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ మురళీధర్ పాల్గొన్నారు.

పల్లె కబుర్లు

కశింకోట : సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ నాయకులు దాకారపు శ్రీనివాసరావు అన్నారు.

● ప్రభుత్వ నిబంధనలు అనుసరించి జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో గురువుభీమవరాన్ని రాష్ట్రంలో మొదటి పదిస్థానాల్లో నిలపడంపై ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ సర్పంచి ద్వారపురెడ్డి ఆదియ్యమ్మను గురువారం సన్మానించారు.

కొత్తూరు(అనకాపల్లి): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి గ్రామసభలను పోలీస్ రక్షణలో నిర్వహించుకోవాల్సి వస్తోందని సీపీఐ ఆరోపించింది.

● దిబ్బపాలెంలో చెంబుకు శవయాత్ర నిర్వహించారు. బహిరంగ మలవిసర్జన వీడాల్సిందేనని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వరరావు నేతృత్వంలో ఇలా ప్రచారం చేశారు.

● మార్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఇటీవల పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయురాలు మొక్కరాల వెంకట నాగ ఊర్మిళ రూ. పది వేలతో కొనుగోలు చేసిన 30 ఆటల వస్త్రాలు(స్పోర్ట్స్ డ్రెస్) బహూకరించారు.

అనకాపల్లి గ్రామీణం : ఉగాదికి కొత్త పింఛన్లు పంపిణీ చేస్తామని ఎంపీడీవో వెంకటరమణ పేర్కొన్నారు. కోడూరులో గురువారం జరిగిన జన్మభూమి సభలో ఆయన మాట్లాడారు.

చల్లగా.. తల్లి దీవెన



తమ తల్లులకు పాదాభివందనం చేస్తున్న వివిధ పాఠశాలల విద్యార్థులు

కశింకోట, న్యూస్‌టుడే: స్పందించే హృదయం ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం కశింకోట మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు తల్లి దీవెన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక దురిశేటి పెదనరసింహం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఎ.శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన మాతృవందనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందించే హృదయం సంస్థ విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించే కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. సంస్థ అధ్యక్షులు కె.వి.రమణ మాట్లాడుతూ భారతదేశంలో తల్లికి చాలా ప్రాముఖ్యత ఉందని దానిని విద్యార్థులకు తెలియజేసే ప్రయత్నం చేస్తున్నామన్నారు. వెదురుపర్తి, బయ్యవరం, కశింకోట బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.పైడికొండ, ఎం.రమణశ్రీ, జి.శశికళ, ఉపాధ్యాయులు పి.వి.సుబ్బారావు, నంబా రమణ, సంస్థ సభ్యులు ఎ.దక్షిణామూర్తి, ఎస్.రమేష్, ఎ.మూర్తి, ఎ.నాగేశ్వరరావు, తాయారమ్మ, పద్మజ, ఎ.రవి, గిరిజ, కె.సోమశేఖర్ పాల్గొన్నారు.

కొండుపాలెం గ్రామసభలో ఎంపీటీసీ సభ్యుడి రగడ

సమాచారం ఇవ్వలేదని ఆరోపణ

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: అనకాపల్లి మండలంలోని కొండుపాలెం గ్రామంలో గురువారం తహసీల్దార్ సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో ఎంపీటీసీ సభ్యుడు శెట్టి వెంకటరమణ చిందులేశారు. ముఖ్యమంత్రి సందేశం గ్రామస్థులకు చదివి వినిపించిన అనంతరం సభను ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శి మైకులో మాట్లాడుతుండగా ఎంపీటీసీ సభ్యుడు శెట్టి వెంకటరమణ సభా ప్రాంగణానికి చేరుకొని తహసీల్దార్, అధికారులతో వాగ్వాదానికి దిగారు. 'అధికార పార్టీ ఎంపీటీసీ సభ్యుడై ఉండి.. నా సొంత గ్రామంలో జన్మభూమి సభ జరుగుతున్నప్పుడు నాకు సమాచారం ఎందుకు ఇవ్వలేద'ని ఆగ్రహం వ్యక్తం చేశారు. మైకు లాక్కొని విరగ్గొట్టినంత పని చేశారు. ఈ గ్రామ సర్పంచి మధుపాడ భవాని, ఆమె భర్త మధుపాడ శ్రీనివాసరావుతో ఎంపీటీసీ సభ్యుడికి ఆది నుంచే విభేదాలు ఉన్నాయి. దీంతో ఇక్కడ సభలు నిర్వహించాలంటే అధికారులకు కత్తిమీద సామే. ఈ నేపథ్యంలో అధికారులు, తహసీల్దార్ కలుగజేసుకొని సర్దిచెప్పి వేదికపై కూర్చొబెట్టి, ఆయనతో మాట్లాడించడంతో వెంకటరమణ శాంతించారు. అనంతరం తహసీల్దార్ సత్యనారాయణ మాట్లాడుతూ జన్మభూమితోనే గ్రామసమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. గునపాలు, చంద్రన్న సంక్రాంతి సరకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల శాఖల అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



కొండుపాలెం సభలో మాట్లాడుతున్న ఎంపీటీసీ సభ్యుడు శెట్టి వెంకటరమణ

ఆధునిక పద్ధతుల్లో పశుపోషణ

పరవాడపాలెం(కశింకోట) : ఆధునిక పద్ధతుల్లో పశుపోషణ చేపట్టి అధిక పాలదిగుబడి పొందాలని డెయిరీ అధికారులు సూచించారు. మండలంలోని పరవాడపాలెం గ్రామంలో పాల ఉత్పత్తి సహకార సంఘంలో 80 మంది పాడిరైతులు గురువారం విశాఖపట్నం విహార యాత్రకు వెళ్లారు. ఈ సందర్భంగా వారికి పశుపోషణపై మెలకువలు వివరించారు. డెయిరీ ప్రాంతీయాధికారి ఎన్.నాగేశ్వరరావు, పర్యవేక్షకులు ఎస్.రాంబాబు, నాగేశ్వరరావు, సంఘ అధ్యక్షులు గుర్రాల సత్యారావు, వేతన కార్యదర్శి పరవాడ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



విహారయాత్రకు బయలుదేరిన పరవాడపాలెం పాడిరైతులు

ఉచిత కంటి వైద్య శిబిరం

కొత్తూరు(అనకాపల్లి): సత్యనారాయణపురంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది. శిబిరంలో సత్యనారాయణపురం, మూలపేట, డీబీ కాలనీ, సుబ్రహ్మణ్యకాలనీల నుంచి సుమారు 150 మంది వచ్చి పరీక్షలు చేయించుకున్నారు. విశాఖ ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి బృందం పరీక్షలు చేసి, 22 మందికి ఆపరేషన్ల కోసం సంప్రదించాలని సూచించారు. ఏఎంఏఎల్ కళాశాల ఒకటో బృందం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పథక అధికారి డాక్టర్ వాసుదేవరావు, మాజీ సర్పంచి తాడి శ్రీరాములు, కోరాడ మహేష్‌బాబు, జోగా సత్యారావు, జోగా అప్పారావు, రామచంద్రరావు, తులసిలక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా బ్రెయిలీ జయంతి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో బ్రెయిలీ జయంతి వేడుకలు గురువారం జరిగాయి. విభిన్న ప్రతిభావంతుల సంఘ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రతిభ చూపిన దివ్యాంగులను సత్కరించారు. కార్యక్రమంలో సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు వీరుయాదవ్, దివ్యాంగుల హక్కుల పోరాట సమితి గ్రామీణ జిల్లా అధ్యక్షులు డి.రాము, అంధుల అసోసియేషన్ సంఘ అధ్యక్షుడు కె.వెంకటేశ్వరావు పాల్గొన్నారు. అంతకు ముందు బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఆమ్‌ఆద్మీపార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు దివ్యాంగులకు వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ డాక్టర్ సీతల్, అనకాపల్లి కన్వీనర్ కొణతాల హరినాథ్‌బాబు పాల్గొన్నారు. బ్రైట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు.

కశింకోట, న్యూస్‌టుడే: అంధుల పాలిట విద్యాదీపం లూయిస్ బ్రెయిలీ అని ఐఈఆర్టీ బి.వి.రమణమ్మ అన్నారు. స్థానిక 2వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ప్రత్యేక అవసరాల పిల్లల వనరుల కేంద్రంలో జాతీయ దివ్యాంగుల హక్కుల వేదిక ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని ఇ.వరలక్ష్మి, ఉపాధ్యాయిని ఎ.వరలక్ష్మి, హక్కుల వేదిక ప్రతినిధులు బుగిడి నూక అప్పారావు, జాగారపు సత్యం పాల్గొన్నారు.



దివ్యాంగులను సత్కరిస్తున్న సంఘ సభ్యులు


CLASSIFIEDS

BIRTHDAY GREETINGS



BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS



REAL ESTATE

FLAT FOR SALE

3 BHK Apartment Flats available for Sale at Sheelanagar Cost per Sft.: 2500/- Cont: 9494166863, 0891-2574666.

రూ.50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.



AGRIBUSINESS

FOR SALE

బల్క్ కొబ్బరి మొక్కలు అమ్మకం 6-7 Fts. కొబ్బరి మొక్కలు అమ్మకొనకు కలవు విశాఖపట్నం శొంఠ్యాం Ph: 9000598666, 9493768777.

AUTOMOTIVE

VEHICLES WANTED

Wanted Tata Indica, Tata Indigo, Swift D-Zire for Dry Lease ✆ 9494467595, 7702011223.

BOOK YOUR CLASSIFIED

ఈనాడు ఈనాడు క్లాసిఫైడ్స్ బుకింగ్ ...
UPTO 5 LINES - 510/- 5% GST
3 ADS SPL. PACKAGE - 1300/-
Please Call:
80085 97604, 80087 09365

BUSINESS SERVICES

BUSINESS OFFER

ICMAS - Abacus & Vedic Maths Franchisee for Rs.25K only, Ltd. Centers Available, Cont. 9290446775/ www.icmas.info

Wanted Independent Business Associates to do Part / Full Time work in wellness Industry to make Extra Income. Age 25+ ✆ 7842176975.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉండి ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్స్ కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారయ్యిన కొంటాం, అగ్రిమెంట్. నవదీప్ ఎంటర్‌ప్రైజెస్. ✆ 84668 78284.

గొప్ప బిజినెస్ ఛాన్స్: చాయ్‌బాబు చాయ్ కంపెనీకి డిస్ట్రిబ్యూటర్స్ & టీ స్టాల్స్ కొరకు సంప్రదించండి. ★ ఆమదాలవలస మరియు విశాఖపట్నం. Contact: 90141 42345.

CCTV

CC TV Sales & Services, Installation, AMC Wifi Cams Price- 3,000/- Best offers for Apartment ✆ 9393345689, 8686045689.

BUILDING & CONSTRUCTION

మీ విలువైన ఇంటి స్థలాలకు (Sites) లేఅవుట్‌లో స్థలాలకు ఫెన్సింగ్ పోల్స్ వేయబడును & ఇంటి స్థలాలకు బలమైన రాయితో పునాది కట్టబడును ✆ 8074433077.

COMPUTERS

కేవలం 2 Hoursలో కంప్యూటర్ రిపేర్ చేయబడును. మా వద్ద IInd hand Laptop & Computers అమ్మబడును, కొనబడును. Cont: 9866321992.

EDUCATION

M.B.A., M.A., M.Sc. (All Sub), B.Com., B.A., B.Sc. (All Sub), Diploma. B.Tech., M.Tech., M.Phil., Ph.D., D-Parmacy, Paramedical Courses. Blise, Mlise, Clise. Noble Institute of Education, Dwarka Nagar, Vizag. 0891-2543786, 80083 03655

SPOKEN ENGLISH

'Business English' for Working Professionals. Drafting, Spoken English Mails, Letter Writing. ✆ 0891-6674888/ 99591 29888.

HOME TUTIONS

"ACHIEVERS" HOME Tuitions (Exp 15 Yrs) 1st-10th, Inter, +1, +2, EAMCET, NEET, IIT, Engg., * Exp Fac* * Weekly Tests* (Spl. Care for "Average" Students) Ph : 9581919451.

JOB TRAINING

Medical Transcription Online & In House Training by Exp. Faculty, with Job Asst., Option to work from Home after Training at Vizag. Housewives, Rtd., Persons also welcome. Ph: 8367665511 / 9502112288.

Solar Power Jobs-on Job Training with Employment ITI/Diploma/B.Tech. All Sreams Eligible. ✆ 73964 94115, 91339 57644.

HEALTH CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరగడానికి/ తగ్గడానికి, జాయింట్ పెయిన్స్‌కు విశాఖపట్నం: హోటల్ దక్షాయని, చావులమదం జంక్షన్, స్టేషన్ రోడ్, ప్రతినెల 5, 19 తేదీల్లో మందులు.

PILES

మూలవ్యాధి భగందరము ఫిషర్ (స్పెషలిస్ట్) రోగము ఎంత పాతదైనా గ్యారంటీ నివారణ Dr. ప్రేమ్‌కుమార్, B.Sc., BAMS, Dr. డిప్. Dip. సింగ్‌హోటల్ ఎదురుగా వైజాగ్, సూర్యాబాగ్, BC రోడ్ ✆ 9866070593, 8309200608.

HOME NEEDS

PEST CONTROL

No Smell, No Polution Genuine & Safe. Govt. Licenced Spl. in Termite & Cockroach Coastal Pest Control. Ph: 0891-6532121, 8121219307.

Pest Masters India (Bayer Network Partner & ISI Certified) Call: 9866544868 for Pest Control Services (Termite, Cockroach etc.)

Hari Pestcontrol: White Ants, Cockroaches, Rats, Lizards, Spider for Old & New Buildgs, Aptmt Services ✆ 9000253382, 9010001239.

చెదలు 5సం॥ వారెంటీతో నివారణ. వాసనరాని, మరకలు పడని కెమికల్స్, ఇల్లు ఖాళీ చేయవలసిన అవసరం లేదు. బొద్దింకలు జెల్‌తో 24 గం॥ల్లో నివారణ. టర్మైట్ పెస్ట్ కంట్రోల్స్ ✆ 9246416417

INDUSTRY

Earth Movers Hire Hydralic Roller available for Rent. Ph: 9000598666, 9966777773.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

దక్షిణ కేరళ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ జ్యోతిష్య, వాస్తు నిపుణులు పండిట్ శ్రీ జె.డి. రావుగారు మీ యొక్క దీర్ఘకాలిక సమస్యలు, విద్య, ఉద్యోగం, వ్యాపారం, ఆరోగ్య, ఆర్థిక సమస్యలు, భార్యభర్తల వివాదాలకు త్వరిత మరియు శాశ్వత పరిష్కారములను వెంటనే చెప్పగలరు. వివరాలకు వెంటనే సంప్రదించండి. ✆ 99486 23227.

PEOPLE CARE

OLD AGE HOME

మదర్ & ఫాదర్ ఓల్డేజ్‌హోం & హోంనర్సింగ్ సర్వీసెస్ గురుద్వారా జంక్షన్ వద్దవున్న మా ఓల్డేజ్‌హోంలో డాక్టర్ పర్యవేక్షణలో వృద్ధులకు, బెడ్ పేషెంట్లకు ఆత్మీయసేవలు & మీ ఇంటివద్దకే నర్సింగ్ సేవలు. ✆ 7794948777.

REAL ESTATE

FLAT FOR SALE

3 BHK Flat 2270 Sft. N/F & S/F at Plot No.36 Doctors Colony, Seethammadhara. Ready to Start. Contact: 9866611179 / 9640755318.

2 BHK 1025 Sft 3rd Floor Gitam College Main Road, Lift, Car Parking, Yendada. ✆ 8099920300.

100% Bank Loan Buy New Apartment with 0% Down Payment & Registration Charges Free as special offer. ✆ 9703400023/ 27.

Dabagardens 2 BHK 960 Sft 10 Yrs Old. 100% Vastu Lift, Woodwork, C. Park @ Nellore Mess @ 40L. No Brokers. ✆ 9000796797, 9989681808.

Sft 2200/- only. 1600 SFt 3 BHK, 1st Floor Flat at Chinamushidiwada E/F ready to occupy. 5000/- Per Sq.Y. @ Pendurthi. ✆ 99512 44727, 94945 13707.

3 BHK (1200 Sft.) Bookings open for East & West facing at 100 Ft. Road Gajuwaka Good Vasthu & Price Ph: 9505210255.

3 BHK Flat for Sale 1490 Sft. E/F Flat No.107 2nd Floor Green- Meadows Near Ele. Sub Station, R&B Jn. Madhavadhara Vizag-18 ✆ 9949798460, 9949990191.

34 లక్షలు, 3 బెడ్ రూమ్ ఫ్లాట్, 1420 Sft, ఈస్ట్ ఫేసింగ్, సెకండ్ ఫ్లోర్, 2 కార్ పార్కింగ్, లిఫ్ట్, పీఎం పాలెం దగ్గర, హైవేకి 1KM, రిజిస్ట్రేషన్ చార్జీలు ఫ్రీ. క్యాష్ పార్టీస్ స్పెషల్ డిస్కౌంట్ ✆ 9059119567

HOUSE FOR SALE

At Vizag House with VUDA LP No. Construction Cost Per Sft. Rs. 1499/- Plots Avl 90, 167, 180, 200, 267 Sq.Yds. (1) Near Vizag City at "Y" Jn., Near IIM Dorathota Bheemili Road (2) Atchutapuram (3) Pendurthi in Gated Community. 65% Bank Loan. Venugopal, Director, Diamond Home Projects. 7995881655.

Independent House 3 Floors 100 Sq.Yds North Facing at BVK College Backside Road, Dwarakanagar, Vizag. ✆ 7995106813.

800 SFt 2 BHK Flat E/F & 183 Sq.Y. VUDA Layout Bit for Sale @ Bheemunipatnam Bank Colony. Contact: ✆ 82971 30888.

పెందుర్తి BRTS రోడ్డుకు అతి దగ్గర్లో Opp. నవ్యభారత్ స్కూల్ 145 గజాలు E/F ఆండర్ కన్‌స్ట్రక్షన్‌లో ఉన్న 2 B/R డీలక్స్ ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకం. ✆ 9985799178.

అనకాపల్లి ఆనందనిహోమ్స్‌లో ఉడా అప్రూవ్డ్ లేఅవుట్‌నందు విల్లాస్ ఫర్ సేల్. 26 లక్షలు నుండి. Cont: 9502839924, 9848039898.

ఆనందపురం హైవేకి 0.5KMలో ఇండిపెండెంట్ హౌస్ 35 L (167 Sq.Y) 48 Acrs లో మెగా గేటెడ్ కమ్యూనిటీ ఉడా అప్రూవ్డ్ లేఅవుట్ ఫ్లాట్స్ కలవు. బ్యాంక్ లోన్. ✆ 96403 00089.

నూతన సంవత్సర & సంక్రాంతి పండుగ బంపర్ ఆఫర్స్ 148 గజ ఇండిపెండెంట్ హౌస్ రూ॥ 23 లక్షలు 111 గజ ఇండిపెండెంట్ హౌస్ రూ॥ 16 లక్షలు మాత్రమే. ✆ 96032 67283/ 92476 34212.

LAND FOR SALE

3 Acres Land for Sale at Bheemili, Ready to Construct 267 Yds VUDA Plot for Sale at Satya Kalyani, Layout. ✆ 99894 58845.

పెందుర్తికి 12 KM దూరంలో గుల్లేపల్లి K. సంతపాలెంలో హైవేకు 2nd బిట్ సుమారు 2 Acr. అవుట్‌రేటుకు కలదు. సొంత రిజిస్ట్రేషన్ పార్టీస్ మాత్రమే. ✆ 81215 32500.

PLOT FOR SALE

Mega Township @ Anandapuram R.Tallavalasa VUDA Plots & 2 BHK Houses in Fully Developed & Residential Area. Spot. Reg. ✆ 97030 12206.

NH-16 Facing VUDA approved Gated Community Plots @ Tagarapuvalasa with 75% Loan available on Market Value. Ph: 7799322211.

VUDA Aprvd Plots INS Kalinga Behind Nr. Dorathota Road, Bheemili, Nidigattu, L.P. No. 42/17, All Faces & Spot Reg. Ct: ✆ 93983 09489.

Commercial Plot 450 Sq.Yds G+1 2 Floors Old House Sale. At Ramatalkies North 40' Road Size 51x80 Venugopal. ✆ 79958 81655.

PLOT FOR SALE
YENDADA Prime location
40x60: 267 sq yards,
East facing open plot for sale.
Contact Genuine buyers only.
+918374241999

సింహాచలేశ్వరవారి VUDA ప్లాట్లు @ ఆనందపురం, భీమిలి, తగరపువలస, బోగాపురం, దాకమర్రి, అచ్యుతాపురం స్పాట్ రిజి॥ ✆ 9246667272, 9246267272.

VZM to VSP హైవే ఆనుకొని బెలాలమ్ దగ్గర ఉడా అప్రూవుడ్ గేటెడ్ కమ్యూనిటీలో అన్ని సదుపాయాలతో ప్లాట్లు, అపార్ట్‌మెంట్స్ ఇండిపెండెంట్ హౌస్‌లు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, లోన్ సౌకర్యం. 7702969356, 9603103764.

గుంటూరు బస్టాండ్‌కు 3 KM దూరంలో 8 లైన్ల హైవే ప్రక్కన సరస్ రోడ్డుకు దగ్గరలో తిరుమల గార్డెన్ 360 అపార్ట్‌మెంట్స్ ముందు ఉ॥ ఫేసింగ్ 496 గజాలు, డెవలప్‌కు. ✆ 92908 05154.

చోడవరం కంటే ముందు 2 బస్సులేక్కడ 2 ఊర్ల మధ్యన వెంటనే ఇళ్లు కట్టుకొనేల కొంటు, వాటర్, కాలువలు కట్టిన 200, 234 చ॥గ॥ 2 ప్లాట్లు కలవు. చ॥గ॥ రూ॥ 2500/- ✆ 9700477222.

సవరవిల్లి, భోగాపురం NH5కి 1 KM దగ్గరలో ఉడా ప్లాట్స్ LP నెం.తో అతి తక్కువ ధరలకే అమ్మకమునకు కలవు. స్పాట్ రిజి॥ 8790816762, 7981599300.

కొత్తవలస టౌన్ పరిధిలో తక్షణమే ఇల్లు కట్టుకొనే పెసిలిటీతో బిల్డింగ్‌లకు ఆనుకొని రైల్వేస్టేషన్ దగ్గర 30 ఫీట్ రోడ్డుతో స్థలం చ॥గ॥ 2900/-కే ✆ 8121532500.

తగరపువలసకు 1KMలో అతితక్కువ ధరలో ఉడా ప్లాట్స్ కలవు. చ॥గ॥ 8,500/- మాత్రమే. Contact: 9618885533.

కొత్తవలసలో గోల్డ్‌స్టార్ జంక్షన్ దగ్గర ప్లాట్స్ అమ్మకమునకు సిద్ధముగా యున్నవి. (ప్లాట్స్ రోడ్డుకు ఆనుకొని యున్నవి). Cont.: 6281962575, 6281950265 (No Mediators).

పెందుర్తికి అతి సమీపంలో పూర్తి డెవలప్‌మెంట్‌తో NH-5 6 లైన్ల రోడ్డు ఫేసింగ్ ఉడా ప్లాట్స్ బ్యాంక్ లోన్‌తో కలవు. స్పాట్ రిజి॥ ✆ 7993311229.

REPAIRS

TV REPAIR

9989962939 TV రిపేరా? 1 ఫోన్ కాల్‌తో మీ ఇంటి వద్దనే Ex-Enggs TV, LED, LCD, A/C, ఫ్రిజ్, వాషింగ్‌మెషిన్స్ స్పాట్ రిపేరు. (25 సం॥ల సంస్థ) 5 Yrs వారంటీ. చార్జ్ 49/-. SS ఎలక్ట్రానిక్స్.

TO-LET

WANTED

Wanted: 75 Hp Powerతో 2000 SFt పైన ఇండస్ట్రియల్ షెడ్ విశాఖ పరిధిలో కావలెను. ✆ 99495 38698, 99597 56291.

JOBS

Medical Coding Medlines Provides Training with Placement Guidance in just 45 days. ✆ 9866444667, 6646606. www.medlines.in

Grow- better sKills and better Jobs looking for a Job? We Offer training and employment with reputed Companies. Ph: 7337550603. @ Anakapalli.

Part/Fulltime Jobs Online Promotion for all Students, Employees, Housewifes for a Free Demo & Training. Tech Media. ✆ 72074 14075.

Req Civil Eng(JR/SR) with 2 to 15 yrs Exp To work in Railway BGLINE Project. ✆ 82973 13335. E-mail:irpin-fratech@yahoo.in.

Wanted: Urgent Office Staff 2 No's (Female only) Languages: Hindi & Telugu, Sal: 8000/- to 10,000/-+ T.A. Ph: 9706618915.

Experienced & Trained Lady Teachers to Teach English, Social Studies & Telugu for Mid School Candidates who have studied in English Medium Schools only need apply Olivet School, Ph: 2569859.

Req 50 (Nos) Promoters Q: 10th Sal: 12,000/- take Home P/M 2 (Nos) Supervisors Q: Degree Sal: 17,500/- + D.A+TA 120/- Take Home for PPMS Pvt Ltd Location: Tagarapuvalasa, Anandapuram, Sontyam, Devarapally, Achyuthapuram ✆ 7288878860/ 9963324449

Walk-in- Interview: 30 Yrs Success fully Completed Org Reqd "Managers" (M/F) Age: 30+, Any Degree. Salary+ Perk+ Allowances Negotiable at the Time of Interview on 5th & 6th Jan. Part Time Jobs also avble. ✆ 98493 47874.

Wanted Personal Assistant (M) for Male MBA Student for Motivation & Helpings at Seethammadhara. ✆ 8247429749, 9866914254.

Anu Marketing Service Reqs. (1) Telecallers-5 (2) Pickup Exe-5 (3) Marketing Exe-5 for Bank Sector. Salary:- 6,000/-- 20,000/- PM ✆ 87127 07429/ 70950 44579.

We Provide Good Opportunities to Earn Unlimited Legal Income for M/F, Degree (Pass/ Fail) No Age Bar. ✆ 91770 84813.

Free Hotel Management Training & Placement. Qlf: 10th to Degree (P/F) Age: 21 to 30 Yrs. Cont: IAHMT Maddilapalem, Vizag. 7799234584, 9912945144.

Urg Req ITI/ Diploma/ B.Tech (Fitters, Electrical, Mechanical) Loc: Vijayawada Sal: 8-12K Ph No: 98855 93300, 93987 02519.

An ISO Company Req. GM's / AGM's Age: 30+ Working / VRS / Retd. / Housewifes Packages Interview on 5th, 6th, 7th Sri Devi ✆ 8309310958, 9652358296.

Arogya Mitra Foundation Require (1) Office Incharge (M/F) Graduate Rtd./VRS. Govt. Empls: 17K (2) Office Asst. (F) Graduate & System knowl, S: 12K (3) Reception (F) Inter, S: 9K (4) Personel Secretary (M/F) Degree & System knowl. willing to Travel to AP for all Dist. S: 18K Age: 22 to 35 yrs. Send CV: hrarogyamitra@gmail.com ✆ 9493864099.

Car Driver (I20) with Experience at Waltair Salary+TA Provided Ph: 9052525255.

Jobs/ Part/Full India Leading Bank based Comp. Hiring M/F, Retired/ VRS/ State/ Central/ PVT/ Public Ltd Employes, Housewives, NRI's all other Financial Professionals. Sal: 3.6 PA, Incentive, PF, Medical Benefits etc. Age: 30-70 Yrs. ✆ 70327 54133.

Walk in Interview @ Gajuwaka & Siripuram (1) Beauty Therapist - 3 Nos. (2) Hair Stylist Men - 3 No's. (3) Spa Therapist - 2 No's. Good Salary According experience Contact: 8977223000, 0891-6900555.

ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థ యొక్క MVP బ్రాంచికి AGM కావలెను. స్త్రీ/పు. వయస్సు- 25 సం॥ పైబడి. రిటైర్ కూడా అర్హులే. ఫుల్/ పార్ట్‌టైమ్. సెల్ఫ్ అయిన వారికి మంచి ప్యాకేజీ కలదు. ✆ 92466 74326.

హెల్పర్స్ స్త్రీ/పు బేటా 300/- + భోజనం 10 To 10 ఎంపిక్రైన వారిని నెల జీతానికి తీలక్ గార్మెంట్స్ దొండపర్తి, వైజాగ్. ✆ 7659961994.

SBCO గాజువాక ఆఫీస్‌లో జాబ్ చేయుటకు 10th, ఇంటర్ (పా/ఫె) కలిగిన 26 సం॥లోపు యువకులు కావలెను. ఎటువంటి అనుభవం అవసరం లేదు. Ph: 9133447272.

మంచి లీడింగ్‌లో ఉన్న రియల్ ఎస్టేట్ కంపెనీలో కమీషన్ పద్ధతిలో పనిచేయుటకు ఏజెంట్స్ కావలెను. కమీషన్ గజానకు 500/- ✆ 9849011203.

నిరుద్యోగ యువతీయువకులకు DTP, Hardware కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ, వసతి మరియు ఉపాధి కల్పించబడును. ✆ 7032256333, 7680801780.

Airtel పోస్టుపెయిడ్ కోసం పనిచేయుటకు టెలికాలర్స్ (F) కావలెను. అర్హత: ఇంటర్ & above. మలి జీతం+ ఇన్సెంటివ్. రైల్వే కాలనీ. ✆ 89788 32668, 70953 60313.

ఉచిత శిక్షణ నిరుద్యోగ యువతీ యువకులకు Hardware & Retail కోర్సుల్లో ఉచిత శిక్షణ మరియు ఉపాధి అవకాశం. ✆ 96424 34570, 95733 44477.

ఫోటోషాప్ డిజైనర్ (M/F) (2) హెల్పర్ (M) ప్రింటింగ్ యూనిట్‌కు కావలెను. Nr. C.M.R. సెంట్రల్, రేసపువానిపాలెం. ✆ 90000 50000 (కాల్: 10 AM- 8PM) deccandigitals@gmail.com

సెక్యూరిటీగార్డ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. గాజువాక ఆటోనగర్‌లో పనిచేయుటకు. జీ:- 7000-10,000/-. వయస్సు 25-45. ✆ 99666 82926/ 83280 86183.

అవకాశాలు కోసం ఎదురుచూస్తున్న వారికి ఒక కంపెనీలో పార్ట్/ఫుల్ టైం వర్క్ చేసుకునే అద్భుత అవకాశం Q: డిగ్రీ, ఏజ్: 24+ ✆ 9849170937

కార్గో సర్వీసెస్‌లో పనిచేయుటకు లోడర్స్, టెల్లర్స్, ప్యాకింగ్ బాయిస్, సెక్షన్ సూపర్‌వైజర్స్ (స్త్రీ/పు) కావలెను. జీతం: రూ. 14000 - 19000/- Age: 18-35 లోపు. ✆ 95423 73962, 95423 27384.

సెక్యూరిటీ మార్కెటింగ్‌లో 2సం॥ల అనుభవం, విశాఖపట్నంలో పనిచేయాలి. ఏదైనా డిగ్రీ, స్వంత వాహనం, మంచి జీతం, అలవెన్సులు, మొబైల్ సౌకర్యం, ఇన్సెంటివ్‌లు పొందవచ్చు. సురభి సెక్యూరిటీ సర్వీసెస్, విశాఖపట్నం ✆ 7995599940

కంప్లీట్ DTP, ఫోటోషాప్ డిజైనింగ్ ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇచ్చి వెంటనే మా ద్వారా అభ్యర్థులకు జాబ్ అసిస్టెన్స్ ఇవ్వబడును (M/F) జీతం: 10-15 వేలు. Q: 10th పాస్ / ఫెయిల్ ✆ 7286849692.

ఉద్యోగం లేదని చింతించకండి. Animation, డేటా ఎంట్రీ, హార్డ్‌వేర్ నెట్ వర్కింగ్, రిటైల్ సేల్స్‌లో ఉచిత శిక్షణ, ఉచిత ఉపాధి కల్పించబడును. ✆ 9618812967, 7702877622.

SBI Lifeలో సేల్స్ ఆఫీసర్స్ M/F కావలెను. Q: 10th+ & Govt. & Pvt. Rtd. ఎంప్లాయిస్, H.వైఫ్స్, బిజినెస్ పర్సన్స్, Ex. సర్వీస్‌మెన్ సాలరీతో సం॥ P.M. 10-30K. ✆ 9347225447.

Grow సంస్థవారు దివ్యాంగులకు జాబ్ స్కిల్స్ నేర్పు శిక్షణ ఇచ్చి గౌరవ వేతనంతో కూడిన జాబ్ కల్పిస్తాం అని భరోసా ఇస్తున్నాం. @ Murali Nagar Ph: 9177758751.

అర్జెంట్‌గా అనుభవం కలిగిన Tipper Driverలు కావలెను మరియు Model LPK 2518 Tipper Engagegs కావలెను. age limit-below 50 years. Ph: No: 8186840554.

Tally, Hardware & Networking కోర్సులు నేర్చుకొని మేము చూపించే సంస్థల్లో ఉద్యోగావకాశాలు పొందండి. దివ్యాంగులకు ఉచితం. అనుదీప్ అకాడమీ. Gpt. Ph: 7032352333

SC, ST, BC, మైనారిటీ నిరుద్యోగులకు ఉచితంగా కంప్యూటర్ హార్డ్‌వేర్, M.S. ఆఫీస్, ఇంగ్లీష్ నేర్పించి ఉద్యోగ అవకాశం కలదు. ఉచితంగా హాస్టల్ ✆ 7702855999, 7382766511.

"కస్టమర్‌కేర్ ఆఫీసర్"గా పనిచేయుటకు వయస్సు 30 సం॥ పైబడి డిగ్రీ కలిగిన స్త్రీ/పు॥ మరియు రిటైర్డ్/ VRS/ గృహిణులు కావలెను. నోటిఫైడ్ వర్క్, ఫుల్/ పార్ట్‌టైమ్ శిక్షణ ఇవ్వబడును. సెల్ఫ్ అయినవారికి ఆకర్షణీయమైన ప్యాకేజీ కలదు. ఇంటర్వ్యూలు:- ఈరోజు & రేపు జరుగును. ✆ 9492455254.

SBI లైఫ్‌లో పనిచేయుటకు అడ్వైజర్స్ P/F టైమ్ కొరకు Telecallers కావలెను. ✆ 7981007139.

వైజాగ్‌లోని ప్రముఖ కంపెనీకి Apartments Sales చేయుటకు Sales Managers కావలెను. Sal: Rs. 15K- 40K జీతంతోపాటు జీవితంలో స్థిరపడాలి అనుకునేవారు మాత్రమే ఫోన్ చేయండి. ✆ 97034 00018/47.

శ్రీరామ్‌లైఫ్‌లో పనిచేయుటకు యూనిట్ మేనేజర్స్ కావలెను. జీతం: 19,000 + Inc. Qlf: డిగ్రీ Age: 25పైన ఏదైనా మార్కెటింగ్‌లో 5 సం॥ అనుభవం. 9666331353, 9885361543.

ఏ బాధరబందీలేని పూర్తిగా వుండిపోయి కాలేజీలో వంట చేయుటకు వంట మనిషి/ రిసెప్షనిస్ట్/ టెలికాలర్స్ కావలెను ✆ 7416582345, 9703539999.

Parttime & Fulltime Jobs: కుర్పమ్మపాలెంలో గల మా బ్రాంచికి పార్ట్‌టైమ్/ ఫుల్‌టైమ్ వర్క్ చేయుటకు Computer Operators (F) కావలెను. జీతం: 7,000/- నుండి ప్రారంభం. వయస్సు 25 సం॥లోపు ✆ 97034 00047/48.

వైజాగ్‌లో కరేపేంగా అభివృద్ధి చెందుతున్న రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు అనుభవం కలిగిన & రిటైర్డ్ ఉద్యోగులు / గృహిణులు కావలెను. ✆ 8332003304, 7675955586.

SBI లైఫ్‌లో కన్సల్టెంట్స్, SO's కావలెను. పార్ట్‌టైమ్ కొరకు Rtd. VRS, హౌస్‌వైఫ్స్, బిజినెస్‌మెన్, టీచర్స్ ఆడిటర్స్. Age: 28-60 సాలరీతో సంప్ర: ✆ 88863 93888.

ఉద్యోగఅవకాశం ISO కంపెనీకి M/F 30+, Rtd. Govt స్టేట్/ సెంట్రల్ టీచర్స్, మార్కెటింగ్ వాళ్లు కావలెను. గృహిణులకు ప్రాధాన్యత నోటిఫైడ్ వర్క్ అధిక ఆదాయం పొందండి. సం॥ 5, 6, 7 ✆ 99497 16877.

IOCL పెట్రోల్‌బంక్‌లో పనిచేయుటకు అమ్మాయిలు/ అబ్బాయిలు కావలెను. పద్మశ్రీ హాస్పిటల్ ప్రక్కన, శాంతిపురం, వైజాగ్. సం॥ వేళలు 10 to 8 PM Ct: 78423 35592, 80748 01947.

MARKETING / SALES

Reavired Sales Executive for A Reputed Brand in Food Products (preferredpop-corn.com) for Vizag Region in General Trade. Pls Contact Mr. Rahul Reddy - 7680944361, Email your Resume. exceltrading.ind@gmail.com

ACCOUNTING

అక్కౌంటెంట్ పనులను నేర్చుకోండి. (GST, TDS, ESI, PF, Tally, Business Accounts) ఇన్స్టిట్యూట్ ఫర్ అక్కౌంటెన్సీ, జిల్లాకోర్టు బస్టాప్ దగ్గర. ✆ 93929 59527.

SECURITY GUARDS

పరవాడ, పీలనగర్, డాక్‌యార్డ్ పరిసర ప్రాంతంలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. గ్లోబ్ డిటెక్టివ్ ఏజెన్సీ ✆ 7799018456.

10వ తరగతి పాస్/ ఫెయిల్ నుండి డిగ్రీ చదివిన నిరుద్యోగులు విశాఖ సిటీ, రూరల్ ప్రాంతంలో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను, మంచి జీతంతో పాటు మాజీ పోలీసు/ డిఫెన్సు అధికారులచే ట్రైనింగ్ ఇవ్వబడును యూనిక్ సర్వీస్, సింధియా జంక్షన్, వైజాగ్ ✆ 7416441841, 7981379652.

ఎక్స్ సర్వీస్‌మెన్ గాజువాకలో సెక్యూరిటీ గార్డ్స్‌గా పనిచేయుటకు CRPF/ RPF ఎక్స్ సర్వీస్‌మెన్ కావలెను. జీతం రూ॥ 18000/- A.P. Secure సర్వీసెస్ ప్రై లిమిటెడ్ ✆ 9949788147.

TOURS & TRAVELS

గోవా, కర్ణాటక 20 క్షేత్రాల యాత్ర జనవరి 19న జనవరి 29న శిరిడీ+ 5 జ్యోతిర్లింగాలతో 21 క్షేత్రాలు, శివరాత్రికి రామేశ్వరం+ 30 క్షే ఫిబ్రవరి 8న. ✆ 98662 46466.

13రో॥ నేపాల్ ముక్తినాథ్ యాత్ర:- కాశీ, లుంబిని, జనక్‌పూర్, పోఖ్రా, పశుపతినాథ్. రైల్లో యాత్ర తేది: 11-3-2018 మనిషి ఒక్కరికి 19,999/- Sreeman Travels, VSP. ✆ 9949386768, 7989815744.

శ్రీలంక శాంకరీదేవి యాత్ర * 23/1/18 * 8 రో॥ * కొలంబో * ట్రింకోమలీ * జాఫ్నా * సీతాదేవి వనవాసం * ఆంజనేయస్వామి * సుబ్రహ్మణ్యస్వామి * శ్రీ భువనేశ్వరి ట్రావెల్స్ విశాఖ ✆ 98496 56525/ 81215 56525.

10 రో॥ బద్రీయాత్ర:- హరిద్వార్, బ్రహ్మకపాలం, ఋషికేష్, రైల్లో యాత్ర తేది: 10-06-18, మనిషి ఒక్కరికి 11,999/-. Shree Rajesh Travels, Vizag. 9347559136, 9963186928.

భద్రాచలం - గోదావరినదిపై బోటుయాత్ర * 2 రో॥ * 15/01 రాత్రి * పాపికొండలు * పేరంటాలపల్లి * పోచారం * పట్టిసీమ * ద్వారకాతిరుమల * మద్ది ఆంజనేయస్వామి * భువనేశ్వరి ట్రావెల్స్ ✆ 98496 56525/ 98669 55238.

ఈనాడు

ఎన్నికల హామీలన్నీ నెరవేర్చేలా కార్యాచరణ

త్వరలోనే నర్సీపట్నంలో రహదారి విస్తరణ : మంత్రి అయ్యన్నపాత్రుడు వెల్లడి

నర్సీపట్నం, న్యూస్‌టుడే: ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో మిగిలిపోయిన కొన్నింటికి అవసరమైన నిధుల కోసం ధర్మసాగరం విచ్చేయనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును కోరనున్నామని మంత్రి అయ్యన్నపాత్రుడు తెలిపారు. తుదిగా ఖరారైన సీఎం ధర్మసాగరం పర్యటన వివరాలను తెలిపేందుకు గురువారం ఉదయం నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి అయ్యన్న మాట్లాడారు. గత ఎన్నికల్లో తాను ఇచ్చిన హామీలన్నింటిని దాదాపుగా నెరవేర్చానని... మిగిలిన కొన్నింటిని కూడా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎన్నికల హామీల్లో ఒకటైన నర్సీపట్నంలోని రహదారి విస్తరణ ప్రతిపాదన దస్త్రం ఇప్పుడు సీఎం వద్ద ఉందన్నారు. దీనికి అవసరమైన రూ. 160 కోట్లలో ఇప్పటికే రూ. 60 కోట్లకు ఆర్థిక శాఖ ఆమోదం లభించిందన్నారు. రెండో విడతగా మరో రూ. 60 కోట్లు మంజూరవుతాయని తెలిపారు. మిగిలిన రూ. 40 కోట్లు తన శాఖ నుంచి విడుదల చేస్తానన్నారు. దీనికి త్వరగా నిధులు మంజూరు చేయాల్సిందిగా సీఎంను కోరతానని చెప్పారు. ఈ పనులు నర్సీపట్నం మరిడిమాంబ పండగకు ముందు లేదా తరవాత చేపట్టే అవకాశం ఉంటుందన్నారు. పెదబొడ్డేపల్లి గురుకుల పాఠశాలను జూనియర్ కళాశాల స్థాయికి అభివృద్ధి చేస్తానని వాగ్దానం ఇచ్చానని, దీనికి కూడా వచ్చే బడ్జెట్‌లో నిధులు మంజూరు కావచ్చని చెప్పారు. నర్సీపట్నం మున్సిపాలిటీలోని శివారు ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి కూడా సీఎంను నిధులు కోరనున్నామని మంత్రి అయ్యన్న తెలిపారు.

ధర్మసాగరం అభివృద్ధి పనుల కోసం...

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనల ప్రకారం గ్రామాలకు ఉండాల్సిన కనీస అవసరాలకు అనుగుణంగా ధర్మసాగరం గ్రామాన్ని తీర్చిదిద్దడంలో భాగంగా ఇంకా కొన్ని అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉందని మంత్రి అయ్యన్నపాత్రుడు తెలిపారు. తన సతీమణి పద్మావతి దత్తత తీసుకున్న ఈ గ్రామంలో ఎల్‌ఈడీ దీపాల ఏర్పాటు, నగదు రహిత లావాదేవీలు తదితర ఎన్నో సౌకర్యాలు ఉన్నాయన్నారు. ఈ గ్రామంలో ఇంకా డంపింగ్ యార్డు, శాశ్వత మురుగు పారుదల వ్యవస్థ ఏర్పాటు, గ్రామం శివారులోని దుగ్గాడలో 600 మీటర్ల పొడవున రోడ్డు నిర్మాణం పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సామాజిక భవనం నిర్మాణానికి రూ. 10 లక్షలు, తాగునీటి ట్యాంకు ఏర్పాటుకు రూ. 15 లక్షలు అసరమని ఈ నిధులు కూడా మంజూరు చేయాల్సిందిగా సీఎంను కోరుతామన్నారు.



మాట్లాడుతున్న మంత్రి అయ్యన్నపాత్రుడు

గతంలో తాను కోరిన మేరకు పోలవరం నీటిని నర్సీపట్నం నియోజకవర్గంలో 28 వేల ఎకరాల సాగు అవసరాలకు మళ్లించడానికి ముఖ్యమంత్రి అనుమతించారని తెలిపారు. ఈ నేపథ్యంలో ధర్మసాగరంలో సీఎంను ఘనంగా సత్కరించేందుకు ఏర్పాట్లు చేశామని చెప్పారు.

చిన్నచిన్న మార్పులు ఉండొచ్చు

ముఖ్యమంత్రి పర్యటనలో అప్పటి పరిస్థితులు ఆధారంగా ఉంటే ఏవైనా చిన్నచిన్న మార్పులు ఉండవచ్చని మంత్రి అయ్యన్నపాత్రుడు తెలిపారు. ముందుగా నిర్ణయించిన ప్రకారమే సీఎం శుక్రవారం ఉదయం 9.15 గంటలకు హెలికాప్టర్‌పై బయలుదేరి ధర్మసాగరం వస్తారన్నారు. ఇక్కడ జరిగే బహిరంగ సభలో పాయకరావుపేటకు చెందిన వెయ్యిమందికి ఇళ్ల పట్టాలు అందజేయనున్నారని తెలిపారు. ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు హాజరై సీఎం పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

విద్యా వ్యవస్థ బలోపేతానికి చర్యలు

నియోజకవర్గానికి రూ.40 కోట్లు

మంత్రి గంటా

చోడవరం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో మానవ వనరుల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్రాన్ని నాలెడ్జ్‌గా హబ్‌గా మార్చే ప్రక్రియలో భాగంగా గ్రామ స్థాయి నుంచి విద్యా వ్యవస్థ పటిష్ఠంగా ఉండేలా పక్కా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందుకుగాను రూ.అయిదు వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని, విశాఖ జిల్లాకు రూ.300 కోట్లు కేటాయించామన్నారు. ప్రతి నియోజకవర్గంలో పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పన, సిబ్బందిని నియమించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. ఇందుకుగాను ఒక్కో నియోజకవర్గానికి రూ. 40 కోట్లు వరకు కేటాయించినట్లు చెప్పారు. గురువారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి గంటా విలేకరులతో మాట్లాడారు. ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు ఉండాలన్న ధ్యేయంతో 14 వేల ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అభ్యర్థుల అభ్యర్థన మేరకే టెట్ వాయిదా వేశామని చెప్పారు. 2019 నాటికి పాఠశాలలో విద్యార్థులు నేలపై కుర్చునే పరిస్థితి లేకుండా చేస్తామన్నారు. డిజిటల్ తరగతులు, ఇతర సాంకేతిక విజ్ఞాన బోధన వంటివి నేర్పించనున్నట్లు తెలిపారు. విశ్వవిద్యాలయాల్లో ఆచార్యుల పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టామన్నారు. విద్యార్థులపై ఒత్తిడి పెంచకుండా చూస్తున్నామన్నారు. ముఖ్యంగా ప్రైవేటు విద్యా సంస్థలకు ఈ విషయంలో సీరియస్‌గా చెప్పామని గంటా పేర్కొన్నారు.



ఎమ్మెల్యే రాజును పరామర్శిస్తున్న మంత్రి గంటా

చోడవరంలో పోటీ చేయొద్దా!

వచ్చే ఎన్నికల్లో ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారన్న ప్రశ్నకు చోడవరంలో పోటీ చేయొద్దా అంటూ మంత్రి గంటా విలేకరులకు ఎదురు ప్రశ్న వేశారు. చోడవరంలో చేయడంలో తప్పు లేదు కదా అంటూనే అధిష్ఠానం చెప్పిన మాటను శిరసావహించడమే తన విధి అని పేర్కొన్నారు. గోవాడ చక్కెర కర్మాగారం యాజమాన్యం సంచాలకుడు విక్టర్ రాజుపై పలువురు మంత్రికి ఫిర్యాదు చేశారు. దానిపై తనను కలవాలని యాజమాన్య సంచాలకుడిని మంత్రి ఆదేశించారు.

వైకాపా నుంచి మరికొందరు ఎమ్మెల్యేల చేరిక

ప్రతిపక్ష నాయకుడు జగన్ సైకోలా వ్యవహరిస్తున్నాడని మంత్రి విమర్శించారు. త్వరలోనే వైకాపా నుంచి పలువురు ఎమ్మెల్యేలు తెదేపాలో చేరనున్నారని గంటా తెలిపారు. సమావేశంలో గోవాడ ఫ్యాక్టరీ ఛైర్మన్ మల్లునాయుడు, తెదేపా జిల్లా మాజీ అధ్యక్షుడు పినపోలు వెంకటేశ్వర్లు ఉన్నారు. మాతృ వియోగం పొందిన ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజును మంత్రి గంటా పరామర్శించారు. తల్లి సావిత్రమ్మ గురించి రాజును అడిగి తెలుసుకున్నారు. మంత్రి వెంట తెదేపా నాయకులు లాలం భాస్కరరావు, ఈర్లె శ్రీరామమూర్తి, కాశీ తదితరులు ఉన్నారు.



ఐటీడీఏ కార్యాలయం వద్ద చేపట్టిన దీక్షలో ఆరోగ్య సహాయకులు

ఆరోగ్య సహాయకులను

కొనసాగిస్తూ ఉత్తర్వులు

పాడేరు, న్యూస్‌టుడే: ఐటీడీఏ పరిధిలో వైద్య, ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఆరోగ్య సహాయకులను కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పక్షం రోజులుగా ఉద్యోగ భరోసా కల్పించాలని పాడేరులోని ఐటీడీఏ కార్యాలయం రిలే దీక్షలు చేస్తున్న ఆరోగ్య సహాయకులు ప్రభుత్వం నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. వైద్య, ఆరోగ్య శాఖలో పారా మెడికల్ స్టాఫ్‌ను మరో ఏడాదిపాటు కొనసాగిస్తూ ఆరోగ్య శాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం 2018 డిసెంబరు 15 వరకు వీరు ఆయా పోస్టుల్లో కొనసాగనున్నారు. ఆరోగ్య సహాయకుల డిమాండ్లపై ఐటీడీఏ పీవో రవిసుభాష్ వారితో చర్చలు జరిపారు. చర్చలు ఫలప్రదం కావడంతో దీక్షలను విరమించాలని వారు నిర్ణయించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఐటీడీఏ పరిధిలో ఆరోగ్య సహాయకుల నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. స్థానిక గిరిజన సంఘ కార్యాలయంలో సీఐటీయూ ప్రధాన కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగింది. అధ్యక్షునిగా సప్పి బాలయ్య, కార్యదర్శిగా మహేష్‌పాత్రుడు, న్యాయ సలహాదారుగా లక్ష్మణరావు, మహిళా ప్రతినిధిగా సుమాంజలి, కోశాధికారిగా జగన్నాథం, గౌరవ అధ్యక్షునిగా నాగరాజు, ఉపాధ్యక్షులుగా గంగాధర్, శంకర్, దేవి, చిట్టిబాబు, సింహాచలం, లక్ష్మణ్, పుష్పావతి, కళ్యాణి, రేవతి ఎన్నికయ్యారు.

జిల్లా స్థాయి క్రికెట్ పోటీల విజేత పెందుర్తి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎన్టీఆర్ క్రీడామైదానంలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ పోటీల విజేతలకు గురువారం బహుమతులు అందజేశారు. మాజీమంత్రి కొణతాల రామకృష్ణ జన్మదిన వేడుకల్లో భాగంగా పలకా ఎడ్యుకేషన్ ట్రస్టు ఛైర్మన్ పలకా రవి, ఉగ్గిన శ్రీను ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ పోటీల్లో భాగంగా గురువారం ఫైనల్ మ్యాచ్ జరిగింది. పెందుర్తి, పాటిపల్లి జట్ల మధ్య జరిగిన పోటీలో పెందుర్తి జట్టు విజేతగా నిలిచింది. బహుమతులు ఆదినారాయణ మహిళా కళాశాల కరస్పాండెంట్ కొణతాల రఘునాథ్ చేతులమీదుగా బహుమతి అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ మాజీ ఛైర్మన్ మలసాల కిశోర్, గౌరీ సంఘం అధ్యక్షులు కర్రిసన్యాసినాయుడు, మున్సిపల్ మాజీ వైస్‌ఛైర్మన్ యల్లపు చంద్రమోహన్ పాల్గొన్నారు.



విజేత జట్టుకు బహుమతి అందజేస్తున్న ఆదినారాయణ మహిళా కళాశాల కరస్పాండెంట్ కొణతాల రఘునాథ్

7న మంత్రి లోకేశ్ రాక

అనంతగిరి : రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ఈ నెల 7న అనంతగిరి పర్యటనకు రానున్నారని ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు చెప్పారు. పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై సబ్ కలెక్టర్ బాలాజీతో కలిసి తహసీల్దారు కార్యాలయంలో గురువారం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనంతగిరిలో ఆదివారం 5కె రన్‌ను ప్రారంభించిన అనంతరం మంత్రి లోకేశ్ బహిరంగ సభలో పాల్గొంటారని పేర్కొన్నారు.

‘కొణతాల సేవలు నిరుపమానం’

ఘనంగా జన్మదిన వేడుకలు



అప్పలరాజుపురం వృద్ధాశ్రమానికి సాయం అందజేస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు సత్యవతి

చీడికాడ, న్యూస్‌టుడే: మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ జన్మదిన వేడుకలు గురువారం చీడికాడ మండలంలో ఘనంగా నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యురాలు పోలుపర్తి సత్యవతి, పీవీజీ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని అప్పలరాజుపురం లలితాదేవి అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధుల సమక్షంలో కేకు కట్ చేసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వృద్ధులకు భోజనం, పండ్లు, రొట్టెలు, మిఠాయిలు, బిస్కెట్లు వీరు అందజేశారు. అనంతరం చీడికాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మిఠాయిలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యురాలు సత్యవతి మాట్లాడుతూ ఈ ప్రాంతానికి కొణతాల ఎంతో సేవ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు జి.సత్యనారాయణరాజు, జైతవరం, బైలపూడి ఎంపీటీసీ సభ్యులు కురచా కుమారి, గుమ్మాల కుమారి, గండి బాబూజీ, పీఏసీఎస్ డైరక్టరు సింహాచలం నాయుడు, రెడ్డి రామారావు, వృద్ధాశ్రమం నిర్వాహకురాలు వెంకటలక్ష్మి, చీడికాడ హెచ్ఎం ఎన్.జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పప్పుల వైపే మొగ్గు

జోరుగా రబీ సాగు



వెంకుపాలెంలో కలుపుతీస్తున్న రైతులు

అనకాపల్లి, న్యూస్‌టుడే

జిల్లాలో రైతులు రబీసాగు జోరుగా చేస్తున్నారు. వాస్తవానికి ఖరీఫ్ కంటే రబీలో దిగుబడులు ఎక్కువగా వస్తాయి. పంటకు సూర్యరశ్మి ఎక్కువగా సోకడమే దీనికి ప్రధాన కారణమని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. జిల్లాలో రబీ విస్తీర్ణం చాలా తక్కువ. గత మూడేళ్లగా వ్యవసాయ శాఖ అధికారులు రబీసాగు పెంపుపట్ల దృష్టి పెట్టారు. అదే విధంగా పప్పు ధాన్యాల సాగును ప్రోత్సహిస్తున్నారు. దీంతో జిల్లాలో వీటి సాగు పెరుగుతోంది.

సీజన్ ప్రారంభమై మూడు నెలలు కావస్తోంది. మరో రెండు నెలల్లో ముగుస్తుంది. ఇప్పటికే 57 శాతం భూముల్లో వివిధ పంటల సాగు చేపట్టారు. ఈ ఏడాది సాధారణ విస్తీర్ణం కంటే ఐదువేల హెక్టార్లలో అదనంగా సాగు చెయ్యవచ్చని వ్యవసాయాధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా పప్పు ధాన్యాలకు సంబంధించిన పంటల సాగు విస్తీర్ణం పెరిగే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి. దీనికి కారణం లేకపోలేదు. అడ్డూఅదుపు లేకుండా పెరిగిపోతున్న పప్పుల ధరలను దృష్టిలో ఉంచుకొని రైతులు కనీసం ఇంటి అవసరాలకు మేర్కైనా సాగు చేసుకోవాలనే లక్ష్యంతో ఉన్నారు. జిల్లాలో ఏటా 40,030 హెక్టార్లలో సాధారణంగా రబీలో వివిధ పంటలు సాగు చేస్తుంటారు. ఇంత వరకు 22,993 హెక్టార్లలో పంటలు వేశారు. వీటిలో పప్పుధాన్యాలు సాగే 14,347 హెక్టార్లలో ఉంది. ముఖ్యంగా ఏజెన్సీలో సాగు చేసే రాజ్‌మా విస్తీర్ణం ఏటా పెరుగుతుంది. వాస్తవానికి దీని సాధారణ విస్తీర్ణం 8,794 హెక్టార్లు కాగా ఈ ఏడాది 10120 హెక్టార్లలో వేశారు.





గొబ్బూరులో దుక్కులు చేస్తున్న రైతు

రబీ సాగు వివరాలు (హెక్టార్లలో..)

పంటపేరు	సాధారణ విస్తీర్ణం	ఇంతవరకు సాగు చేసింది
వరి	5,603	186
మొక్కజొన్న	1,207	427
చోడి	256	43
వేరుశనగ	750	246
నువ్వులు	3,083	30
పొద్దుతిరుగుడు	241	3
వలిసెలు	7,327	5,633

పెరుగుతున్న పెసర, మినుము

పెసర, మినుము సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. పూర్వం జిల్లాలోని రైతులు వరి కోతలు అనంతరం మినుము, పెసర పంటలు సాగు చేసేవారు. చాలాకాలంగా వాటి జోలికి పోవడం లేదు. గత మూడేళ్లగా వీటిసాగు పట్ల రైతులు మొగ్గుచూపుతున్నారు. ముఖ్యంగా మినుము సాగు అంటే రైతులు ఆసక్తి చూపుతున్నారని వ్యవసాయశాఖ సహాయ సంచాలకురాలు టి.శ్రీదేవి తెలిపారు. మినుము సాధారణ విస్తీర్ణం 3,762 హెక్టార్లు కాగా ఇంతవరకు 2,234 హెక్టార్లలో వేశారు. అదేవిధంగా పెసర 6,351కి ఇంతవరకు 2,830 వేశారు.

గత ఐదేళ్లలో రబీ సాగు వివరాలు

సంవత్సరం	హెక్టార్లలో
2009–10	32,557
2010–11	37,676
2011–12	29,947
2012–13	35,325
2013–14	37,602
2014–15	42,892
2015–16	36,375

తగ్గుతున్న వరిసాగు

రబీలో వరిసాగు తగ్గుతోంది. శాస్త్రవేత్తలు కూడా వరికి బదులు ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచిస్తున్నారు. వరిపంటకు ఎక్కువ నీరు అవసరం. రబీలో పంట కీలక దశకు వచ్చే సమయానికి నీరు పూర్తిస్థాయిలో ఇవ్వలేకపోతున్నారు. దీనివలన పంట దెబ్బతింటుంది. అందుకే తక్కువ తడులతో పండే మినుం, పెసర, ఉలవలు వంటివి వేసుకోవాలని చెబుతున్నారు. ఏడాది రికార్డు స్థాయిలో ఉలవ సాగు చేపట్టారు. ఇప్పటికే 775 హెక్టార్లలో వేశారు. మరో నాలుగువందల హెక్టార్ల వరకు సాగు చెయ్యవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.

ఖరీఫ్‌లో వరి సాగుకు ముందు పచ్చిరొట్ట పంటగా ఉలవలు వెయ్యాల్సిందిగా వ్యవసాయ శాఖ అధికారులు 75 శాతం రాయితీపై విత్తనాలు అందించారు. చాలా మంది రైతులు పచ్చిరొట్ట పంటగా వెయ్యకుండా వరికోతల అనంతరం వేస్తున్నారు.

నేత్రాలకు భరోసా..!





ఈనాడు డిజిటల్, విశాఖపట్నం

సామాజిక ఆసుపత్రుల్లో నేత్ర సహాయకులున్నా (అప్తమాలిక్ ఆఫీసర్) వారు వైద్యపరమైన సలహాలు ఇవ్వడానికే పరిమితం అవుతున్నారు. దీంతో నేత్ర సమస్యలు వేధిస్తున్నా వైద్యం అందుబాటులో లేక అంధత్వబారిన పడుతున్న వారు ఎందరో ఉన్నారు. ఈ పరిస్థితిలో మార్పు తెచ్చేందుకు సర్కారు సరికొత్త వైద్య సేవలను అందుబాటులోకి తెస్తోంది. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో (పీపీపీ) సామాజిక ఆసుపత్రుల్లో టెలీ అప్తమాలజీ సేవలను ప్రారంభిస్తోంది. దీనివల్ల గ్రామీణుల నేత్రాలకు భరోసా కల్పించినట్లవుతుంది.

సర్వేంద్రియానాం నయనం ప్రధానం అంటారు. ఆ నయనాలు ఇప్పుడు ప్రమాదంలో చిక్కుకుంటున్నాయి. నేటి యువత రోజులో సగం కంటే ఎక్కువ సమయం చరవాణులకు అతుక్కుపోతున్నారు. కంప్యూటర్ల ముందర గంటల తరబడి గడుపుతున్నారు. ర్యాంకుల యావలో పడి పిల్లలు తరగతి గదిలోను, ఇంటిలోను అదేపనిగా పుస్తకాలతో కుస్తీలు పడుతున్నారు. మహిళలు టీవీల ముంగిట వాలిపోయి కబుర్లలో పడిపోతున్నారు. ఇవన్నీ నేత్రాలకు చేటు తెస్తున్నాయి. చూపు మసకబారడం, కంటికి ముప్పు తెచ్చే వ్యాధుల బారినపడేలా చేస్తున్నాయి. ఆ విషయం తెలిసే లోపలే కన్నుకు జరగాల్సిన నష్టం జరిగిపోతోంది. వైద్య సహాయం పొందాలన్నా పట్టణాలకు పరుగులు పెట్టాల్సిందే. పీహెచ్‌సీ, సీహెచ్‌సీలున్నా వాటిలో నేత్ర వైద్యానికి చోటులేకుండా పోయింది. ఇకపై ఈ దుస్థితి మారనుంది.

జిల్లాలో నేత్ర సమస్యలతో బాధపడుతున్న వారు ఎక్కువ సంఖ్యలోనే ఉన్నారు. ఏటా విశాఖపట్నంలోని ప్రాంతీయ కంటి ఆసుపత్రికి 70 వేల మందికి పైగా నేత్ర తనిఖీలు వస్తుంటారు. వారిలో జిల్లాకు చెందిన వారు 60 శాతం మంది ఉంటున్నారు. గిరిజన ప్రాంతాల్లో ఏటా 35 నుంచి 40 నేత్ర వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. అక్కడే ఎక్కువ కంటి సమస్యలున్నట్లు గుర్తిస్తున్నారు. ఈ ఆసుపత్రి పరిధిలో ఏడాదికి కేటరాక్ట్ శస్త్రచికిత్సలు 5000కు పైగా జరుగుతున్నాయి. ఈ ఆసుపత్రితో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు నేత్ర వైద్య శిబిరాలను నిర్వహిస్తూ శుక్లాల సమస్యలతో బాధపడుతున్నవారిని గుర్తించి ఉచిత శస్త్రచికిత్సలు చేయిస్తున్నారు. అయినా నేత్ర వైద్యంపై అవగాహన లేక, అందుబాటులో మెరుగైన వైద్యం లేక కంటి చూపును కోల్పోతున్నవారు ఉన్నారు. ఇలాంటి వారందరికీ టెలీ అప్తమాలజీ సేవలు ఎంతో ఉపయోగపడనున్నాయి. ప్రాథమిక దశలోనే దృష్టి లోపాన్ని గుర్తించడం ద్వారా అంధత్వాన్ని దరిచేరకుండా చేయడానికి అవకాశం కలుగుతుంది.

2016-17 అత్యధికంగా 1.20 లక్షల మంది కంటి పరీక్షల కోసం వైద్యులను ఆశ్రయించారు. 2017లో ఇప్పటి వరకు 52 వేల మంది నేత్రాలను పరీక్షించుకున్నారు.

సర్కారీ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలు

ఈ నెల నుంచే అందుబాటులోకి...



సీహెచ్‌సీల్లో ఆధునిక నేత్ర వైద్య సేవలందించే పరికరం

తొమ్మిది సీహెచ్‌సీల్లో..

టెలీ అప్తమాలజీ సేవలను రాష్ట్ర వ్యాప్తంగా 115 సీహెచ్‌సీల్లో ఏర్పాటు చేయడానికి అపోలో సంస్థతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. అందులో భాగంగా జిల్లాలో తొమ్మిది సామాజిక ఆసుపత్రుల్లో విజన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే పాడేరు, అరకు, చింతపల్లి, కె.కోటపాడు, చోడవరం, ఎలమంచిలి, నక్కపల్లి, భీమునిపట్నం, కోటవురట్ల సీహెచ్‌సీల్లో వీటికి సంబంధించిన అధునాతన వైద్య పరికరాలను ఏర్పాటు చేశారు. ఆయా ఆసుపత్రుల్లో ప్రస్తుతం నేత్ర సహాయకులు ఉన్నారు. వీరికి అదనంగా అపోలో యాజమాన్యం నుంచి తొమ్మిది మంది సాంకేతిక సిబ్బందిని విజన్ సెంటర్లకు కేటాయిస్తున్నారు.

కంటి శస్త్రచికిత్సలకూ అవకాశం

సంబంధిత సామాజిక ఆసుపత్రిలో వారికి ఒక ప్రత్యేకమైన గదిని ఏర్పాటు చేసి పరీక్షలకు అవసరమైన సామగ్రిని అందుబాటులో ఉంచుతారు. ఇక్కడకు వచ్చే నేత్ర రోగులను పరీక్షించి ప్రత్యేక కెమెరాల ద్వారా చిత్రీకరించి అంతర్జాలంలో అపోలో ఆసుపత్రిలో నేత్ర వైద్య నిపుణులకు పంపిస్తారు. వారు రిపోర్టులను, చిత్రాలను పరిశీలించి రోగికి అవసరమైన మేరకు చికిత్సను సూచిస్తారు. ఉచితంగా మందులు, అవసరమైన వారికి కళ్ల అద్దాలు అందిస్తారు. శస్త్ర చికిత్సలు అవసరమని భావిస్తే ప్రాంతీయ కంటి ఆసుపత్రికి రిఫర్ చేస్తారు. ఈ ప్రక్రియపై అప్తమాలిక్ ఆఫీసర్లకు వీటిపై శిక్షణ ఇవ్వనున్నారు. దీనివల్ల ఇన్నాళ్లు నామమాత్రపు తనిఖీలతో అంతంతమాత్రంగా అందే నేత్ర వైద్యం ఇకపై అంధత్వానికి అడ్డుకట్టపడేలా ఉండబోతోంది.

అంధత్వ నివారణకు దోహదం..



జిల్లాలో టెలీ ఆప్తాల్మిక్ సేవలకు అవసరమైన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తిచేశాం. అధునాత విజన్ వైద్య పరికరాలను ప్రత్యేక గదుల్లో అమర్చాం. వాటిపై ఆప్తాల్మిక్ అధికారులకు శిక్షణ ఇస్తాం. పీపీపీ పద్ధతిలో వీటిని ఏర్పాటు చేస్తున్నందున అపోలో సంస్థ అదనంగా సిబ్బందిని కేటాయిస్తుంది. మొదటిదశలోనే దృష్టి లోపాన్ని కనుగొంటే అంధత్వ బారిన పడకుండా నిలువరించవచ్చు. టెలి అప్తమాలజీ సేవలు అంధత్వ నివారణకు ఉపయోగకరంగా ఉంటాయి. అరకు, పాడేరు సామాజిక ఆసుపత్రుల్లో నేత్ర వైద్యులను తీసుకువెళ్లి అక్కడే శస్త్రచికిత్సలు చేయించేందుకు ప్రయత్నిస్తాం. ఈ నెలలోనే టెలీ అప్తమాలజీ సేవలు అందుబాటులోకి వస్తాయి. **- నాయక్, జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి**

రుచించని 'తొలి' కాఫీ

నర్సీపట్నం, న్యూస్‌టుడే

కాఫీ వాణిజ్యానికి ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. అసలే ఈ ఏడాది దిగుబడి తగ్గింది. దీంతో వ్యాపారం పెద్దగా సాగదని ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ (ఏపీఎఫ్‌డీసీ) అధికారులు ముందు నుంచి ఆశలు వదులుకున్నారు. వారికి ఇప్పుడు చేదు అనుభవమే ఎదురైంది. ఈ కాఫీ మొదటి విడత విక్రయాలు ఆశాజనకంగా లేకపోవడం దీనికి కారణం.



మొదటి విడతలో ఏపీఎఫ్‌డీసీకి నిరాశ

ధర పతనంతో తప్పని నష్టాలు

కొత్త సంవత్సరంలో వీటి తొలి అమ్మకాలు అందరినీ బాగా నిరాశపర్చాయి. మొత్తం 103 టన్నుల గింజలను అమ్మకానికి ఉంచగా కేవలం 7 టన్నులు మాత్రమే విక్రయించగలిగారు. ఇది కూడా నాసిరకం కావడం, ధర మరీ తక్కువగా రావడంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

మన్యం పరిధిలో సుమారు 10వేల ఎకరాల్లో ఏపీఎఫ్‌డీసీ కాఫీని సాగు చేస్తోంది. ఏటా డిసెంబరు నెలలో దీని సీజన్ ప్రారంభమవుతుంది. ఈ ఏడాది కూడా స్థానిక కాఫీ శుద్ధీకరణ కేంద్రంలో దీనికి రంగం సిద్ధంచేశారు. ఇందులో శుద్ధీకరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇక్కడ శుభ్రం చేసిన కాఫీ గింజలను గత రెండేళ్లుగా ఆన్‌లైన్లో విక్రయిస్తున్నారు. మావోయిస్టుల ఆంక్షల ఫలితంగా ఏజెన్సీలోని కొన్ని ప్రాంతాల్లో ఈ కాఫీ పండ్ల సేకరణ నిల్చిపోయింది. దీనికి తోడు హుద్ హుద్ తుపాన్ తదితర ఏదో కారణంతో గత కొన్నేళ్లుగా ఈ పంట దిగుబడి బాగా తగ్గిపోయి ఏపీఎఫ్‌డీసీకి నష్టాలు అనివార్యమవుతున్నాయి. ఈ సంవత్సరం కూడా దీని ఉత్పత్తి బాగా తగ్గి ధర పతనం కావడానికి తోడు వీటి అమ్మకాలు ఆశాజనకంగా లేని పరిస్థితి నెలకొంది.



కేంద్రంలో బస్తాల తూకం

రాబడి రూ.10 లక్షలకే పరిమితం

ఏటా రూ.కోట్ల ఆదాయంతో కాఫీ తొలి విడత అమ్మకాలు ఏపీఎఫ్‌డీసీ అధికారుల్లో ఉత్సాహాన్ని పెంచుతుంటాయి. ఈ దఫా పరిస్థితి తారుమారైంది. ఇప్పుడు మొదటి అమ్మకాల్లో కేవలం రూ.10 లక్షలు మాత్రమే రాబడి లభించడాన్ని అధికారులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇటీవల మొత్తం 103 టన్నుల గింజలను వేలంలో ఉంచగా కేవలం 7టన్నులు మాత్రమే అమ్ముడుపోయాయి. ఈ వేలంలో పెద్ద వ్యాపారులు పాల్గొనలేదు. కాఫీ పొడి తయారుచేసుకునే చిన్న వర్తకులే పాల్గొన్నారు. వీరు బాగా నాసిరకమైన 'సి' గ్రేడ్ గింజలనే పాడుకున్నారు. దీని వల్ల కేజీ ధర రూ.130కు మించి రాలేదు. ఫలితంగా 7 టన్నులకు రూ.10 లక్షలు మాత్రమే లభించింది.

గత ఏడాది నర్సీపట్నం కేంద్రంలో శుద్ధి చేసిన మొత్తం 540 టన్నుల కాఫీని ఆన్‌లైన్ వేలంలో విక్రయించగా కేజీ ధర రూ.192 పలకడంతో రూ.10.36 కోట్ల ఆదాయం ఏపీఎఫ్‌డీసీకి లభించింది. ఈ ఏడు 440 టన్నులకు మించి దిగుబడి రాదంటున్నారు. దీనికి తోడు అంతర్జాతీయ మార్కెట్లో కేజీ కాఫీ ధర రూ.179 మాత్రమే ఉండటంతో దీని వాణిజ్యం మరింత తగ్గిపోతుందని అంచనా వేస్తున్నారు.





గింజల శుద్ధీకరణ పనుల్లో మహిళలు

12న రెండో విడత అమ్మకాలు

తొలివిడత అమ్మకాలు బాగా దెబ్బతీసిన మేరకు ఇప్పుడు ఈ నెల 12న రెండో విడత ఆన్‌లైన్ వేలం విక్రయాలకు వీలుగా అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పుడు మరో వంద టన్నుల గింజలను అమ్మకానికి సిద్ధం చేస్తున్నారు. ఈ విక్రయాలు ఎలా ఉంటాయన్న దానిపై అధికారుల్లో ఆతృత నెలకొంది. ఇతర దేశాల్లో ఈ పంట దిగుబడి బాగా అధికం కావడం, మన దేశంలోని జీఎస్‌టీ ప్రభావం వల్ల ఈ కాఫీ వాణిజ్యంలో ఒడిదొడికులు చోటుచేసుకున్నాయని వర్తకులు పేర్కొంటున్నారు.



మొదలు నుంచి చివరిదాకా కాయలే..!

సాధారణంగా బొప్పాయి చెట్టు చిన్నదైనా, పెద్దదైనా కాయలు మాత్రం ఆకుల చివరనే అధిక సంఖ్యలో కాపు కాయడం చూస్తుంటాం. గొలుగొండ మండలం లింగంపేటలో గొంతిన వెంకునాయుడు అనే రైతు పొలం గట్టు మీద ఓ దేశవాళి బొప్పాయి చెట్టు ఉంది. ఇది భూమికి అరడుగు ఎత్తు నుంచి చివరాకుల వరకు 100 కాయలు కాసింది. అందులో దాదాపు 60 వరకు కోత కోశామని రైతు తెలిపారు. పశువుల గెత్తం వేయడం వలనే ఇది సాధ్యపడిందని ఆయన చెబుతున్నారు.

– గొలుగొండ, న్యూస్‌టుడే


కల్లేరురాయి

మరో చాపరాయి

సందర్శకులను ఆకట్టుకుంటున్న జలపాతం..

చీడికాడ, న్యూస్‌టుడే

చీడికాడ మండలంలోని కోనాం పంచాయతీ శివారు గుడివాడ సమీపంలో జలాశయం అవతల కల్లేరురాయి (మేకరాయి) జలపాతం సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. కోనాం జలాశయం ఎగువ ప్రాంతంలో ఉన్న జలపాతం వేసవిలో సైతం నీరు పారుతుంది. ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న గెడ్డనీరు జలాశయం ఆవల గుడివాడ వద్ద కల్లేరురాయి పనుకు పైనుంచి ప్రవహిస్తోంది.




జలపాతంలో స్నానాలు చేస్తున్న యువత



చాపరాయి వలే పారుతున్న నీరు

ఇక్కడ పనుకు చాపరాయి వలే ఆకృతిలో ఉంది. చాలా పెద్దగా తెల్లగా ఎంతో నున్నగా ఉంటుంది. ఈ రాయిపై నుంచి నీరు కిందకు ఆకట్టుకునే విధానం ఆకట్టుకుంటోంది. రాళ్ల మధ్యలో నుంచి గెడ్డ నీరు జాలువారుతోంది. జలపాతంలో సందర్శకులు ఉత్సాహంగా స్నానాలు చేస్తుంటారు.



పనుకుల మధ్యలోనుంచి వెళ్తున్న గెడ్డనీరు

ఎగువ కొండల నుంచి సహజ సిద్ధంగా జాలువారి గెడ్డల ద్వారా జలపాతం ప్రాంతానికి చేరుకుంటుంది. నీరు ఎంతో సురక్షితంగా ఉంటుంది. కల్లేరురాయి జలపాతానికి ప్రతిరోజూ సందర్శకులు వస్తుంటారు. సెలవు దినాల్లో వందల సంఖ్యలో సందర్శకులు వచ్చి ఇక్కడ అందాలను తిలకిస్తుంటారు. ఇక్కడి సహజ అందాలు ప్రకృతి ప్రేమికుల్ని విశేషంగా ఆకట్టుకునేలా ఉన్నాయి. అయితే రహదారి సదుపాయం లేదు. ఇటీవల గుడివాడ గ్రామస్థులు పలువురు తుప్పలు తొలగించి, రహదారి చదును చేశారు. అధికారులు స్పందించి గుడివాడ వద్ద కల్లేరురాయి జలపాతం ప్రాంతాన్ని పర్యటకంగా అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు. కోనాం నుంచి జలాశయం పక్క నుంచి ఉన్న గుడివాడ రోడ్డులో అయిదు కిలోమీటర్లు ప్రయాణించిన తరువాత గుడివాడ పక్క నుంచి మట్టి రహదారి ద్వారా ఈ జలపాతానికి చేరవచ్చు.

పుట్టినరోజు చుట్టూ అక్రమాల పుట్ట

★ పింఛన్లు, ఇళ్లు, రేషన్ కార్డులు పొందేందుకు ఆధార్‌లో దిద్దుబాట్లు

★ అడ్డాగా మారుతున్న మీ సేవా కేంద్రాలు



విశాఖపట్నం: విశాఖ నగరంతో పాటు గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో ఉన్న మీ సేవ కేంద్రాల్లో జరుగుతోన్న ఆధార్ కార్డుల్లో తప్పిదాల దిద్దుబాట్లను నిలిపివేశారు. రేషనుకార్డులు, పింఛన్లు పొందేందుకు కొన్ని కేంద్రాల్లో వయసు నిర్ధరణ కోసం పుట్టిన తేదీల్లో మార్పులు చేర్పులు చేస్తున్నారు. వయసు లేకున్నా అధికంగా వేసుకొనే ప్రక్రియలో భాగంగా పుట్టిన తేదీలను ఇష్టం వచ్చినట్లు మార్చేస్తున్నారు. ఇటీవల నర్సీపట్నం మీసేవ కేంద్రంలో ఈ తరహా మోసాలు వెలుగుచూశాయి. ఇదే కోవలో అరకు, పాడేరు, ఇతర గిరిజన మండలాలతో పాటు మైదాన ప్రాంతంలో ఉన్న అనకాపల్లి, చోడవరం, నగర పరిధిలోనూ అక్రమాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

రూ. వెయ్యి నుంచి రూ. 2 వేలు

రాష్ట్ర ప్రభుత్వం అందించే పింఛన్లకు 60 ఏళ్లు పైబడ్డవారే పింఛన్లకు అర్హులు. కానీ ఆధార్ కార్డుల్లో ఉన్న పుట్టిన తేదీలు పింఛన్లకు సరిపోవడం లేదు. దీంతో ఆయా దరఖాస్తులను అధికారులు తిరస్కరిస్తున్నారు. ఇలాంటి వారు మీసేవా కేంద్రాల నిర్వాహకులపై ఒత్తిడితెచ్చి మరీ పుట్టిన తేదీని మార్చుకుంటున్నారు. దీనికి మీసేవా కేంద్రాల నిర్వాహకులు అవకాశాన్ని బట్టి రూ. వెయ్యి నుంచి రూ. 2 వేల వరకు వసూలు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 200లకు పైగా మీసేవా కేంద్రాలు న్నాయి. ఇటీవల కొత్తగా మరో వంద కేంద్రాలను మంజూరు చేశారు. దాదాపు ప్రతీ కేంద్రంలో పుట్టిన తేదీలను ఆధార్ కార్డుల్లో ఇష్టం వచ్చినట్లుమార్చేస్తున్నారు. గిరిజన, మైదాన గ్రామీణ ప్రాంతాల్లో కొంతమంది ఎమ్మెల్యేల అనుచరులు పుట్టిన తేదీ మార్చాలని మీసేవా కేంద్రాల నిర్వాహకులపై ఒత్తిడి తెస్తుండటం విశేషం.

ఇళ్ల కోసం మరో ఎత్తుగడ

నగర పరిధిలో పేదలకు పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణాలను చేపడుతున్నారు. నగరానికి ఆనుకొని ఉన్న ఏ ప్రాంతంలోనైనా పక్కా గృహం విలువ రూ. 7 నుంచి రూ. 10 లక్షల వరకూ ఉంటోంది. ఇంతటి ఖరీదైన ఇళ్లను ఎలాగైనా సొంతం చేసుకొనేందుకు కొత్త ఎత్తుగడతో లబ్ధిదారులు వస్తున్నారు. వీరికి రాజకీయుల అండ కూడా ఉంటోంది. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి పెద్దసంఖ్యలో పేదలు వలస వచ్చి విశాఖలో నివాసం ఏర్పాటు చేసుకోవాలని ప్రయత్నిస్తునామ్నరు. వీరికి సొంత గ్రామాల్లో ఇళ్లు, రేషను కార్డులున్నాయి. ఉపాధి కోసం విశాఖకు వచ్చిన వీరంతా పోర్టబులిటీ కింద విశాఖలో రేషను సరకులు తీసుకుంటున్నారు. పనిలో పనిగా ఇల్లు పొందేందుకు తమ కుటుంబంలో ఉండే పెద్దల పేరుతో కొత్తరేషను కార్డు కోసం దరఖాస్తు చేశారు. ఇలా చేసిన దాదాపు 19 వేల దరఖాస్తులను ప్రజా సాధికార సర్వేతో సరిచూస్తే కొన్ని అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఆయా దరఖాస్తులను అధికారులు సునిశితంగా పరిశీలించే ప్రక్రియను చేపట్టారు. కుటుంబ పెద్ద పేరుతో రేషను కార్డు తీసుకొని ఇంటిని సాధించుకోవాలనే ఆలోచనతో ఇలా చేస్తున్నారు. దీంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కేంద్రాల్లో విభజన రేషన్ కార్డులు, ఆధార్ కార్డుల్లో మార్పులకు సంబంధించిన పనులను నిలిపివేశారు.

క్రిమినల్ కేసులు పెడతాం: కలెక్టర్

ఆధార్‌కార్డుల్లో పుట్టిన తేదీల విషయంలో తప్పిదాలు రుజువైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ స్పష్టం చేశారు. పింఛన్లు, ఇతరత్రా పథకాల కోసం కొంతమంది ఆధార్‌లోని పుట్టిన తేదీల్లో మార్పులు చేయిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, ఈ అంశం ప్రభుత్వ పరిశీలనలోకూడా ఉందన్నారు. మీసేవా కేంద్రాల్లో జరుగుతున్న తప్పిదాలపై విచారణచేస్తున్నామన్నారు.

జెర్రిపోతులపాలెం బాధితులకు అండగా ఉంటాం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: జెర్రిపోతులపాలెం ఘటనలో గాయపడ్డ బాధితులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ అన్నారు. నగర పర్యటనకు వచ్చిన ఆయన గురువారం గవర్నర్ బంగ్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల నుంచి వినతులను స్వీకరించారు. తదుపరి జెర్రిపోతులపాలెం నుంచి వచ్చిన బాధిత కుటుంబాలను కలిశారు. ఘటనకు దారి తీసి పరిస్థితులు, ప్రభుత్వం నుంచి అందిన సహాయంపై ఆరా తీశారు. తదుపరి ఆర్డీవో వెంకటేశ్వర్లు, ఎస్సీ కార్పొరేషన్ డీడీ రమణమూర్తి, పోలీసు, ఇతర రెవెన్యూ అధికారులతో చర్చించారు. దాడికి పాల్పడినవారిపై నమోదైన కేసులను అధికారులు కారెం శివాజీ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దళిత సంఘాల నుంచి వినతులను స్వీకరించారు. కారెం శివాజీ మాట్లాడుతూ దాడికి కారకులైన వారిని కఠినంగా శిక్షిస్తామన్నారు. ఇంతవరకు 261 వినతులు అందాయని, వాటిని పరిష్కరించాలని అధికారులకు అందించామన్నారు. కార్యక్రమంలో కమిషన్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ, వివిధ శాఖలకు చెందిన అధికారులుపాల్గొన్నారు.



వినతులు స్వీకరిస్తున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ

బాలికకు పరిహారం, ప్రభుత్వ ఉద్యోగం ఇస్తాం

విశాఖపట్నం: దువ్వాడలోని సెజ్‌లో అత్యాచారానికి గురైన ఎస్టీ బాలిక కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెంశివాజీ హామీ ఇచ్చారు. నగర పర్యటనకు వచ్చిన ఆయన గురువారం మధ్యాహ్నం కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న బాధిత బాలికను పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడారు. బాధితురాలికి రూ. 5 లక్షల పరిహారం ఇవ్వనున్నట్లు ప్రకటించారు. తక్షణమే రూ. 2.50 లక్షల చెక్కును అందజేశామన్నారు. ఆమెకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించే విషయాన్ని పరిశీలిస్తామన్నారు. ఆసుపత్రికి వచ్చిన శివాజీ తొలుత సూపరింటెండెంట్ డాక్టర్ ఎ.కృష్ణమూర్తి, ఆర్ఎంవోలు డాక్టర్ కె.ఎస్.ఎల్.జి.శాస్త్రి, డాక్టర్ బంగారయ్య తదితరులతో సమావేశమై బాలిక ఆరోగ్య స్థితిని తెలుసుకున్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు పుష్పా శ్రీవాణి కూడా వీరి వెంట ఉన్నారు.

సమైక్య కృషితో నష్టాలు తగ్గుముఖం

కొత్తూరు(అనకాపల్లి): ఏపీఎస్‌ఆర్టీసీలో అందరం ఐక్యంగా, సమైక్యంగా చేస్తున్న కృషితో నష్టాలు తగ్గుతున్నాయని ఆ సంస్థ ఆపరేషన్స్ విభాగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.జయరావు పేర్కొన్నారు. అనకాపల్లి ఆర్టీసీ డిపోను గురువారం ఆయన సందర్శించారు. ఈసందర్భంగా సిబ్బంది, అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విభజన సమస్యల నుంచి ఇప్పుడిప్పుడే తేరుకొని అభివృద్ధి బాటలో పయనిస్తున్నామన్నారు. గతఏడాది రూ.700 కోట్లగా ఉన్న నష్టాన్ని ఈ ఏడాది ఇప్పటివరకు రూ.300 కోట్ల వరకు తగ్గించుకురాగలిగామన్నారు. అనకాపల్లి డిపోలో కూడా నష్టాలు తగ్గుతుండటం అభినందనీయమన్నారు. అయితే మరింత శ్రమించి నష్టం లేని డిపో స్థాయికి తీసుకువెళ్లాలన్నారు. ప్రయాణికుల మన్ననతోనే సంస్థ అభివృద్ధి సాధ్యమన్నారు. సంస్థను కాపాడుకోవాల్సిన అవసరం, బాధ్యత మనపైనే ఉందన్నారు. ఆపరేషన్స్ విభాగం చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ భాస్కరరెడ్డి, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ సుధాకర్, రీజనల్ మేనేజర్ సుధేష్‌కుమార్, డీవీఎం సుధాబిందు, వెంకటరావు, డిపో మేనేజర్ ప్రవీణ, డిప్యూటీ మేనేజర్ అజయ్‌బాబు పాల్గొన్నారు. డిపో ఆవరణలో ఆయన మొక్క నాటారు.



మొక్క నాటుతున్న ఈడీ జయరావు

చట్ట వ్యతిరేక వలసలపై ప్రత్యేక దృష్టి

ఈనాడు, విశాఖపట్నం: అరకొర విద్యార్హతలున్న వారు విదేశీ ఉద్యోగాల మోజులో పడి.. ఎక్కువ జీతాలు వస్తాయని ఆశపడి.. గల్ఫ్ లాంటి దేశాలకు వెళ్లి ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, పరిశ్రమల శాఖ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. గురువారం విశాఖలోని ఓ హోటల్‌లో భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంస్థ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ (ఓఎంసీఏపీ) సంయుక్త ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ (ఐవోఎం), ఇండియా సెంటర్ మైగ్రేషన్ (ఐసీఎం) సహకారంతో కార్యశాలను ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ చట్ట వ్యతిరేక వలసలపై ప్రత్యేక దృష్టిసారించామని.. సురక్షిత పద్ధతిలో ఈ ప్రక్రియ సాగేలా అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు చెప్పారు. విదేశాల్లో మన మహిళలకు ఎదురవుతున్న ఇబ్బందులు.. ఎన్‌ఆర్ఐ పాలసీ తదితర అంశాలపై అవగాహన పెరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. విదేశాల్లో ఎంత జీతమో.. ఇక్కడా అంతే వస్తోందని.. ఇక్కడ వచ్చిందంతా ఖర్చుపెడుతుంటే.. అక్కడ పైసాపైసా దాచి ఇళ్లకు పంపుతున్నారని వ్యాఖ్యానించారు. భారత పౌరసత్వం ఉండి విదేశాలకు వెళ్తున్నవారు అక్కడి భాష, కట్టుబాట్లు తెలియక ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నట్లు చెప్పారు.



మాట్లాడుతున్న కార్మికశాఖ మంత్రి సత్యనారాయణ

చదువుల తల్లి మురిసేలా!

(మొదటిపేజీ తరువాయి) పూర్తయిన తర్వాతే పిల్లలను పాఠశాలలకు పంపేవారు. ఇప్పుడు పరిస్థితులు మారాయి. మూడేళ్లు నిండకుండానే పాఠశాలలకు పంపుతున్నారు. తల్లిదండ్రులలో వచ్చిన మార్పును గమనించిన ప్రభుత్వం కూడా అంగన్‌వాడీలను ప్రీ స్కూల్ (ఆంగ్ల మాధ్యమం)గా మార్పు చేశారు. పిల్లలను ఆకర్షించడానికి భవనాలకు చక్కటి రంగులతో అందమైన బొమ్మలు వేయించారు.

బయోమెట్రిక్‌తో పారదర్శకత

విద్యార్థులు, ఉపాధ్యాయులను సమన్వయం చేయడంతోపాటు పర్యవేక్షణ చేయడానికి, విద్యావ్యవస్థను గాడిలో పెట్టడానికి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కసరత్తు చేస్తూనే ఉంది. దీనిలో భాగంగా పాఠశాల స్థాయిలో ఈ-హాజరు అమలుచేయడానికి చర్యలు తీసుకుంది. జిల్లాలో 2,465 పాఠశాలల్లో 2,31,605 మంది విద్యార్థులు, 10,861 మంది ఉపాధ్యాయులు బయోమెట్రిక్ హాజరు నమోదు చేసుకున్నారు. దీనివల్ల గుణాత్మక విద్యా కార్యక్రమాలను అమలు చేయడం, ఉచిత పాఠ్యపుస్తకాలు, సమదుస్తులు పంపిణీ చేయడంతో పాటు మధ్యాహ్న భోజన పథకం అమలులో పారదర్శకత పెరిగింది. ఆధార్ అనుసంధానం ద్వారా జిల్లాలో నెలకు రూ.1.5 కోట్ల బిల్లుల్లో ఆదా వచ్చినట్లు ఆ శాఖ ఉన్నతాధికారులే గుర్తించారు.



సాంకేతికతపై ఆసక్తి చూపుతున్న విద్యార్థులు (దాచిన చిత్రం)

వర్చువల్ తరగతులు

21వ శతాబ్దపు నైపుణ్యాలను విద్యార్థుల్లో పెంపొందించడంతో పాటు, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడానికి డిజిటల్ తరగతులను ఏర్పాటు చేశారు. జిల్లాలో 2016-17, 2017-18 విద్యా సంవత్సరాల్లో 4088 పాఠశాలల్లో డిజిటల్ తరగతులు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకుని ఇప్పటి వరకు 341 పాఠశాలల్లో ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్ ద్వారా పాఠశాలలకు అంతర్జాల సదుపాయం కల్పించి వర్చువల్ తరగతి గదులను అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఇందుకోసం రూ.160 కోట్లతో 3500 పాఠశాలల్లో వర్చువల్ తరగతులు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అందులో భాగంగా జిల్లాలో 67 పాఠశాలల్లో ఫైబర్ గ్రిడ్‌తో అనుసంధానం చేశారు. మిగిలిన పాఠశాలలను వర్చువల్‌కు మార్చడానికి చర్యలు తీసుకుంటున్నారు.

బాలికలకు సైకిల్.. కరాటే

బాలికా విద్యను ప్రోత్సహించడానికి ప్రభుత్వం 'బడికొస్తా' పేరుతో ప్రభుత్వ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదివే బాలికలకు సైకిల్‌లను అందించింది. జిల్లాలో 12,962 మంది బాలికలకు సైకిళ్లను అందించారు. పంపిణీలో అవకతవకలు జరగకుండా ఆధునిక సాంకేతిక విధానం అమలు చేశారు. సైకిళ్లను సరఫరా చేసిన కంపెనీ ప్రతినిధులే సైకిళ్లను విద్యార్థులకు చేర్చే వరకు బాధ్యత వహించారు. సైకిళ్లు అందుకున్న విద్యార్థిని వేలిముద్రలతోపాటు సైకిల్‌తో ఉండే ఫొటోను అంతర్జాలంతో అనుసంధానం చేసి దాన్ని మొబైల్ యాప్‌లో లోడుచేశారు. ఈయాప్ కూడా ముఖ్యమంత్రి డ్యాష్ బోర్డుతో అనుసంధానం చేశారు. వివిధ యాజమాన్య పాఠశాలల్లో 8, 9 తరగతులు చదువుతున్న బాలికలకు నిపుణుల ద్వారా మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఇస్తున్నారు. 2016-17లో 303 పాఠశాలల్లో 23,259 మంది విద్యార్థులు శిక్షణ పొందారు. 2017-18లో 387 పాఠశాలల్లో 32,009 మంది విద్యార్థినులు శిక్షణ పొందుతున్నారు.

ప్రతిభా పురస్కారాలు

పదో తరగతిలో మంచి మార్కులు పొందిన విద్యార్థులను మండలానికి ఆరుగురు చొప్పున ఎంపిక చేసి రూ.20 వేల నగదు బహుమతి, ట్యాబ్, ప్రశంసాపత్రం, బంగారు పూతతో కూడిన రజత పతకాలతో సత్కరించారు. 2014-15 నుంచి 2016-17 వరకు ఏడాదికి 250 విద్యార్థులకు ఈ అవార్డులను అందించారు. 2018-19 విద్యా సంవత్సరంలో 221 ఆదర్శ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమ తరగతుల నిర్వహణకు పాఠశాల యాజమాన్య కమిటీలచే తీర్మానం చేశారు. ఆయా పాఠశాలల్లో వచ్చే ఏడాది ఒకటో తరగతిలో తెలుగు మాధ్యమానికి సమాంతరంగా ఆంగ్ల మాధ్యమ తరగతులు నిర్వహిస్తారు. రాబోయే సంవత్సరాల్లో మిగతా తరగతుల్లోను ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టనున్నారు. 472 పాఠశాలల్లో తొమ్మిదో తరగతి చదువుతున్న 38,383 మంది విద్యార్థులతో 4,265 సమూహాలను ఏర్పాటు చేసి మరుగుదొడ్ల వినియోగంపై ప్రజల్లో చైతన్యం కలిగించారు.

కొందరు తీరు ఆందోళనకరం

విద్యాలయాల్లో ప్రమాణాలు, మౌలిక సదుపాయాల పరంగా ప్రభుత్వం చక్కని ప్రణాళికతో వెళ్తున్న బోధన చేసే గురువుల వెకిలి చేష్టలు విద్యార్థులను, తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. గతేడాది నవంబర్ 28న గూడెంకొత్తవీధి మండలంలోని ఏకలవ్య పాఠశాలకు వెళ్లిన ఓ బాలికపై అక్కడే ఉపాధ్యాయుడే అత్యాచారానికి పాల్పడ్డాడు. డిసెంబర్‌లో జి.మాడుగుల మండలంలో వన సమారాధనకు వెళ్లిన సమయంలో ముగ్గురు విద్యార్థినులపై అదే పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు లైంగిక వేధింపులకు గురిచేశారు. ఇలాంటి సంఘటనలు సర్కారు పాఠశాలల్లో ఆడపిల్లల భద్రతను ప్రశ్నార్థకంగా చేస్తున్నాయి. విద్యా ప్రమాణాలు పెంచడమే కాదు గురువుల్లో నైతిక విలువలు పెంచాల్సిన అవసరం ఉంది.

చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 95; డ్రెస్డ్: 160; స్కిన్‌లెస్: 170.
వెన్‌కాబ్: ఫారం గేటు ధర: 87; లైవ్: 109; డ్రెస్డ్: 158; స్కిన్‌లెస్: 180. (కిలోకి – రూపాయలలో)

విశాఖపట్నంలో సిరి మదుపరుల అవగాహన సదస్సు ఈ నెల 7న

ఈనాడు సిరి ఇన్వెస్టర్స్ క్లబ్ - హెచ్.డి.ఎఫ్.సి. మ్యూచువల్ ఫండ్ మరియు జియోజిత్ సంయుక్తంగా నిర్వహిస్తున్న అవగాహన సదస్సు ఈ నెల 7న విశాఖపట్నంలో జరగనుంది. ఈ సదస్సులో ప్రముఖ స్టాక్ మార్కెట్ నిపుణులు పాల్గొని "ఈక్విటీ మార్కెట్‌లు - పెట్టుబడి అవకాశాలు మరియు మ్యూచువల్ ఫండ్స్" పై అవగాహన కల్పిస్తారు. ఈ సదస్సు ఫార్చ్యూన్ ఇన్ శ్రీకన్య, ద్వారకానగర్, డైమండ్ పార్క్ దగ్గర, విశాఖపట్నం నందు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుంది. హాజరు కాదలచిన వారు ఉచిత సభ్యత్వ నమోదు కోసం 9618775577 నంబరులో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించవచ్చు. SMS ద్వారా రిజిస్ట్రేషన్‌కు SIRIVSP<space>NAME To 9246190909. ప్రవేశం ఉచితం.

'సెజ్‌లో నిబంధనల ఉల్లంఘన'

ఈనాడు, దిల్లీ: విశాఖ జిల్లా అచ్యుతాపురం, రాంబిల్లిలో ఉన్న ప్రత్యేక ఆర్థిక మండలిలో (సెజ్) పర్యావరణ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని కేంద్ర అటవీ, పర్యావరణశాఖ మంత్రి హర్షవర్ధన్‌కు వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి ఫిర్యాదు చేశారు. గురువారమిక్కడ బాధిత గ్రామాల ప్రజలతో కలిసి విజయసాయిరెడ్డి మంత్రితో భేటీ అయ్యారు. సెజ్‌లో సుమారు 40 సంస్థలు మురుగు నీరు శుద్ధి చేసే వ్యవస్థలు ఏర్పాటు చేయలేదని, దీనివల్ల అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల్లోని అనేక గ్రామాల్లోని తాగునీరు కలుషితం అవుతోందని తెలిపారు. రాంబిల్లి మండలంలో నేవల్ ఆల్టర్‌నేటివ్ ఆపరేషన్స్ బేస్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కేంద్ర రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజయసాయిరెడ్డి విజ్ఞప్తి చేశారు. కడప ఫాతిమా విద్యార్థులకు న్యాయం చేయాలని కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డాకు వైకాపా ఎంపీ సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఏయూలో ఆచార్యుల భర్తీకి త్వరలో ప్రకటన

విశాఖపట్నం, న్యూస్‌టుడే : ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఆచార్యుల పోస్టుల భర్తీకి విశ్వవిద్యాలయ అధికారులు భారీ కసరత్తు చేస్తున్నారు. రానున్న రెండు మూడు రోజుల్లో అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా విశ్వవిద్యాలయాలకు మంజూరైన ఆచార్యులు, సహాయ ఆచార్యుల పోస్టుల నియామక ప్రక్రియకు సంబంధించిన ప్రకటనలు విడుదల చేయడంలో జాప్యంపై ఇటీవల మానవ వనరుల అభివృద్ధి శాఖామాత్యులు గంటా శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. జనవరి 6 నాటికి అన్ని విశ్వవిద్యాలయాలు నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆదేశించారు. దీంతో ప్రకటనల జారీ ప్రక్రియ వేగవంతమైంది. ఆంధ్ర విశ్వవిద్యాలయం 337 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వనుంది. ఇందులో 321 సహాయ ఆచార్యులు, 16 అసోసియేట్ ఆచార్యుల పోస్టులు ఉండనున్నాయి. సహాయ ఆచార్యుల పోస్టుల్లో 217 తొలివిడత, 104 రెండో విడతలో భర్తీ చేస్తారు. ఇందులో ఆర్ట్స్ విభాగంలో 125, సైన్స్‌లో 121, ఇంజినీరింగ్‌లో 75 పోస్టులు ఉన్నాయి. 16 అసోసియేట్ ఆచార్యుల పోస్టుల్లో ఆర్ట్స్‌లో 4, సైన్స్‌లో 9, ఇంజినీరింగ్‌లో 4 పోస్టులు భర్తీ కానున్నాయి. అందుబాటులో ఉన్న పాలకమండలి సభ్యులతో అనుమతులు పొందినట్లుగా సమాచారం. ఆయా సామాజిక వర్గాల వారీగా రిజర్వేషన్ల కేటాయింపు (రోస్టర్) కోసం సాంఘిక సంక్షేమశాఖకు దస్త్రాలు అందించామని ఏయూ రిజిస్ట్రారు ఆచార్య ఉమామహేశ్వరరావు తెలిపారు. ఇప్పటికే 22 ఆచార్యుల పోస్టులకు నోటి ఫికేషన్ విడుదలైంది. 13 బ్యాక్‌లాగ్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదలకాగా ఇందులో 9 అసోసియేట్, 4 అసిస్టెంట్ ఆచార్యుల పోస్టులు ఉన్నాయి.

ఈనాడు-ఈటీవీ ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీ జనవరి 3, 2018 విజేతలు

1. పి. పద్మజ, బెంగళూరు; 2. ఇ. నాగకుమారి, నందికొట్కూరు; 3 ఏ. జ్యోత్స్న, శ్రీరాం నగర్ కాలనీ; 4. వకుళా దేవి, గుంటూరు; 5. కె. దుర్గామీనా, కాకినాడ; 6. జి. విజిత, యర్రగుంట్ల, కడప; 7. టి. కళ్యాణి, ప్రొద్దుటూరు; 8. టి. వల్లీసాయి, ఉయ్యూరు; 9. టి. అనురాధ, గుంటూరు; 10. టి. విజయలక్ష్మి, చిలకలూరిపేట. విజేతల వివరాలు ఈనాడు డాట్ నెట్ చూడవచ్చు.

ఆక్రమిత గ్రామ కంఠం స్థలాలు స్వాధీనం

❖ కొత్తకోట సర్పంచి నీలవేణి

కొత్తకోట (రావికమతం), న్యూస్‌టుడే: కొత్తకోటలో పంచాయతీకి చెందిన గ్రామ కంఠం స్థలాలు ఎన్ని ఉన్నాయో గుర్తించి వాటిలో ఆక్రమణలు తొలగించి ఆ స్థలాలు స్వాధీనం చేసుకుని సామాజిక అవసరాలకు వినియోగిస్తామని సర్పంచి కోట నీలవేణి స్పష్టం చేశారు. కొత్తకోటలో రూ.లక్షల విలువైన పంచాయతీకి చెందిన గ్రామ కంఠం స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయి. ఆ స్థలాల్లోకి ఎవరూ వెళ్లకుండా కంచెలు కూడా ఏర్పాటు చేస్తున్నారు. అధికార పార్టీకి చెందిన పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు వెల్లంకి మోదినాయుడు శారదా మహిళా మండలి, వెల్లంకి వారి రామాలయానికి సమీపంలోని విలువైన రెండు గ్రామ కంఠం స్థలాలను ఆక్రమించి, ఇప్పటికే ఒక స్థలాన్ని చదును చేయించి కంచె వేయగా, మరో స్థలంలో ట్రాక్టర్‌తో మట్టిని పోయిస్తున్నారు. దీనిపై గురువారం 'ఈనాడు'లో 'కనిపిస్తే ఖాళీ.. కబ్జాల మోళీ' శీర్షికన ప్రచురితమైన కథనం కొత్తకోటలో చర్చనీయాంశమైంది. దీనిపై అధికార పార్టీకే చెందిన సర్పంచి కోట నీలవేణి స్పందించారు. ఈమేరకు గురువారం మధ్యాహ్నం పంచాయతీ కార్యదర్శి కృష్ణమోహన్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. తెదేపా నాయకుడి ఆక్రమణలోని రెండు స్థలాలు గ్రామ పంచాయతీకి చెందినవిగా పేర్కొంటూ, వాటిల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కార్యదర్శికి సూచించారు. ఆ రెండు స్థలాలే కాకుండా గ్రామంలో ఎక్కడెక్కడ గ్రామ కంఠం స్థలాలు ఉన్నాయో గుర్తించి వాటన్నింటినీ స్వాధీనం చేసుకుంటామన్నారు. కట్టడాలుంటే వాటిని కూడా తొలగిస్తామని స్పష్టం చేశారు. స్వాధీనం చేసుకున్న గ్రామ కంఠం స్థలాలను సామాజిక అవసరాలకు వినియోగిస్తామన్నారు. ఈ సమావేశంలో తెదేపా నాయకుడు కోట గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.



పంచాయతీ కార్యాలయంలో భూ ఆక్రమణలపై మాట్లాడుతున్న సర్పంచి కోట నీలవేణి

ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన నేతలు



ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన వాసుపల్లి, ఎంవీవీఎస్.మూర్తి, పీలా గోవిందు, ముత్తంశెట్టి

విశాఖపట్నం, న్యూస్‌టుడే: జన్మభూమి-మావూరు కార్యక్రమంలో పాల్గొనేందుకు నగరానికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు పోర్టు అతిథిగృహంలో కలిశారు. శ్రీకాకుళం జిల్లా పర్యటనను ముగించుకొని సాయంత్రం 6 గంటల ప్రాంతంలో సీఎం నగరానికి చేరుకున్నారు. విమానాశ్రయం నుంచి నేరుగా పోర్టు అతిథి గృహానికి సీఎం చేరుకున్నారు. అప్పటికే అక్కడ వేచిఉన్న ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు సీఎంకు స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు అందించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.వి.వి.ఎస్.మూర్తి, తెదేపా నగర, గ్రామీణ జిల్లాల అధ్యక్షులు వాసుపల్లి గణేష్ కుమార్, పంచకర్ల రమేష్‌బాబు, ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు పీలా గోవిందు సత్యనారాయణ, బండారు సత్యనారాయణమూర్తి, పలువురు పార్టీ నేతలు కలిశారు.

ముఖ్యమంత్రి పర్యటన సాగేదిలా...

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈనెల 5వ తేదీ శుక్రవారం నాడు నగరం, జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. పోర్టు అతిథి గృహంలో బసచేస్తోన్న ఆయన అక్కడి నుంచే వీడియో కాన్ఫరెన్సు, టెలీకాన్ఫరెన్సు నిర్వహణకు వీలుగా అధికారులు ఏర్పాట్లుచేశారు. ★ శుక్రవారం ఉదయం 7 నుంచి 9 గంటల వరకూ ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రత్యేక అధికారులతో సీఎం టెలీకాన్ఫరెన్సు నిర్వహించనున్నారు. ★ ఉదయం 9 గంటలకు పోర్టు అతిథిగృహం నుంచి బయలుదేరి బీచ్‌రోడ్డులోని కోస్టల్ బ్యాటరీలో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్‌కు చేరుకోనున్నారు. ★ హెలికాప్టర్‌లో నర్సీపట్నం మండలం ధర్మసాగరం వెళ్లనున్నారు. అక్కడ ఉదయం 10 నుంచి 12.30 గంటల వరకు జరగనున్న జన్మభూమి-మావూరు గ్రామసభలో సీఎం పాల్గొంటారు. ★ మధ్యాహ్నం 1.20 గంటలకు ధర్మసాగరం గ్రామం నుంచి బయలుదేరి విజయనగరం జిల్లా బొబ్బిలికి హెలికాప్టర్‌లో వెళ్లనున్నారు. తిరిగి సాయంత్రం 5.20 గంటలకు విశాఖ విమానాశ్రయానికి వస్తారు. ★ 5.40 గంటలకు బయలుదేరి విజయవాడకు తిరుగుప్రయాణం కానున్నారు. ★ నగరంలో స్మార్ట్ విశాఖ పనులతో సహా వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు యంత్రాంగం ఏర్పాటు చేసినప్పటికీ జన్మభూమి కార్యక్రమాలు మినహా ఇంకేమీ నిర్వహించవద్దని సీఎంవో సూచించడంతో యంత్రాంగం చేసిన ఏర్పాట్లను ఉపసంహరించుకుంది.

17న మళ్లీ సీఎం రాక

ముఖ్యమంత్రి చంద్రబాబు ఈనెల 17న మళ్లీ విశాఖకు వచ్చే అవకాశం ఉంది. ఆరోజు నుంచి నగరంలో ప్రారంభం కానున్న మహిళా పారిశ్రామికవేత్తల సదస్సు ప్రారంభ కార్యక్రమంలో సీఎం పాల్గొననున్నారు. కేవలం ఈ ఒక్క కార్యక్రమంలోనే పాల్గొని తిరుగుప్రయాణం అయ్యే అవకాశం ఉంది.

సీలేరులో విదేశీయుల సందడి



సీలేరు, న్యూస్‌టుడే: సీలేరు పరిసర ప్రాంతాల్లో విదేశీయులు సందడి చేశారు. జర్మనీ దేశానికి చెందిన 18 మంది గురువారం ఈ ప్రాంతంలో పర్యటించారు. స్థానిక బాలుర వసతి గృహానికి వెళ్లి గిరిజన విద్యార్థులతో ఆడిపాడి బహుమతులు అందజేశారు. సీలేరు జలాశయం, జలవిద్యుత్తు కేంద్రాన్ని సందర్శించారు. కూర్మనూరు, అల్లూరికోట ప్రాంతాలను సందర్శించి గిరిజనులతో మమేకమయ్యారు. గుమ్మా బ్లాక్ పరిధిలోని బొండా జాతి గిరిజనులతో నృత్యం చేశారు. అనంతరం సీలేరు చేరుకుని జలాశయంలో బోటుషికారులో పాల్గొన్నారు.

బొండాజాతి గిరిజనులతో విదేశీయులు

గిరి గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక



కొండిబ గ్రామసభలో ప్రతిజ్ఞ చేస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ లాలం భవాని, ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మన్యం వ్యాప్తంగా గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించి నిధులు మంజూరు చేస్తోందని జిల్లా పరిషత్తు ఛైర్‌పర్సన్ లాలం భవాని చెప్పారు. అనంతగిరి మండలం కొండిబ పంచాయతీ కేంద్రంలో గురువారం జన్మభూమి మాఊరు గ్రామసభకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావుతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తహసీల్దార్ జయప్రకాష్ అధ్యక్షతన జరిగిన సభలో ప్రజాప్రతినిధులు, అధికారులతో జడ్పీ ఛైర్‌పర్సన్ భవాని జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు.

అనంతరం ఎమ్మెల్యే కిడారి గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొండిబా పంచాయతీ సాడా గ్రామానికి జడ్పీ నిధులతో రహదారి నిర్మాణం చేపడతామని జడ్పీ ఛైర్‌పర్సన్ భవాని హామీ ఇచ్చారు. స్థానిక మహిళలు, ప్రజాప్రతినిధులతో కలిసి థింసా నృత్యం చేశారు. జడ్పీ ఉపాధ్యక్షుడు కొట్యాడ అప్పారావు, ఎంపీపీ పైడితల్లి, తెదేపా నాయకులు బూర్జ లక్ష్మి, జోగులు, బుజ్జిబాబు, జన్ని అప్పారావు, ఆనంద్, దొన్ను, అధికారులు పాల్గొన్నారు.

జాతీయరహదారిపై కారు దగ్ధం

కశింకోట, న్యూస్‌టుడే: జాతీయ రహదారి నూతనగుంటపాలెం వద్ద గురువారం సాయంత్రం కారు దగ్ధమైంది. రాంబిల్లి నుంచి రాజు అనే వ్యక్తి తాళ్లపాలెం కారులో వస్తూ కూడలి వద్ద ఆపి పనిమీద కారుదిగి వెళ్లాడు. ఇంతలో కారు ఇంజిన్ నుంచి మంటలు వ్యాపించాయి. దీంతో జాతీయ రహదారి నిర్వహణ పోలీసులు వాహనంతో అక్కడకు చేరుకొని స్థానికుల సాయంతో మంటలను అదుపుచేశారు. కారులో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అగ్నిమాపక శకటం అక్కడకు చేరుకునేటప్పటికే మంటలు అదుపులోకి వచ్చాయి.



దగ్ధమైన కారు



States of Matter, Stoichiometry, Thermodynamics, Chemical Equilibrium and Acids - Bases

2 Marks Questions

Q: Calculate Kinetic energy (in SI units) of 4 g of methane at –73°C.

A: $K.E = \frac{3}{2}\ nTR$

$= \frac{3}{2} \times \frac{4}{16} \times (-73 + 273) \times 8.314$

$= 1.5 \times 0.25 \times 200 \times 8.314$

$= 623.6$ J

Q: Calculate Kinetic energy of 5 moles of N_2 at 27°C.

A: $K.E. = \frac{3}{2} nTR = \frac{3}{2} \times 5 \times (27 + 273) \times 8.314$

$= 1.5 \times 5 \times 300 \times 8.314 = 18706.5$ J

Q: Which of the gases diffuses faster among N_2, O_2 and CH_4? Why?

A: At constant P & T, the rate of diffusion of a gas is inversely proportional to its molecular mass. CH_4 diffuses faster as it has least molecular mass (16 g/ mole).

Q: Calculate RMS speed, most probable speed of CO_2 gas at 27°C.

A: $U_{rms} = \sqrt{\frac{3RT}{M}}$

$= \sqrt{\frac{3 \times 8.314 \times (27 + 273)}{\frac{44}{1000}}}$

$= 4.42 \times 10^2$ m/sec

$U_{mp} = 0.8166 \times U_{rms} = 0.8166 \times 4.42 \times 10^2$

$= 3.36 \times 10^2$ m/sec

Q: State Dalton's law of partial pressures.

A: At constant temperature and volume, the total Pressure exerted by the mixture of non reactive gases is equal to sum of partial pressures of component gases (P_1, P_2)

$P_{total} = P_1 + P_2$

Q: What are standard ambient temperature and pressure (S.A.T.P) conditions?

A: 298.15 K temperature & 1 bar Pressure.

Q: Give the ratio of most probable (M.P), Average (AV) and R.M.S speeds of gas molecules.

A: $U_{M.P} : U_{AV} : U_{R.M.S}$

$= \sqrt{\frac{2RT}{M}} : \sqrt{\frac{8RT}{\pi M}} : \sqrt{\frac{3RT}{M}}$

$= 1.000 : 1.128 : 1.224$

Q: What is critical temperature? Give its value for CO_2.

A: The temperature above which any gas can not be liquified by applying any pressure.

T_C of CO_2 = 30.98°C

Q: What is Surface tension? Give its units in SI System.

A: The downward force acting per unit length perpendicular to the line drawn on the surface of liquid. Units : Nm^{-1}

Q: What is coefficient of viscosity? Give its units in SI system.

A: The Force, when velocity gradient $\left(\frac{du}{dz}\right)$ is unity and the area of contact is unit area (A). Units: NS m^{-2}

$F = n.A. \frac{du}{dz}$

Q: What is "Compressibility factor"?

A: The ratio of actual molar volume of gas to molar volume of an ideal gas. For ideal gas

One can expect 3 to 5 VSAQs from these 4 lessons in inter exams and 5 questions in competitive exams. Inorder to cover all the basics, one must go through all Chapter and VSAQs along with solved problems. List out all important formulas at one place and be perfect with logarithams & square root based calculations for excellent score.

ప్రతిభ

What is 'Compressibility factor'?

$Z = 1. \qquad Z = \frac{PV}{nTR}$

Q: What is "Boyle's temperature"?

A: The temperature at which a real gas obeys ideal gas equation over appreciable range of pressure.

Q: Give Vander Waals equation of state.

A: $\left(P + a\frac{n^2}{v^2}\right)(V - nb) = nTR$

a, b = Vander Waals constants

n = no. of moles, P = pressure, V = Volume,

T = absolute temp., R = Universal gas constant

Q: What is "disproportionation reaction"? Give 1 example.

A: The redox reaction in which an element undergoes oxidation as well as reduction.

$2\ H_2O_2 \rightarrow 2\ H_2O + O_2$

Q: State the "Law of multiple proportions".

A: When 2 elements combine to form 2 or more compounds, then the mass of one element that combines with a fixed mass of other element in the ratio of whole number.

eg. CO & CO_2

Q: Give 2 redox reactions related to environment.

A: ★ Use of liquid H_2 as fuel

★ Development of OZONE hole by CFCs.

Q: What do you mean by "Significant figures"?

A: Meaningful digits which are known with certainity. Eg: 4.007 has 4 significant figures.

Q: Calculate the no. of moles present in

a) 540 g. of glucose b) 200 g. of $CaCO_3$

A: (a) $n_{glucose} = \frac{mass}{g.m.mass} = \frac{540}{180} = 3$ moles

(b) $n_{CaCO_3} = \frac{mass}{g.m.mass} = \frac{200}{100} = 2$ moles

Q: The empirical formula (E.F.) of a compound is CH_2O. Its molecular weight is 90. Calculate the molecular formula of the compound.

A: E.F. = CH_2O

E.F.Wt. = 12 + 2(1) + 16 = 30

$n = \frac{M.F.Wt.}{E.F.Wt.} = \frac{90}{30} = 3$

M.F. = $(E.F.)_n = (CH_2O)_3 = C_3H_6O_3$

Q: Assign oxidation number of underlined elements

a) $\underline{Cr}_2O_7^{-2}$ b) $Ca\underline{O_2}$ C) $\underline{O}F_2$ d) $K_2\underline{Mn}O_4$

A: a) $\underline{Cr}_2O_7^{-2}$

2x + 7 (–2) = –2

∴ x = 6

b) $Ca\underline{O_2}$

+ 2 + 2x = 0

∴ x = –1

(c) $\underline{O}F_2$

x + 2 (–1) = 0

x = +2

d) $K_2\underline{Mn}O_4$

2 (+1) + x

+ 4 (–2) = 0

∴ x = +6

Q: Calculate normality of H_2SO_4 solution if 50 ml of it completely neutralises 250 ml of 0.1 N $Ba(OH)_2$ solutions.

A: $V_1N_1 = V_2\ N_2$

$N_1 = \frac{V_2\ N_2}{V_1} = \frac{250 \times 0.1}{50}$

= 0.5 N



Q: Calculate the volume of 0.1 M $KMnO_4$ required to react with 100 ml of 0.1 M $H_2C_2O_4.2H_2O$ solution in presence of H_2SO_4?

A: 2 Moles of $KMnO_4$

= 5 Moles of $H_2C_2O_4.2H_2O$

$\frac{V_1M_1}{n_1} = \frac{V_2M_2}{n_2}$

$V_1 = \frac{V_2M_2n_1}{n_2M_1} = \frac{100 \times 0.1 \times 2}{5 \times 0.1} = 40$ ml

Q: What is the sign conversion of a) work done on the system and b) work done by the system?

A: a) work done on the system = +Ve

b) work done by the system = –Ve

Q: What are "intensive" and "extensive" properties?

A: **Intensive property:** The property of a system which depends upon the total amount of the material. eg: Mass, Volume

Extensive property: The property of a system which doesn't depend upon the total amount of material. eg: Density, Viscosity

Q: The equilibrium constant for a reaction is 10. (T = 300 K). What will be the value of Δ G°?

A: Δ G° = –2.303 RTlog K_c

= –2.303 × 8.314 × 300 × log 10

= –2.303 × 8.314 × 300 × 1 = –5.744 K.J

Q: State 3rd law of thermodynamics.

A: The entropy of a pure and perfect crystal is zero at absolute zero temperature.

$\lim_{T \to 0} S = 0$

Q: Define "Enthalpy".

A: The total heat content of a system at constant pressure & temperature.

Q: Define "Entropy", "Standard molar entropy".

A: **Entropy:** The degree of disorderness of molecules of the system.

Standard molar entropy: The entropy of 1 mole of a substance at 1 atm pressure & 25°C.

Q: What is "Gibbs energy"?

A: The amount of energy available from a system which can be converted to useful work at constant Pressure & Temperature.

Q: Enthalpies of formation of CO, CO_2, N_2O and N_2O_4 are –110, –393, 81 and 9.7 K.J mol^{-1} respectively. Find the value of Δ_rH for the reaction $N_2O_4 + 3CO \rightarrow N_2O + 3\ CO_2$.

A: $\Delta_rH = H_{products} - H_{reactants}$

$= [3\ H_{CO_2} + H_{N_2O}] - [H_{N_2O_4} + 3H_{CO}]$

= [3 × (–393) + 81] – [9.7 + 3(–110)]

= –778 K.J

Q: What is "homogeneous equilibrium"?

A: The equilibrium in which all the reactants and the products are present in same phase

$N_2\ (g) + 3\ H_2\ (g) \rightleftharpoons 2\ NH_3\ (g)$



Writer:
ANS Sankara Rao
Subject Expert

Q: What is "heterogeneous equilibrium"?

A: The equilibrium in which reactants & products are present in different phase.

$CaCO_3\ (s) \rightleftharpoons CaO\ (s) + CO_2\ (g)$

Q: What is meant by "dynamic equilibrium"?

A: The reversible reaction in which the rate of forward reaction is equal to the rate of backward reaction and both are taking place even at equilibrium state.

Q: Calculate pH of 0.1825% HC*l* aqueous solution.

A: $[H^+] = N = \frac{0.1825}{36.5} \times \frac{1000}{100} = 5 \times 10^{-2}$

pH = –log [H^+]

pH = –log [5×10^{-2}] = –[log 5 + log 10^{-2}]

= –[0.6990 – 2] = 1.3010

Q: Calculate pH of 10^{-8} M NaOH.

A: $[OH^-] = [OH^-]_{NaOH} + [OH^-]_{H_2O}$

$= 10^{-8} + 10^{-7} = 10^{-7}\ (10^{-1} + 1)$

$= 1.1 \times 10^{-7}$

pOH = –log[OH^-]= –log[1.1×10^{-7}] = 6.96

∴ pH = 14 – pOH= 14 – 6.96 = 7.04

Q: Calculate pH of 0.05 M $Ba(OH)_2$ solution.

A: [OH^-] = N = 2 × 0.05 = 0.1 = 10^{-1}

pOH = –log[OH^-] = –log[10^{-1}] = –(–1) = 1

pH = 14 – pOH = 14 – 1 = 13

Q: Define pH.

A: Negative logarithm of H^+ ion concentration pH = –log [H^+]

Q: What is "Solubility Product"?

A: The product of concentration of Cations & Anions present in saturated salt solution.

Units: $(moles/lit)^n$

Q: 50 ml of NH_4OH & 25 ml of 2M NH_4Cl were mixed to make a buffer. What is its pH if its Pk_b is 4.8

A: $pOH = pk_b + \log \frac{M_sV_s}{M_bV_b}$

$= 4.8 + \log \frac{2 \times 25}{0.1 \times 50} = 4.8 + 1 = 5.8$

∴ pH = 14 – pOH

= 14 – 5.8 = 8.2

Q: All the bronsted bases are Lewis bases. Explain.

A: Bronsted base is proton acceptor.

$NH_3 + H^+ \rightarrow NH_4^+$. Lewis base is electron pair donor. Where NH_3 can accept a proton (H^+) and donates lone pair of electrons to H^+ ion. So NH_3 is Bronsted base as well as Lewis base.

Q: Classify the following solutions of salts into acidic and basic $AlCl_3$, Na_2CO_3, $CuSO_4$, CH_3COONa.

A: **Acidic:** $CuSO_4$ & $AlCl_3$

Basic: CH_3COONa & Na_2CO_3

Q: What are 'London Forces'?

A: Forces of attraction between 2 temporary dipoles. Eg: n-pentane.

Send your feedback to...
pratibhadesk@eenadu.net

BANK EXAMS
REASONING

ప్రతిభ

In the last few years reasoning section has seen major changes. The difficulty level in reasoning section has tremendously increased, and it has been increasing year on year by introducing new models. Earlier this section used to be considered as the scoring area where in students could easily score around 20 questions from these topics which were regular feature in the paper. (Coded inequalities (5), Coding decoding (5), Input and output (5), Syllogisms (5)).

'yap lap map' would mean...?

After the introduction of prelims and mains, the regular models in the above said scoring topics were shifted to prelims. Very few questions, that too new and different questions from these topics were given in the mains. Thus making it very difficult for the students to score in this reasoning section. Today, let us discuss about the latest changes in the reasoning section.

CODED INEQUALITIES

(Old Pattern):

Model-I:

Some statements given followed by two or three conclusions. For example:

1. Statement: E > A = B ≥ C ≤ H > N

Conclusions: I. E > N II. C < E

Solution:

As two opposite symbols are there between E and N, no relation can be established between E and N. So, I does not follow. From the statements as E > C is true, obviously C < E also follows. So, only conclusion II follows.

Model-II:

In this model, the meanings for the symbols will be given. First we should convert the symbols according to their meanings and then start solving the questions.

For example:

A@B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A # B means 'A is neither greater nor smaller than B'

A $ B means 'A is not smaller than B'

A © B means 'A is neither smaller nor equal to B'

1. Statements: E$V, K#V, K©P, W@P, W#X

Conclusions: (i) X ★ V (ii) W # K

Solution:

Here @ stands for ≤, ★ stands for <, # stands for =, $ stands for ≥, © stands for >.

Statements: E ≥ V, K = V, K > P, W ≤ P, W = X.

Conclusions: (i) X < V (ii) W = K

By combining the above statements, we get

E ≥ V = K > P ≥ W = X

From this as V > X follows ⇒ X < V also follows

As K > W follows W = K does not follow.

New Pattern

Now let us discuss in detail about the new patterns in this topic. The major differences between the old pattern and new pattern is that in the old pattern we used to have a set of 5 questions but where as in the new pattern each question is of a different type and that to at the most only 2 or 3 questions used to be given.

For example:

1. Which of the following elements replace the question marks in that order in the given expressions to make the expressions A ≤ B and B > C definitely true?

? ≤ ? = ? < ? ≥ ? ≥ ?

1) D, A, C, E, B, F 2) F, B, E, C, A, D
3) C, D, E, B, F, A 4) D, C, B, E, A, F
5) D, C, E, F, B, A

Solution:

For these type of questions students should always go through each choice, making it time consuming.



Writer:
G.Shashi Kumar
Subject Expert

From Choice (1) A ≤ B is false as there are two opposite symbols between A and B it cannot be the answer.

Choice (2) if false, as two opposite symbols are there, no relation can be established.

Choice (3), C ≤ D = E < B ≥ F ≥ A, from this A ≤ B as well as B > C both follow.

Ans: Choice (3)

2. Which of the following symbols replace the question marks in that order in the given expressions to make expressions K < V and Z ≥ S definitely true?

U ? W ? S ? K ? Z ? V

1) >, ≥, =, <, ≤ 2) ≤, <, =, ≥, <
3) ≥, >, =, ≤, < 4) <, ≤, =, ≥, <
5) =, ≤, <, ≥, >

Solution:

From Choice (1), K < V is true but Z ≥ S is false.

From Choice (2) no relation can be established between K and V

From Choice (3), both the conclusions K < V and Z ≥ S are true.

Ans: Choice (3)

3. Which of the following set of symbols should replace the question marks in that order in the given expression in order to make expressions X > S and A ≤ X are definitely false?

"T ≥ S ? V ≥ X; S = L ≤ D ? A"

1) >, = 2) ≥, > 3) <, ≥
4) ≥, = 5) None

Solution:

From Choice (1), we have

T ≥ S > V ≥ X, S = L ≤ D = A

Combining the two statements

X ≤ V < S = L ≤ D = A

From this both the conclusions X > S and A ≤ X are definitely false.

Ans: Choice (1)

Set - 1

This model is a combination of model-II of the old pattern and model-I of new pattern.

For example:

A @ B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A $ B means 'A is neither smaller than nor equal to B'

A % B means 'A is not smaller than B'

A # B means 'A is neither greater than nor smaller than B'

1. Which symbol should come in place of question mark (?) in the given expression so as to make the conclusion D ★ O definitely true?

N $ O % M ? P % D ★ Q

1) # 2) % 3) $ 4) ★ 5) @

Solution:

In this @ means ≤, ★ means <, $ means >, % means ≥ and # means =



First one should convert the statements according to the information given,

N ≥ O ≥ M ? P ≥ D < Q

D ★ O means D < O, in order to make D < O true the symbol that has to be replaced is $.

Ans: Choice (3)

2. In which of the following statements both the conclusions A $ D and F @ B definitely false?

1) B % M # F ★ A $ Q # D
2) D $ F # A $ L # K % B
3) M $ F @ D @ B # K ★ A
4) D % Q $ F # A @ B @ T
5) None of these

Solution:

The conclusions A > D and F ≤ B should be definitely false.

From (1), we have A > D is true. So (1) cannot be the answer.

From (2), we have A < D and F > B, hence the conclusions A > D and F ≤ B definitely false.

Ans: Choice (2)

CODING & DECODING

(Old Pattern):

In this topic one can witness huge variation from one exam to the next examination. Some surprise element is being introduced every time, let us have a glance through these changes.

Earlier this model used to be a regular feature in the bank exams where the students can rely upon this model for five marks.

For example:

According to a certain code,

	Sentences	Codes
1	focus on your goal	lap tap cap gap
2	successful people have goal	sap pap lap zap
3	people depends on happiness	gap sap yap map
4	your happiness have memories	pap nap tap yap

1. 'Focus have memories' would be written as

1) sap pap tap 2) cap lap yap
3) pap map cap 4) map zap nap
5) pap nap cap

Solution:

Comparing (1) & (2), the code for 'goal' is 'lap'. From (1) & (3), the code for 'on' is 'gap'. From (1) & (4) the code for 'your' is 'tap'. From (1) the code for 'focus' is 'cap'.

Similarly, we can find the codes for the other words. The codes for the remaining words is as follows: people-sap, have-pap, successful-zap, happiness-yap, depends-map, memories-nap.

The code for 'Focus have memories' is 'cap pap nap'.

Ans: Choice (5)

2. 'yap lap map' would mean

1) happiness on goal
2) people goal happiness
3) successful depends focus
4) goal depends happiness
5) None of these

Solution:

'yap lap map' is the code for 'happiness goal depends'.

Ans: Choice (4)

Condition based:

This model is frequently given in clerical examinations.

In this some elements will be given in row-I, and their corresponding codes in row-II.

Below this table some conditions will be given followed by questions.

Study the following information carefully and answer the questions given below it.

Digits in the numbers are to be coded as follows:

Digit	4	7	1	8	2	6	0	9	3	5
Code	W	R	Q	M	D	U	K	E	Z	I

Following conditions are to be observed:

(i) If the first digit is even and the last digit is odd-prime, they are to be coded as # and © respectively.

(ii) If the first digit is odd and the last digit is zero, then they are coded as & and @.

(iii) If '0' is preceeded by even and followed by prime then '0' is coded as ★ and the codes of first and last digits in the number will interchange.

(iv) If '0' is preceeded by odd (non-prime) and followed by even (non-prime) then '0' is coded as '$' and the codes of first and last digits in the number will interchange.

Note:

★ 0 (Zero) is not considered as either even or odd.

★ If no condition is being followed then the codes for the digits are according to the given table.

1. 20375826

1) #KZRIMD© 2) U★ZRIMDD
3) UKZRIMDD 4) D★ZRIMDU 5) None

Solution:

This satisfies condition (iii), hence the code for 20375826 is U★ZRIMDD.

Ans: Choice (2)

2. 35724910

1) ZIRDWEQ& 2) @IRDWEQ&
3) &IRDWEQ@ 4) &IRDWEQK 5) None

Solution:

This satisfies condition (ii), hence the code for 35724910 is &IRDWEQ@.

Ans: Choice (3)

(To be continued...)

పదునెక్కుతున్న పోరాటాలు

ఉత్సాహంగా సాగుతున్న 'స్ప్రైట్ ఈసీసీ కప్-2017' క్రికెట్ పోటీలు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: పోరాటాలు పదునెక్కుతున్నాయి. చివరి బరిలో నిలిచేందుకు ఎవరికి వారే ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారు. ఇటు బంతితో.. అటు బ్యాట్‌తోనే కాదు.. మైదానంలో చురుగ్గా కదులుతూ ప్రత్యర్థి పరుగుల వాన సృష్టించకుండా ఫీల్డర్లు సైతం చెమటోడ్చుతున్నారు. నారాయణ విద్యాసంస్థలు ఆధ్వర్యంలో జరుగుతోన్న 'స్ప్రైట్ ఈసీసీ కప్-2017' పోటీలు చివరి దశలో మరింత వేడిని పుట్టిస్తున్నాయి.

భీమిలి జీవీఎంసీ మిని గ్రౌండ్‌లో

జయహో 'చైతన్య'



చైతన్య ఇంజినీరింగ్ కళాశాల జట్టు 25 పరుగుల తేడాతో రఘు డిగ్రీ కళాశాల జట్టుపై గెలుపొందింది. తొలుత చైతన్య జట్టు 10 ఓవర్లలో 4 వికెట్లకు 93 పరుగులు చేసింది. పి.శరన్‌తేజ 50 పరుగులు చేశాడు. తర్వాత రఘు జట్టు 10 ఓవర్లలో 6 వికెట్లకు 68 పరుగులే చేసి ఓటమి పాలైంది.

'వాకోవర్'తో సాయిగణపతి విజయం

మరో మ్యాచ్‌లో సాయిగణపతి ఇంజినీరింగ్ జట్టుకు వాకోవర్ విజయం లభించింది. ప్రత్యర్థి జట్టు సుజన కాలేజ్ ఆఫ్ ఫార్మశీ జట్టు గైర్హాజరైంది.



05-01-2018 శుక్రవారం మ్యాచ్‌లు

కైలాసగిరి జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్, విశాఖపట్నం

ఉదయం 8.30 గంటలకు: ప్రిజమ్ డిగ్రీ & పీజీ కాలేజి Vs గాయత్రి విద్యాపరిషద్ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్, మధురవాడ

ఉదయం 10.30 గంటలకు: సాయిగణపతి ఇంజినీరింగ్ కాలేజి, గిడిజాల Vs చైతన్య ఇంజినీరింగ్ కాలేజి, కొమ్మాది

మధ్యాహ్నం 12.30 గంటలకు: విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజి, దువ్వాడ Vs టి.ఎస్.ఆర్. & టి.బి.కె. డిగ్రీ కాలేజి, శ్రీనగర్, గాజువాక

06-01-2018 శనివారం మ్యాచ్‌లు

కైలాసగిరి జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్, విశాఖపట్నం

ఉదయం 8.30 గంటలకు: ప్రిజమ్ డిగ్రీ & పీజీ కాలేజి (or) గాయత్రి విద్యాపరిషద్ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్, మధురవాడ Vs సాయిగణపతి ఇంజినీరింగ్ కాలేజి, గిడిజాల Vs చైతన్య ఇంజినీరింగ్ కాలేజి, కొమ్మాది

ఉదయం 10.30 గంటలకు: విశాఖ టెక్నికల్ క్యాంపస్, నరవ Vs విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజి, దువ్వాడ (or) టి.ఎస్.ఆర్. & టి.బి.కె. డిగ్రీ కాలేజి, శ్రీనగర్, గాజువాక

క్రీడాకారులకు గమనిక..: క్రీడాకారులు పదోతరగతి ఒరిజినల్ మార్కుల మెమో, కళాశాల గుర్తింపు కార్డు, స్టడీ సర్టిఫికెట్‌లను తప్పనిసరిగా తీసుకురావాలి. క్రీడాకారులంతా నిర్ణీత సమయానికి ఓ గంట ముందే మైదానం వద్దకు చేరుకుని అక్కడ టోర్నీ నిర్వాహకులకు రిపోర్టు చేయాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాట్స్‌మన్, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్‌ప్యాడ్స్, అండర్ గార్డ్స్, హేండ్ గ్లౌజ్స్, వైట్ డ్రెస్, వైట్ షూ తప్పక ధరించాలి.

డాల్ఫిన్ స్పోర్ట్స్ గ్రౌండ్ నియర్ ఐఎన్ఎస్ శాతవాహన



ఉత్కంఠ పోరులో టి.ఎస్.ఆర్.టి.బి.కె. జట్టు గెలుపు

టి.ఎస్.ఆర్.అండ్ టి.బి.కె. డిగ్రీ జట్టు ఒక పరుగు తేడాతో అనిట్స్ కళాశాల జట్టుపై గెలుపొందింది. తొలుత టి.ఎస్.ఆర్ అండ్ టి.బి.కె. జట్టు 10 ఓవర్లలో 4 వికెట్లకు 81 పరుగులు చేసింది. అనంతరం అనిట్స్ కళాశాల జట్టు 10 ఓవర్లలో 8 వికెట్లకు 80 పరుగులు చేసి లక్ష్యం ముంగిట బోల్తా పడింది. సందీప్ 5 వికెట్లు తీశాడు.

విశాఖ టెక్నికల్ క్యాంపస్ జట్టు అలవోక విజయం

విశాఖ టెక్నికల్ క్యాంపస్ జట్టు 7 వికెట్ల తేడాతో వెల్ఫేర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ జట్టుపై విజయం సాధించింది. తొలుత వెల్ఫేర్ జట్టు 10 ఓవర్లలో 5 వికెట్లకు 79 పరుగులు చేసింది. అనంతరం విశాఖ టెక్నికల్ క్యాంపస్ జట్టు 9.1 ఓవర్లలో 3 వికెట్లకు 80 పరుగులు చేసి విజయాన్నందుకుంది.



క్రీడాకారులకు అందుబాటులో వైద్య సేవలు

విశాఖ క్రీడలు: క్రీడాకారులు గాయాల బారిన పడినా, అనారోగ్యానికి గురైనా వారికి తక్షణమే వైద్యసేవలు అందించేందుకు 'ఈనాడు' వైద్యులను, అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచింది. భీమిలి మైదానం వద్ద టి.సుబ్బరామిరెడ్డి సేవా పీఠం అంబులెన్స్‌ను, కైలాసగిరి పోలీసు పరేడ్ గ్రౌండ్ వద్ద కళాఆసుపత్రి అంబులెన్స్, శాతవాహన డాల్ఫిన్ స్పోర్ట్స్ కాంప్లెక్సు గ్రౌండ్ వద్ద డాక్టర్ కూటికుప్పల సూర్యారావు ఆసుపత్రి అంబులెన్స్‌లు, వైద్యసేవలు అందించారు.

కైలాసగిరి జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో..

విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జట్టు ఘనవిజయం

విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జట్టు 8 పరుగుల తేడాతో డాక్టర్ వి.ఎస్.కృష్ణా డిగ్రీ జట్టుపై ఘనవిజయం సాధించింది. తొలుత విజ్ఞాన్ జట్టు 10 ఓవర్లలో 3 వికెట్లకు 92 పరుగులు చేసింది. వై.రాకేష్ 41 పరుగులతో రాణించాడు. అనంతరం డాక్టర్ వి.ఎస్.కృష్ణా డిగ్రీ జట్టు 10 ఓవర్లలో 9 వికెట్లకు 84 పరుగులే చేసి ఓటమి పాలైంది.



గాయత్రి విద్యాపరిషత్ జట్టు గెలుపు



గాయత్రి విద్యాపరిషత్ ఇంజినీరింగ్ జట్టు 46 పరుగుల తేడాతో వైజాగ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జట్టుపై గెలుపొందింది. తొలుత గాయత్రి జట్టు 10 ఓవర్లలో 6 వికెట్లకు 101 పరుగులు చేసింది. తర్వాత విజ్ఞాన్ జట్టు 9.5 ఓవర్లలో 55 పరుగులకే కుప్పకూలింది.

ప్రిజమ్ జట్టు భారీ విజయం



ప్రిజమ్ డిగ్రీ, పీజీ కళాశాల జట్టు 61 పరుగుల తేడాతో విశ్వనాథ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ జట్టుపై భారీ విజయం నమోదుచేసింది. తొలుత ప్రిజమ్ జట్టు 10 ఓవర్లలో 3 వికెట్లకు 109 పరుగులు చేసింది. సోమేష్‌కుమార్ 69 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అనంతరం విశ్వనాథ జట్టు 8.3 ఓవర్లలో 48 పరుగులకే అంతా అవుటయ్యారు.

గంజాయి స్మగ్లర్ బాబ్జిపై పీడీ చట్టం

ఈనాడు డిజిటల్ విశాఖపట్నం: గంజాయి స్మగ్లర్ ఊడి బాబ్జిపై పీడీ చట్టం నమోదు చేశారు. మన్యం నుంచి ఇతర రాష్ట్రాలకు గంజాయి తరలించడంలో బాబ్జి సిద్ధహస్తుడు. రోలుగుంట మండలం రత్నంపేట గ్రామానికి చెందిన బాబ్జీ గంజాయి రవాణాలో ఆరితేరిన తరువాత అనకాపల్లికి వచ్చి స్థిరపడ్డారు. రూ.కోట్ల విలువైన ఆస్తులను కూడబెట్టాడు. రెండు నెలల క్రితం గంజాయి రవాణాలో పోలీసులకు బాబ్జీ చిక్కాడు. గంజాయి స్మగ్లింగ్‌తోనే ఆస్తులు కూడబెట్టాడని విచారణలో తెలడంతో ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు అతని ఆస్తులను జప్తుచేశారు. తాజాగా జిల్లా మేజిస్ట్రేట్, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ సూచనలతో బాబ్జీపై పీడీ యాక్ట్ నమోదు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్ ఉత్తర్వులు జారీచేశారు.

ఏయూలో జీఎస్టీపై కోర్సు

విశాఖపట్నం: ఆంధ్ర విశ్వవిద్యాలయం కామర్స్, మేనేజ్‌మెంట్ విభాగం గూడ్స్ అండ్ సర్వీసు ట్యాక్స్ (జీఎస్టీ)పై నెలరోజుల సర్టిఫికెట్ కోర్సు నిర్వహించనుందని విభాగాధిపతి ఆచార్య జి.సత్యనారాయణ తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం ఆరు నుంచి 7 గంటల వరకు తరగతులు జరుగుతాయన్నారు. కోర్సు చేయాలన్న ఆసక్తి ఉన్న వారు ఈనెల 10వ తేదీ సాయంత్రంలోగా దరఖాస్తు చేయాలని ఆచార్య సత్యనారాయణ తెలిపారు.

యువతులపై అసభ్యకర ప్రవర్తన

ఎనిమిది మంది అరెస్టు

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక కొత్తూరు శివారులోని ఒక ఆసుపత్రిలో పనిచేస్తున్న ఇద్దరి యువతుల పట్ల గత నెల 31 తేదీన అసభ్యకరంగా ప్రవర్తించిన ఎనిమిది మంది యువకులును గురువారం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఆ రోజు రాత్రి తమ స్నేహితుడు మెట్లపై పడిపోయాడని చికిత్స చేయాలని యువకులు ఆసుపత్రికి వెళ్లి అక్కడి నర్సులను కోరారన్నారు. డాక్టర్ రావాలని అప్పటివరకు ఆగాలని వారు చెప్పారు. దీనికి ఆగ్రహించిన యువకులు వారిపై నానా దర్భషలాడారు. ఒక యువతి చేయి పట్టుకుని ఈ సంఘటపై వారు పోలీసులకు ఫిర్యాదుచేశారు. దీంతో పట్టణానికి చెందిన జొన్నాబత్తుల రామకృష్ణ, పుల్లేటి వెంకటేష్, డిశెట్టి మాధవరావు తదితర 8మందిని అరెస్టు చేసిన్నట్లు ఎస్సై మల్లేశ్వరరావు తెలిపారు

వేర్వేరు ప్రమాదాల్లో నలుగురి మృతి

నగరం, జిల్లాలోని పలుచోట్ల గురువారం జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు మృతిచెందారు.

ణవందేళ్ల బంధం.. 25 రోజుల్లో ఆవిరై..

విశాఖపట్నం, న్యూస్‌టుడే: పెళ్లైన 25 రోజులకే నవ వరుడి మరణంతో ఓ వధూవరుల ఇంట తీవ్ర విషాదం మిగిలింది. బంధువుల అమ్మాయిని ఇష్టపడ్డాడు. ఇంట్లో వాళ్లని ఒప్పించాడు. గతేడాది డిసెంబర్ 7న ప్రేమ వివాహం చేసుకున్నాడు. నెల రోజులు కూడా తిరగకుండానే ఆ నవ వరుడికి నూరేళ్లు నిండిపోయాయి. ఈ హృదయ విదారక ఘటనతో అక్కిరెడ్డిపాలెంలో విషాదఛాయలు అలుముకున్నాయి. స్థానికులు, గాజువాక పోలీసుల వివరాల ప్రకారం.. అక్కిరెడ్డిపాలెంకు చెందిన కాండూరి ప్రసన్నకుమార్ (22) గాజువాకలోని ప్రైవేటు ఆటో కన్సల్టెన్సీలో మార్కెటింగ్ విభాగంలో పని చేస్తున్నాడు. బుధవారం రాత్రి కడుపులో మంటగా ఉండడంతో షీలానగర్‌లోని కృషి ఆసుపత్రికి బైకుపై బయల్దేరాడు. నాతయ్యపాలెం సమీపంలో వెనుక నుంచి అదే మార్గంలో వస్తున్న రొయ్యలు రవాణా చేసే ట్రాలర్ వాహనం కుమార్‌ని బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో కాలు పూర్తిగా నుజ్జవడంతోపాటు తలకు గాయమైంది. పోలీసులు నగరంలోని కేజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ గురువారం తెల్లవారు జామున కుమార్ మృతి చెందాడు. తన భర్త ప్రమాద వార్త విన్న ఝాన్సీ లక్ష్మి (19) ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. నూరేళ్ల జీవితాన్ని దేవుడు బుగ్గిపాలు చేశాడని విలపించింది. ఈ సంఘటనను చూసి చలించిపోయిన స్థానికులు సైతం కన్నీరు పెట్టుకున్నారు.

ద్విచక్రవాహనం ఢీకొని వృద్ధుడి..

పాయకరావుపేట, న్యూస్‌టుడే: మోటారుబైకు ఢీకొన్న ప్రమాదంలో మండలంలోని నామవరంనకు చెందిన వ్యక్తి బుధవారం రాత్రి దుర్మరణం చెందాడు. గ్రామ కూడలి వద్ద రోడ్డు దాటుతున్న ఇసరపు నారాయణరావు(52)ను నక్కపల్లి నుంచి తుని వైపు మోటారుబైకుపై వస్తున్న హెటిరో ఉద్యోగి గంగిరెడ్డి సుధాకర్ ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో నారాయణరావు తలకు తీవ్రగాయం కావడంతో తుని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ అతడు చనిపోయాడు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మృతి చెందిన నారాయణరావు

చెరకు కట్ట పడి మహిళ..

కొత్తూరు(అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లి మండలంలోని కుంచంగి గ్రామంలో గురువారం ట్రైరుబండిలో చెరకు కట్టలు వేస్తుండగా కట్ట మీదపడి మహిళ మృతి చెందింది. గ్రామస్థులు చెప్పిన వివరాల ప్రకారం.. కుంచంగి గ్రామానికి చెందిన ముమ్మిన నూకరత్నం(41) గురువారం తన పొలం సమీపంలో ట్రైరుబండిపై చెరకు కట్టలు వేస్తోంది. ఈ సమయంలో ఒక కట్ట తనపై పడి తీవ్రంగా గాయపడింది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు 108 వాహనం సంఘటన స్థలానికి చేరుకొని, సిబ్బంది ఆమెను పరిశీలించి మృతిచెందినట్లు నిర్ధారించారు. నూకరత్నంకు భర్త నాగేశ్వరరావు, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని విచారణ చేపట్టారు.

శారదా నదిలో గుర్తుతెలియని వ్యక్తి ...

అనకాపల్లి పట్టణం : తుమ్మపాలలోని శారదా నదిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు కనుగొన్నారు. 45 నుంచి 50 ఏళ్ల వయస్సు ఉండే వ్యక్తి మృతదేహం శారదానదిలో తేలిఉండటంతో వీఆర్ఓ శ్రీనివాసరావు గురువారం ఇచ్చిన ఫిర్యాదుమేరకు అనకాపల్లి పట్టణ పోలీసులు కేసు నమోదుచేశారు. నదిఒడ్డున చెప్పులు ఉండటంతో ఇతను ఆత్మహత్య చేసుకుని ఉంటాడన్న కోణంలో విచారిస్తున్నారు. మృతుడి వివరాలు తెలియరాలేదు. మృతదేహాన్ని ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి శవగదిలో భద్రపరిచారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై వి.అప్పారావు తెలిపారు.

శిక్షణ శిబిరాన్ని వినియోగించుకోవాలి

కొమ్మాది, న్యూస్‌టుడే : విద్యార్థులు చదువుతో పాటు ఇతర అంశాల్లోనూ రాణించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. మధురవాడ గాయత్రి విద్యాపరిషత్ ఇంజినీరింగ్ కళాశాల వేదికగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో సీమెన్స్ సంస్థ విశాఖ, విజయనగరం జిల్లాల్లోని సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ పాఠశాల, కళాశాలల్లో 9వ తరగతి, ఇంటర్ ప్రథమ ఏడాది చదువుతున్న 66 మంది విద్యార్థులను ఎంపిక చేసి ప్రత్యేక వృత్తి విద్యా శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసింది. ఈనెల 11వ తేదీ వరకు జరగనున్న శిక్షణ శిబిరాన్ని గురువారం గాయత్రి విద్యాపరిషత్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.బాలకోటేశ్వరరావు, సీమెన్స్ సంస్థ అసోషియేట్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎ.రవికుమార్, మధురవాడ గురుకుల విద్యాలయం ప్రిన్సిపల్ ఎస్.రూపావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిక్షణను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాల ఈఈఈ విభాగాధిపతి కె.నర్సింగరావు, గురుకులం ఏటీఎల్ ఉపాధ్యాయులు టి.రాంబాబు, ఎన్.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న అతిథులు

నేటి నుంచి డైట్ ఉత్సవ్

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని డైట్ ఇంజినీరింగ్ కళాశాల స్థాపించి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈనెల 5, 6 తేదీల్లో డైట్ ఉత్సవ్‌ను నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ దాడి రత్నాకర్ తెలిపారు. తొలిరోజు కార్యక్రమాన్ని ఏపీ రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్‌పర్సన్ ప్రొఫెసర్ వల్లి కుమారి ప్రారంభిస్తారని పేర్కొన్నారు. రెండో రోజు ముగింపు వేడుకల్లో మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, అనకాపల్లి ఎమ్మెల్యే పీలాగోవింద సత్యనారాయణ పాల్గొంటారన్నారు. ఉత్సవ్‌లో భాగంగా విద్యార్థులకు పలు సాంస్కృతిక, క్రీడా పోటీలు నిర్వహించామన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: పనుల్లో ఆటంకాల నివారణకు గణపతిని ఎలా పూజించాలి? రైతులకు లాభాన్నిచ్చే వ్యవసాయ వాస్తు నియమాలు.. 8-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: లాహిరి లాహిరి లాహిరిలో.. (హరికృష్ణ, భానుప్రియ).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా ఆనపకాయకుర్మా', మీ చేతి వంట 'సోయాకాజూకర్రీ', 'వెజ్ కోకోనట్ పలావు', జస్ట్ ఎ మినిట్ 'చిక్కుడు గింజల ఛాట్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: సైసై సయ్యారే (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: 100% కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00	జబర్దస్త్ రిమిక్స్
01:00	నేను..తను రిపీట్
01:15	ప్రేమిస్తే చుక్కలు చూపిస్తా రిపీట్
01:30	పటాస్ రిపీట్
02:00	అల్లరే అల్లరి రిపీట్
02:30	సరదాగా కాసేపు రిపీట్
03:00	తారక్ మామా అయ్యోరామ
03:30	పటాస్ పంచెస్

సాయంత్రం

04:30	ఎక్స్‌ప్రెస్ రాజా
05:00	జిల్ జిల్ జిగా
06:00	అమృతం రిపీట్
06:30	ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30	తారక్ మామా అయ్యోరామ
08:00	క్రిరాక్ కిడ్స్
09:00	పటాస్
09:30	డీజే
09:45	స్టే..పూలిష్
10:00	ఈ-జంక్షన్ రిపీట్
11:30	ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస – (ఉ.6:00, రా. 11:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
- ★ అమృతం: తృణ ధాన్యాలు (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.01:00, రా.8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా ? (ఉ.9:30)
- ★ హోమియో – మోనోపాజ్ కంటే ముందు నొప్పులు (మ.2:00, రా.7:00)
- ★ సుఖజీవనం (ఉ.10:00)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ.2:30, రా.9:30)
- ★ ఆరోగ్యమస్తు – 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (ఉ.10:30)
- ★ ఆరోగ్యమస్తు – 1. పొడిబారిన కళ్ళు - తీసుకోవలసిన జాగ్రత్తలు, 2. మన శరీరం మీద మద్యం ప్రభావం, 3. అల్లం తీసుకోవడం ఎప్పుడు మంచిది కాదు (మ.3:00, రా.9:00)
- ★ డా. ఈటీవి – అజీర్తి సమస్యలు (ఉ.11:00)
- ★ డా. ఈటీవి – జనరల్ హెల్త్ (ఉ.11:15)
- ★ డా. ఈటీవి – శ్వాసకోశ సమస్యలు (మ.3:30, రా. 7:30)
- ★ డా. ఈటీవి – ఎముక ఆరోగ్యం - కీళ్లవాతం (మ. 3:45, రా. 7:45).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్ , 7-00: సన్‌రైజ్ సినిమా: మోసగాడు, (శోభన్‌బాబు, శ్రీదేవి) 10-00: మార్నింగ్ షో: భలే అబ్బాయిలు (కృష్ణ, కె.ఆర్.విజయ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ధర్మక్షేత్రం (బాలకృష్ణ, దివ్యభారతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ముసుగుదొంగ, (సుమన్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: పెద్దకొడుకు (శోభన్‌బాబు, కాంచన), 10-00: సెకండ్ షో: 47 రోజులు (చిరంజీవి, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలి శెనగల పుదీనా బ్రౌన్ రైస్ & క్యారెట్ కీన్వా మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - మిక్స్డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - మిక్స్డ్ గ్రీన్ ఓట్స్ కబాబ్, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - పంచ్ ఖడ్యా, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - చిల్లీ ఛీజ్ ఫ్రైస్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - రైస్ సేమ్యా చికెన్ బిర్యాని, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - స్వీట్ కార్న్ బంగాళదుంప బేల్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లవర్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఎండురొయ్యల పొట్లకూర, మ.1.45, రా.7.30: పెరటి రుచులు - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - తలకాయ కూర & షికమ్ పూరీ కబాబ్, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - కోకోనట్ ఫింగర్స్, మ.2.45, రా.10.30: కారాలు, పొడులు - వెల్లుల్లి కారం & రాగి తీపి అట్టు పొడి, మ.3.30: మా ఊరి రుచులు - గ్రీన్ చిల్లీ చికెన్ & బ్రెడ్ గులాబ్ జామున్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, చిట్టినగర్, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సంతోషిమాతా ఆలయం, సూర్యాపేట, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 05-01-2018

ఉదయం: 05-30 తిరుప్పావై + గోదాస్తుతి, 06-30 తిరుప్పావై + గోదాస్తుతి + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు - (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 లైవ్ డయల్ యువర్ ఈ.ఓ., 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కళ్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జితబ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ శ్రీ పద్మావతి అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 04-00 శ్రీ లలితా సహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + లైవ్ ఎస్.డి. సేవ తిరుచానూరు, - తిరుచానూరు, 06-00 ఎస్.డి. సేవ - తిరుచానూరు, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం +శ్రీనివాస గద్యం + అలివేలుమంగ నామావళి 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు, భక్తుల అనుభవాలు, 08-30 మల్లికార్జున సుప్రభాతం - శ్రీ చాగంటి, 09-00 ఆలయదర్శనం, 09-30 శివమహాపురాణం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు.

ఉదయం: 06-00 శ్రీలక్ష్మీ సహస్రం 6-30 శ్రీకనకధారస్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రీలలితా సహస్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతిస్వరూపా అయ్యప్ప 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధార స్తోత్రం, 05-30 శ్రీలలితాసహస్రం, 6-00 శ్రీ లక్ష్మీసహస్రం, **రాత్రి:** 7-00 భక్తి విశేషాలు 7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగద్గీత 9-00 త్యాగయ్య (డాక్యుమెంటరీ), 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11.00 గోదామృతం.

ఉదయం: 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్ 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: కొత్తబంగారులోకం, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం, 03-30 కల్యాణ వైభోగం, **సాయంత్రం:** 04-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా , 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 డట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్), 11-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా (రిపీట్).

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం (రిపీట్), 02-30 సినిమా: మల్లన్న, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 సినిమా: సింహా.

ఉదయం: 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 సినిమా: పెళ్లైన కొత్తలో, 11-30 నాగిని, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ 12-30 చక్రవాకం, 01-00 నందిని, 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: శంఖం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: పెళ్లైన కొత్తలో...

ఉదయం: 06-00 ది నేక్డ్ గన్ : ఫ్రం ద ఫైల్స్ ఆఫ్ పోలీస్ స్క్వాడ్, 07-01 ఇన్‌సెప్షన్, 09-42 జాక్ ద జయంట్ స్లేయర్, 11-46 మడగాస్కర్, **మధ్యాహ్నం:** 01-14 బ్యాట్‌మేన్ × సూపర్‌మేన్ : డాన్ ఆఫ్ జస్టిస్, 03-58 ది అకౌంటెంట్, **సాయంత్రం:** 06-11 ట్రాన్స్‌ఫార్మర్స్ : డార్క్ ఆఫ్ ది మూన్, **రాత్రి:** 09-00 స్నూక్స్: ది గ్రేటర్ గుడ్.

నువ్వు సాగులో జాగ్రత్తలు

వర్షాభావ పరిస్థితుల్లో తక్కువ నీటి తడులతో సాగుచేసే పంటలలో నువ్వు పంట ప్రధానమైనది. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో నువ్వులను విత్తుకుని తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో అధిక రాబడి పొందేందుకు ఈ పంట ఉపకరిస్తుంది. కాగా నువ్వులో వచ్చే తెగుళ్లు, వాటి నివారణ పద్ధతులను పశ్చిమగోదావరి జిల్లా వ్యవసాయ అధికారులు వివరించారు.

ఆకుమచ్చ తెగులు: గాలిలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు ఈ తెగులు వ్యాపిస్తుంది. ఆల్టర్నేరియా అనే శిలీంద్రం వల్ల ఆకులు, కాండం, కాయల మీద గోధుమరంగు మచ్చలు కనిపిస్తాయి. ముదురు గోధుమరంగు చిన్న చిన్న వలయాకారపు మచ్చలు ఆకంతా వ్యాపించి ఆకులు ఎండి రాలిపోతాయి. దీని నివారణకు కిలో విత్తనాలకు 2 గ్రాములు కార్బండిజంతో విత్తనశుద్ధి చేసుకుని విత్తుకోవాలి. పంట దశలో ఈ తెగులు కనిపిస్తే 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా ఒక గ్రాము కార్బండిజమ్‌ను లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో 2, 3 సార్లు పిచికారీ చేయాలి.

బూడిద తెగులు: ఈ తెగులు ఎరిసెఫె అనే శిలీంద్రం వల్ల సోకుతుంది. లేత ఆకులపై తెల్లటి బూడిదతో కూడిన మచ్చలు ఏర్పడతాయి. తెగులు ఆశించిన ఆకులు పసుపు వర్ణంలోకి మారి రాలిపోతాయి. నివారణకు లీటరు నీటికి 3 గ్రాములు నీటిలో కరిగే గంధకం పొడి కలిపి ఆకులు తడిచేటట్లు పిచికారీ చేయాలి.

వెర్రి తెగులు: ఈ తెగులు పూత సమయంలో ఆశిస్తుంది. ఇది సోకిన మొక్కల్లో ఆకులు చిన్నవిగా మారి పువ్వులోని భాగాలన్నీ ఆకుల మాదిరిగా రాలిపోయి కాయలు ఏర్పడవు. దీపపు పురుగుల ద్వారా ఒక మొక్క నుంచి ఇంకొక మొక్కకు వ్యాధి వ్యాప్తి చెందుతుంది. నివారణకు తెగులును తట్టుకునే చందన, హిమ రకాలను ఎంపిక చేసుకోవాలి. తెగులు సోకిన మొక్కలను పీకి తగులబెట్టాలి. దీపపు పురుగుల నివారణకు లీటరు నీటికి 2 మి.లీ. డైమిథోయేట్ కలిపి పిచికారీ చేయాలి.

వేరు, కాండంకుళ్లు తెగులు: ఇది సోకిన మొక్కలు పసుపు వర్ణంలోకి మారి కాండం మీద నల్లని చారలు కనిపిస్తాయి. వేర్లు కూడా కుళ్లిపోతాయి. ఈ తెగులును కలుగచేసే శిలీంద్రం భూమిలో, విత్తనాలు, పంట అవశేషాలపై జీవిస్తుంది. నివారణకు పంటమార్పిడి పద్ధతి పాటించాలి. పంట అవశేషాలను కాల్చివేయాలి. కిలో విత్తనాలకు 3 గ్రా. కాప్టాన్, 3 గ్రా. మాంకోజెబ్ కలిపి శుద్ధిచేసి విత్తుకోవాలి. లీటరు నీటికి ఒక గ్రాము కార్బండిజమ్ కలిపి మొక్కల మొదళ్లు తడపాలి.



– న్యూస్‌టుడే, జీలుగుమిల్లి

ఆరుతడి పైర్లలో సూక్ష్మనీటి పద్ధతులు

ప్రస్తుత పరిస్థితుల్లో నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉంది. వ్యవసాయంలో నీటి వినియోగ సామర్థ్యం తక్కువగా ఉంది. వినియోగించే నీటిలో దాదాపు 60-70 శాతం వృథా అవుతోంది. దీనివల్ల సాగునీటి వృథా, భూసారం క్షీణించడం వంటి సమస్యలు వస్తున్నాయి. అధునాతన నీటి పారుదల విధానాలైన బిందు, తుంపర్ల సేద్య పద్ధతుల వల్ల దిగుబడి పెరగడమే గాకుండా, నీటి వినియోగ సామర్థ్యం పెరుగుతుంది.

నీరు ఎక్కువగా లభ్యమయ్యే చోట ఆ నీటిని విచ్చలవిడిగా వాడటం వల్ల సారవంతమైన భూములెన్నో చౌడు భూములుగా మారి పంటల దిగుబడి క్రమేణా తగ్గుతున్నాయి. నేలలు కోతకు గురవుతున్నాయి. ఆశించిన దిగుబడులు సాధించాలంటే నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలి. నీటిని పెట్టిన మొదటి మూడు రోజులలో నేల లోపలి పొరలు నీటితో నిండిపోయి పొరలలో ఉన్న గాలి బయటికి వెళ్ళిపోతుంది. దీనివల్ల నేలలో సామర్థ్యం కంటే ఎక్కువ నీరు నిల్వ ఉంటుంది. మొక్కలకు కావల్సిన పోషకాలు భూమిలో ఉన్నా మొక్కలకు లభ్యం కావు. దీని వల్ల మొక్కల పెరుగుదల ఆగిపోతుంది. కానీ బిందు సేద్య పద్ధతిలో నీటిని ప్లాస్టిక్ గొట్టాలు, ఇతర పరికరాలతో బిందువుల రూపంలో అన్ని మొక్కలకు సమానంగా మొక్క వేరు భాగానికి కావల్సినంత అందించవచ్చు. ఈ విధానం ద్వారా భూమిలో ఎప్పుడు తేమ మాత్రమే ఉండేలా చేయవచ్చు.

- ★ మొక్కజొన్న జళ్ళు వేసేటప్పుడు, పాలు పోసుకునేటప్పుడు, గింజ గట్టిపడే సమయంలో నీరు చాలా అవసరం. వేసవిలో 7-10 రోజులకొకసారి నీటితడి ఇవ్వాలి.
- ★ వేరుశనగలో విత్తిన వెంటనే ఒకతడి, తరువాత 20-25 రోజులకు, ఆ తరువాత పూత, కాత దశలో ప్రతి 10-15 రోజులకు ఒక తడి ఇవ్వాలి.
- ★ పొద్దుతిరుగుడులో ఆశించిన దిగుబడులు సాధించాలంటే మొగ్గతొడిగే దశ, పువ్వు వికసించే దశ, గింజ కట్టే దశలలో నీటితడి అవసరం.
- ★ శనగ పంటలో విత్తిన 20-25 రోజులలో తడి ఇవ్వాలి. శనగ పంట ఎక్కువ నీటిని తట్టుకోదు. అవసరాన్ని బట్టి నీటి తడులు అందించాలి.

అరకులోయ

మన్యంలో ఈనాడు

అరకులోయ పట్టణం: సిరగాం పంచాయతీ సందివలస గ్రామంలో ఎంపీడీవో మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు, లోతేరు పంచాయతీ కార్యాలయంలో తహసీల్దారు అరుణ ఆధ్వర్యంలో మధ్యాహ్నం 2 గంటలకు జన్మభూమి గ్రామసభలు ప్రారంభమవుతాయి.

తోంకోటలో వాలీబాల్ పోటీలు

అనంతగిరి గ్రామీణం: పెదకోట పంచాయతీ తోంకోట గ్రామ దేవత జాతర సందర్భంగా వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు గురువారం చెప్పారు. ఈ నెల 7న పోటీలు ప్రారంభమవుతాయని, శనివారం ఉదయం 9 గంటల్లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. వివరాలకు 94928 21294, 94902 01826, 94931 82614 నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

పద్మాపురం గ్రామసభలో సబ్ కలెక్టరు బాలాజీ

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పాడేరు సబ్‌కలెక్టరు బాలాజీ చెప్పారు. పద్మాపురంలో జన్మభూమి గ్రామసభ గురువారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన బాలాజీ మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో సమస్యల పరిష్కారానికి జన్మభూమి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పథకాలపై ప్రజలకు అవగాహన లేకుంటే సద్వినియోగం కావన్న ఉద్దేశంతో ప్రభుత్వం 35 కుటుంబాలకు ఒక సాధికార మిత్రను ఏర్పాటు చేసిందన్నారు. అధికారులను మాట్లాడకుండా ప్రజలు ప్రశ్నిస్తుండటంతో గ్రామసభ రసాభాసగా మారింది. సర్పంచి మహదేవ్, ఎంపీపీ అరుణకుమారి, ఎంపీడీవో మల్లికార్జునరావు మండల ప్రత్యేకాధికారి ప్రభాకరరావు, ఉప తహసీల్దారు శ్యాంప్రసాదు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

❖ బోయి వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ సర్పంచి, పీసా కమిటీ సంతకాలు చేసిన ప్రతులను సర్పంచి మహదేవ్ ఎంపీడీవోకు అందజేశారు. ❖ బొందుగుడ, శారదాబొందుగు తదితర ప్రాంతాల్లో తాగునీరు, వీధిదీపాల సమస్యలపై పీసా కమిటీ సభ్యులు మహేష్, భగత్‌రాం అధికారులను నిలదీశారు. ❖ పద్మాపురంలో తాగునీటి సమస్య ఉన్నా పరిష్కరించడం లేదని సబ్‌కలెక్టరు దృష్టికి యువకులు తీసుకువచ్చారు. యండపల్లివలసలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు స్తంభాన్ని తొలగించాలని చెప్పినా అధికారులు పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు. ❖ కొండ కాపులకు ఎన్టీఆర్ గృహాలు మంజూరైనా బిల్లులు చెల్లించలేదని మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. కుల ధ్రువీకరణ సమస్యల పరిష్కారానికి ఈ నెలఖారులో గ్రామాల్లో ప్రత్యేక నమోదు, పరిష్కార వేదికలను ఏర్పాటు చేస్తామని సబ్‌కలెక్టర్ బాలాజీ హామీ ఇచ్చారు. ❖ ఎయిడెడ్ పాఠశాలకు చెందిన విద్యార్థులకు ఏకరూపు దుస్తులను సబ్ కలెక్టరు బాలాజీ, ఎంఈవో భారతీరత్నం పంపిణీ చేశారు. ఎనిమిది మందికి రేషన్‌కార్డులు అందజేశారు. ❖ పంట రుణమాఫీలో భాగంగా 20 మంది రైతులకు రూ.50 వేల రుణ మాఫీ బాండ్లను వ్యవసాయ అధికారి సింహాచలం పంపిణీ చేశారు.



పద్మాపురంలో సబ్‌కలెక్టరు బాలాజీతో మాట్లాడుతున్న యువకులు

అరకులోయ: జన్మభూమి గ్రామసభలతో సమస్యలు పరిష్కారమవుతాయని తహసీల్దార్ అరుణ అన్నారు. సుంకరమెట్టలో సర్పంచి గొల్లోరి గౌరమ్మ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. పంచాయతీ పరిధిలో మరుగుదొడ్ల నిర్మాణాలకు సంబంధించిన బిల్లులను కొంతమంది స్వాహా చేశారని, బాధితులకు వెంటనే న్యాయం చేయాలని సీపీఎం ఆధ్వర్యంలో ప్రజలు అధికారులను నిలదీశారు. దీనిపై స్పందించిన తహసీల్దార్ అరుణ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం రైతులకు రుణ ఉపశమన పత్రాలతోపాటు చంద్రన్న బీమా కార్డులను పంపిణీ చేశారు. బోయ వాల్మీకులను ఎస్టీల్లో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ చేసిన తీర్మానాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. వెలుగు ఏపీఎం రాజబాబు, కార్యదర్శి హేమలత, ఆర్ఐ ఈశ్వరరావు, మాజీ ఉప సర్పంచి ప్రసాద్, సీపీఎం నాయకులు కిల్లో సురేంద్ర, చినబాబు పాల్గొన్నారు. చదువు విలువను తెలియజేస్తూ సుంకరమెట్టలో ఎంపీయూపీ పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయులు రంగారావు, నాగరాజు, రాంబాబు, డొంబు పాల్గొన్నారు.

పెదబయలు గ్రామీణం: రూడకోట గ్రామసభలో రహదారులు, రేషన్ కార్డులు, పింఛన్లు, తాగునీటి సమస్యలపై గ్రామస్థులు అధికారులను నిలదీశారు. తహసీల్దారు సుభాకర్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో ప్రత్యేకాధికారి త్రినాథ్, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు రాజారావు, ఎంఈవో సింహాచలం పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: పనసపుట్టు పంచాయతీలో జరిగిన గ్రామసభ రసాభసగా సాగింది. సిమెంటు రోడ్లు, తాగునీటి సదుపాయాలు కల్పిస్తామని గత జన్మభూమిలో హామీలు ఇచ్చిన అధికారులు విఫలమయ్యారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పింఛన్ల మంజూరు కోరుతూ 51 మంది దరఖాస్తు చేస్తే 13 మందికే మంజూరు చేయడమేంటని ప్రశ్నించారు. జన్మభూమి ప్రతిజ్ఞ అనంతరం అర్హులందరికీ మార్చి నెలాఖరులోగా పింఛన్లు మంజూరు చేస్తామని మండల ప్రత్యేక అధికారి నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. 13 మందికి రేషన్ కార్డులు పంపిణీ చేశారు. 29 మందికి పక్కా గృహాలు మంజూరు చేసినట్లు ప్రకటించారు. మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ర్యాలీ నిర్వహించారు. సర్పంచి ములియా, ఎంపీటీసీ సభ్యులు రామచందర్, తెదేపా మండల అధ్యక్షుడు బలరాం, ఎంపీపీ పద్మ, ప్రత్యేక అధికారి నాగేశ్వరరావు, ఎంపీడీవో ప్రభాకరరావు, ఉపాధిహామీ ఏపీవో రాజు, తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందిపుచ్చుకుంటేనే అభివృద్ధి సాధ్యమని అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటర్, ప్రత్యేక అధికారి రాహుల్‌పాండే అన్నారు. కురిడి, రంగిలిసింగి పంచాయతీల్లో జన్మభూమి గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. గిరిజనులకు సిల్వర్‌ఓక్ మొక్కలను పంపిణీ చేసేందుకు అటవీ శాఖ చర్యలు చేపడుతోందన్నారు. మండల ప్రత్యేక అధికారి లచ్చన్న మాట్లాడుతూ.. రేషన్ కార్డులు, పింఛన్లు, చంద్రన్న బీమా, వ్యవసాయ శాఖ ద్వారా యంత్రాలు, రుణామాఫీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరుగుదొడ్ల బిల్లులు సక్రమంగా చెల్లించాలని, కుట్టిలో ఎన్టీఆర్ గృహాలను మంజూరు చేయాలని గ్రామస్థులు డిమాండు చేశారు. కురిడిలో చంద్రన్న బీమా పథకం ముగ్గురికే వర్తించడంతో గ్రామస్థులు రెవెన్యూ అధికారులపై మండిపడ్డారు. తాగునీటి ఇబ్బందులను పరిష్కరించి రక్షిత తాగునీటిని అందించాలని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం అధికారులు గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలకు గ్లాసులు, కంచాలను పంపిణీ చేశారు. సర్పంచులు గెన్ను, అచ్చమ్మ, తహసీల్దార్ బాబు సుందరం, ఇన్‌ఛార్జి ఎంపీడీవో మీనాకుమారి, తెదేపా మండల అధ్యక్షుడు సుబ్బారావు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



సుంకరమెట్టలో అధికారులను నిలదీస్తున్న సీపీఎం నాయకులు



కురిడి సభలో రేషను కార్డులను అందజేస్తున్న రాహుల్‌పాండే



పనసపుట్టులో గ్రామసభను అడ్డుకున్న స్థానికులు

చట్టాల్లో మార్పు అవసరం

అనంతగిరి: అత్యాచార కేసుల్లో నిందితులకు త్వరగా శిక్షలు పడేలా చట్టాల్లో మార్పులు చేయాల్సిన అవసరముందని ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు అభిప్రాయ పడ్డారు. అనంతగిరి మండలంలో గురువారం పర్యటించిన ఎమ్మెల్యే దువ్వాడలో గిరిజన బాలికలో అత్యాచార ఘటన చోటుచేసుకోవడంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జడ్పీ ఉపాధ్యక్షుడు కొట్యాడ అప్పారావు, ఎంపీపీ పైడితల్లి, మహిళ సాధికారిత డైరెక్టర్ బూర్జ లక్ష్మి ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

భవన మరమ్మతుకు నిధులు

అరకులోయ: స్థానిక ఆర్అండ్‌బి కార్యాలయ భవన మరమ్మతుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. శిథిలావస్థకు చేరిన కార్యాలయానికి స్లాబ్ వేసేందుకు రూ.9 లక్షలు మంజూరు చేసింది. ప్రహరీ నిర్మాణానికి రూ.9 లక్షలు కేటాయించడగా.. పనులు పూర్తయ్యాయి. త్వరలోనే భవన మరమ్మతులు చేపట్టనున్నట్లు అధికారులు చెప్పారు.

దుర్గాదేవి విగ్రహం ధ్వంసం

అరకులోయ పట్టణం: అరకులోయ అటవీ శాఖ కార్యాలయానికి వెళ్లే మార్గంలో ఉన్న స్థలంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి విగ్రహాన్ని గురువారం సాయంత్రం గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి ధ్వంసం చేశారు. సమాచారం తెలుసుకున్న స్థానిక మోటారు యూనియన్ నాయకులు, భవాని భక్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు అక్కడకు చేరుకుని ధ్వంసమైన విగ్రహాన్ని పరిశీలించారు. తహసీల్దారు కార్యాలయం పక్కనున్న రెవెన్యూ యూనియన్ స్థలానికి సమీపంలో గతేడాది స్థానికులు దుర్గాదేవి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. కొద్దిరోజుల్లోకే విగ్రహాన్ని కొందరు ధ్వంసం చేయగా.. ఆ తర్వాత స్థానికులు షెడ్డు ఏర్పాటు చేశారు. గత నెలలో ఆ షెడ్డును రెవెన్యూ అధికారులు తొలగించారు. ఈ క్రమంలో గుర్తుతెలియని వ్యక్తులు విగ్రహాన్ని ధ్వంసం చేయడంపై భవాని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం సురక్షితం


అరకులోయ పట్టణం: ప్రభుత్వ ఆసుపత్రిల్లో ప్రసవం తల్లీబిడ్డకు సురక్షితమని సబ్ కలెక్టరు బాలాజీ గర్భిణులకు సూచించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పద్మాపురం అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని గర్భిణులకు గురువారం సామూహిక సీమంతం నిర్వహించారు. ఎంపీపీ అరుణ, మహిళా ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీ, వైద్య సిబ్బంది గర్భిణుల చేతులకు గాజులు వేసి సీమంతం చేశారు. సబ్‌కలెక్టరు బాలాజీ సీమంతం కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా చిరుధాన్యాలు, సంప్రదాయ వంటలను ప్రదర్శించారు. సీడీపీవో ఉమ, మాడగడ పీహెచ్‌సీ వైద్యాధికారిణి హారిక పాల్గొన్నారు.



గర్భిణులకు కానుకలను అందజేస్తున్న సబ్‌కలెక్టరు

ఆటో బోల్తా.. తొమ్మిది మందికి గాయాలు

అరకులోయ: మాడగడ పంచాయతీ హట్టగుడ సమీపంలో గురువారం రాత్రి ఆటో బోల్తా పడి తొమ్మిది మంది గాయపడ్డారు. వీరిలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. సుంకరమెట్ట పంచాయతీ డాబుగుడకు చెందిన వీరంతా బోడిగుడ సమీపంలోని కాఫీ తోటల్లో కాఫీ పండ్ల ఏరే పనులకు వచ్చారు. పని ముగించుకుని సాయంత్రం గ్రామానికి వెళ్తుండగా హట్టగుడ సమీపంలోని మలుపు వద్ద ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. బురిడి సుశీల, రోజా, దేవి, చిన్నీ, సునీల్, సుమ, శశికుమార్, లక్ష్మి, కుమారి గాయపడ్డారు. క్షతగాత్రులను అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకువచ్చారు. సుంకరమెట్ట మాజీ ఉప సర్పంచి ప్రసాద్, గిరిజన సంఘ నాయకులు రామారావు, చినబాబు వారిని పరామర్శించారు.



శశికుమార్

ఎల్ఈడీ దీపాల ఏర్పాటుకు శంకుస్థాపన

అరకులోయ, న్యూస్‌టుడే: ఆంధ్రా ఊటీ అరకులోయలో పర్యటక శాఖ ఆధ్వర్యంలో రూ.50 లక్షల నిధులతో ఎల్ఈడీ దీపాలను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు సంబంధించిన పనులకు సర్పంచి సమర్డి గులాభి గురువారం శంకుస్థాపన చేశారు. అరకులోయ ప్రధాన రహదారిలో రాజధాని కూడలి నుంచి ఏఎస్ఆర్ పబ్లిక్ స్కూలు వరకు నెల రోజుల్లో ఎల్ఈడీ దీపాలు ఏర్పాటు కానున్నాయి. పంచాయతీ కార్యాలయం ఆవరణలో జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో మాజీ సర్పంచి రఘునాథ్, తెదేపా మండల అధ్యక్షుడు బాబూరావు, పర్యటక శాఖ ఏఈఈ రామ్‌ప్రసాద్ పాల్గొన్నారు.



పనులను ప్రారంభిస్తున్న సర్పంచి గులాభి

అరకులోయ

104 సమాచారం

పాడేరు పట్టణం: మినుములూరు పీహెచ్‌సీ పరిధిలో శుక్రవారం ఉదయం కుజ్జెలి పంచాయతీ డి.మోదపుట్టు, ఎ.మోదపుట్టు, ఇసుకల, మధ్యాహ్నం గెడ్డంపుట్టు గ్రామంలో సంచార వైద్య సిబ్బంది వైద్య సేవలు అందిస్తారు. హుకుంపేట పీహెచ్‌సీ పరిధిలో మూలియపుట్టు పంచాయతీ బీరం, బర్మన్‌గుడ గ్రామాల్లో ఉదయం, పాటి మామిడి పరిసర గ్రామాల్లో మధ్యాహ్నం వైద్య సేవలు కొనసాగుతాయి.

మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన



కరసాలిగుడలో విద్యార్థులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ బాలాజీ

అరకులోయ, న్యూస్‌టుడే: ప్రభుత్వం మంజూరు చేస్తున్న మరుగుదొడ్లను సక్రమంగా వినియోగించుకోవాలని పాడేరు సబ్ కలెక్టర్ బాలాజీ సూచించారు. పెదలబుడు పంచాయతీ కరసాలిగుడ గ్రామంలో స్వచ్ఛభారత్‌పై గురువారం అవగాహన కార్యక్రమం జరిగింది. బాలాజీ మాట్లాడుతూ.. చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బహిరంగ మల విసర్జన చేయకుండా మరుగుదొడ్లను వినియోగించుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. అపరిశుభ్రత కారణంగానే వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని పేర్కొన్నారు. అనంతరం మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఉపాధి హామీ పథకంలో నిర్మించిన కొన్ని మరుగుదొడ్లకు బిల్లుల చెల్లింపులు జరగలేదని గ్రామస్థులు సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. బిల్లుల చెల్లింపునకు చర్యలు తీసుకుంటామని, నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన సూచించారు. గ్రామంలో మురుగు పారుదల వ్యవస్థ సక్రమంగా లేని విషయాన్ని గమనించిన సబ్ కలెక్టర్ పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపట్టాలని పంచాయతీ ఈవోను ఆదేశించారు. అనంతరం గ్రామంలోని పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. సర్పంచి సమర్థి గులాబి, ఎంపీడీవో మల్లికార్జునరావు, ఐటీడీఏ పీహెచ్‌వో ప్రభాకరరావు, మాజీ సర్పంచి రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ పట్టణం: మరుగుదొడ్ల వినియోగం, గ్రామ స్వచ్ఛతపై ఏపీ ఆర్ బాలుర కళాశాల విద్యార్థులు గురువారం స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుంయి ప్రారంభమైన ర్యాలీ మండల పరిషత్తు కార్యాలయం వరకు సాగింది. వైస్ ప్రిన్సిపల్ భవాని, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: కించాయిపుట్టు పంచాయతీ పెద్దాపుట్టు గ్రామంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు గురువారం ఓడీఎఫ్ ర్యాలీ నిర్వహించారు. బహిరంగ మలవిసర్జన లేకుండా మరుగుదొడ్లు నిర్మించుకోవాలని నినాదాలు చేశారు. ప్రిన్సిపాల్ సాయి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



పెదబయలులో ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

పెదబయలు: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని స్థానిక అంబేడ్కర్ కూడలిలో గురుకుల కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. కళాశాల నుంచి రోగులపేట, సీతగుంట, పెదబయలులో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు.

డుంబ్రిగుడ: బహిరంగా మల విసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ఇంటింటా మరుగుదొడ్ల నిర్మాణం తప్పనిసరని స్థానిక కేజీబీవీ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్రత్యేకాధికారిణి ఉమానాగేశ్వరి ఆధ్వర్యంలో పాఠశాల నుంచి మూడురోడ్ల కూడలి మీదుగా డుంబ్రిగుడ, సంతవలస వరకు ర్యాలీ సాగింది. ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పల్లె కబుర్లు

డుంబ్రిగుడ: గిరిజన సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు బాకూరు కోటేశ్వరరావును వెంటనే విడుదల చేయాలని మండల కార్యదర్శి సూర్యనారాయణ గురువారం డిమాండ్ చేశారు. ధారకొండలో సెల్ టవర్‌ను మావోయిస్టులు ధ్వంసం చేస్తే విచారణ పేరుతో పోలీసులు కోటేశ్వరరావును అరెస్టు చేసి చిత్రహింసలకు గురిచేయడం దారుణమన్నారు. సంఘ మండల అధ్యక్షుడు సురేష్, సత్యనారాయణ, మహేష్, నూక రాజు పాల్గొన్నారు.

అరకులోయ పట్టణం: మావోయిస్టులతో సంబంధాలున్నాయన్న ఆరోపణలతో పోలీసులు అదుపులోకి తీసుకున్న బాకూరు కోటేశ్వరరావును విడుదల చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండు చేశారు. గిరిజన సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక గిరిజన భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. గిరిజన సమస్యలపై పోరాటం చేస్తున్న కోటేశ్వరరావుపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. సురేంద్ర, రామారావు, హరి, రామన్న, మహేష్, లక్ష్మణ్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

పెదబయలు: దశాబ్ద కాలంగా ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తున్న బాకూరు కోటేశ్వరరావును పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని, ఆయన్ను వెంటనే విడుదల చేయాలని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు సన్నిబాబు డిమాండ్ చేశారు. ధారకొండలో మూడు నెలల కిందట మావోయిస్టులు సెల్ టవర్ పేల్చిన ఘటనలో పోలీసులు కోటేశ్వరరావును అరెస్టు చేశారన్నారు. గంగాధరం, నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ పట్టణం: మాడగడ పంచాయతీ కుసుమగుడ గ్రామంలో చిరు ధాన్యాలతో వివిధ రకాల వంటకాల పండగ గురువారం జరిగింది. చిరు ధాన్యాల సాగు, ఆదాయం, ఆహారం, ఆరోగ్యం అన్న అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మహిళల భాగస్వామ్యంతో వంటకాలను సిద్ధం చేసి గ్రామస్థులకు అందజేశారు. పట్నాయిక్, రాంచందర్, అద్దు పాల్గొన్నారు.

పాఠశాల భవన నిర్మాణానికి స్థల పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ భవాని, ఎమ్మెల్యే కిడారి, డీఈఈ తదితరులు

అనంతగిరి, న్యూస్‌టుడే: అనంతగిరిలో మండల పరిషత్తు కార్యాలయానికి చెందిన స్థలంలో రూ.1.5 కోట్ల వ్యయంతో పాఠశాల భవన నిర్మాణ చేపట్టనున్నట్లు జడ్పీ ఛైర్‌పర్సన్ లాలం భవాని చెప్పారు. జన్మభూమి కార్యక్రమంలో పాల్గొనేందుకు గురువారం అనంతగిరి మండల పర్యటనకు వచ్చిన ఆమె ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు, జడ్పీ ఉపాధ్యక్షుడు కొట్యాడ అప్పారావుతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. గిరిజన సంక్షేమ శాఖ డీఈఈ వారి వెంట ఉన్నారు.

ఐక్య ఉద్యమాలతో సమస్యల పరిష్కారం

అరకులోయ, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమాలే శరణ్యమని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిలర్ వికాస్ అన్నారు. అరకులోయలో డీటీఎఫ్ దైనందిని, క్యాలెండర్‌ను స్థానిక మొదటి శ్రేణి న్యాయస్థానం సూపరింటెండెంట్ హరేంద్ర గురువారం ఆవిష్కరించారు. వికాస్ మాట్లాడుతూ.. విద్య రంగంలోని సమస్యలను పరిష్కరించుకునేందుకు ఉపాధ్యాయులంతా సంఘటితం కావాలన్నారు. పాత పింఛను విధానాన్ని అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. పాఠశాల స్థాయిలో మాతృభాషలోనే బోధన జరగాలని డిమాండ్ చేశారు. వినియోగదారుల సంఘం ప్రతినిధి సీతారామ్, సంఘ నాయకులు సింహాచలం, కన్నమ్మ, మహదేవ్, మల్లేశ్వరరావు, పాల్గొన్నారు.

ఉపాధి నిధులతో సీసీ రహదారులు

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: మండల పరిధిలో సీసీ రహదారుల నిర్మాణానికి ఉపాధి హామీ పథకం నిధులు రూ.12.78 కోట్లు మంజూరయ్యాయని తెదేపా మండల అధ్యక్షుడు సుబ్బారావు, ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు గురువారం చెప్పారు. ఇంటింటా తెదేపా కార్యక్రమంలో భాగంగా మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. అరుకు పంచాయతీలో తొమ్మిది పనులకు రూ.33 లక్షలు, గసభకు రూ.3 లక్షలు, గుంటసీమకు రూ.8 లక్షలు, పోతంగికి 24 లక్షలు, కొర్రాకు రూ.22 లక్షలు, గుంటగన్నేలకు రూ.31.53 లక్షలు, అరమకు రూ.22 లక్షలు, రంగిలిసింగికి రూ.27 లక్షలు, కొల్లాపుట్టుకు రూ.17 లక్షలు, సొవ్వాకు రూ.85 లక్షలు, కితలంగికి రూ.18 లక్షలు, కురిడికి రూ.87 లక్షలు, కంద్రుంకు రూ.47 లక్షలు, కించుమండకు రూ.10 లక్షలు, సాగరకు రూ.18 లక్షలు, కొర్రాయికి రూ.42 లక్షలు, తూటంగికి రూ.20 లక్షలు మంజూరయ్యాయన్నారు.

చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ

హుకుంపేట, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగను ప్రతి కుటుంబం ఘనంగా జరుపుకొనేందుకు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న చంద్రన్న సంక్రాంతి కానుకలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కొట్నాపల్లి సర్పంచి వాసుదేవ్ కోరారు. కొట్నాపల్లి పంచాయతీ పెదగరువులో జీసీసీ డిపో వద్ద చంద్రన్న కానుకలను గురువారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు.



కానుకలను పంపిణీ చేస్తున్న సర్పంచి వాసుదేవ్

టాలీ అకౌంటింగ్‌లో ఉచిత శిక్షణ

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరిజన యువతకు టాలీ అకౌంటింగ్‌లో ఉచిత శిక్షణ నిర్వహించనున్నట్లు ఏపీఎస్ఎస్‌డీసీ అసోసియేట్ మేనేజరు రోణిణి గురువారం చెప్పారు. పాడేరు వైటీసీలో శిక్షణ తరగతులు జరుగుతాయని ఎంపికైన అభ్యర్థులకు భోజన వసతి కల్పిస్తామన్నారు. అరకు వైటీసీలో దరఖాస్తులు అందజేసిన అభ్యర్థులు ఈ నెల 7న పాడేరు వైటీసీలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని సూచించారు. వివరాలకు 94919 09501, 73965 75345 నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

నగదు కోసం కటకట

అరకులోయ, న్యూస్‌టుడే: స్థానిక ఎస్‌బీఐ ఏటీఎంలో నగదు నిల్వలు నిండుకున్నాయి. పొదుపు ఖాతాల్లో నగదు ఉన్నా.. తీసుకునేందుకు వీలు పడకపోవడంతో ఖాతాదారులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఏటీఎంలో నగదు నిల్వలు ఖాళీ అవడంతో ఖాతాదారులందరూ గురువారం బ్యాంకుకు వచ్చారు. వందల సంఖ్యలో ఒకేసారి రావడంతో బ్యాంకు కిటకిటలాడింది. నెలలో మొదటి వారం కావడంతో వేతనాల కోసం వచ్చే ఉద్యోగుల రద్దీ ఎక్కువగా ఉండటం, సంక్రాంతి పండగకు షాపింగ్ చేసేందుకు అవసరమైన సొమ్ము తీసుకునేందుకు వచ్చిన ఖాతాదారులతో బ్యాంకు సిబ్బంది ఉక్కిరిబిక్కిరి అయ్యారు. ఏటీఎంలో నగదు నిల్వలు ఉంటే బ్యాంకులో అంతగా రద్దీ ఉండేది కాదు. బ్యాంకు అధికారులు ఏటీఎంలో నగదు నిల్వలు పెట్టడంపై దృష్టిసారించకపోవడంతో అనూహ్యంగా బ్యాంకులో రద్దీ పెరిగింది. స్థానికులతోపాటు అరకులోయ సందర్శనకు వచ్చిన పర్యటకులూ నగదు కోసం బ్యాంకు వద్ద బారులుదీరారు.



ఎస్‌బీఐ అరకులోయ శాఖలో రద్దీ

వెండితెర

శ్రీసాయిలక్ష్మి: అనుక్షణం, సాయిలక్ష్మి: ఎంసీఏ
సాయిసిరి మాక్స్: ప్రాజెక్టు జెడ్
ఎల్‌కె.పూర్ణా: హలో
రవిటాకీస్(కొత్తకోట): 2 కంట్రీస్
శ్రీ వెంకటేశ్వర(రావికమతం): ఎంసీఏ
కనకరత్నం(మాడుగుల): ఒక్క క్షణం

గ్యాస్ సమాచారం

చోడవరం: స్థానిక పుష్కల గ్యాస్ ఏజన్సీ నుంచి సిలెండర్లు శుక్రవారం చోడవరం, ఖండేపల్లి, చుక్కపల్లి, అర్జునగిరి, తురువోలు, చీడికాడ గ్రామాల వినియోగదారులకు పంపిణీ చేస్తారు.

చోడవరం

వృద్ధుల శరణాలయంలో పండ్ల పంపిణీ

రోలుగుంట: మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ పుట్టిన రోజు వేడుకలను కొవ్వూరువెంకటేశ్వర వయో వృద్ధుల శరణాలయంలో గురువారం ఉదయం నిర్వహించారు. శరణాలయం నిర్వాహకులు యర్రంశెట్టి రాజారావు, ఎంపీటీసీ సభ్యురాలు కాంతమ్మ కేక్ కట్‌చేసి వృద్ధులకు అందజేశారు. వృద్ధులకు పండ్లు, పాలు, రొట్టెలు, చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు యర్రంశెట్టి శ్రీనివాసరావు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పూల సాగుపైనా ఆసక్తి

ఆదాయం తెస్తున్న ఉద్యాన పంటలు

చోడవరం, న్యూస్‌టుడే

పరిశ్రమలు కాలానుగుణంగా తమ ఉత్పత్తులను మార్చుకుని మార్కెట్ చేస్తున్నట్లే, రైతులు తమకు ఆదాయాన్నిచ్చే కొత్త పంటలు సాగుచేస్తూ ఆదాయం పెంచుకునే దిశలో పయనిస్తున్నారు. చోడవరం ప్రాంతంలో ప్రధానంగా వరి, చెరకు పండిస్తారు. వరికి పెట్టుబడులు రాని దుస్థితి. చెరకు ధర గిట్టుబాటు కావడంలేదు. ఈ గడ్డు పరిస్థితి నుంచి బయట పడేందుకు ఈ ప్రాంత రైతులు ఉద్యాన సాగు వైపు దృష్టి సారించారు.



బొప్పాయి తోటలో బంతి, ఆకు కూరల సాగు

చోడవరం మండలం నర్సాపురం, అడ్డూరు, లక్కవరం, వెంకన్నపాలెం, చౌడువాడు, గుల్లేపల్లి, సూదివలస, దాలివలస, శిరిజాం, కోనాం, మంచాల తదితర గ్రామాల్లో కూరగాయలు, పండ్లు, పూలు సాగు చేస్తున్నారు.

మామిడి, జీడిమామిడి వంటి ఉద్యాన తోటలకే పరిమితమైన రైతు వివిధ రకాల పండ్ల తోటలు సాగు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాడు. దీనిలో భాగంగా బొప్పాయి సాగు అన్ని గ్రామాలకు విస్తరించింది. జిల్లాలో 100 ఎకరాల్లో బొప్పాయి సాగవుతుంటే దానిలో సింహభాగం 75 శాతం వరకు చోడవరం ప్రాంతంలోనే సాగవుతుండటం విశేషం.

అంతర్ పంటలతో ఆదాయం

బొప్పాయి సాగులో అంతర్ పంటలు పండిస్తూ రైతులు అదనపు ఆదాయం పొందుతున్నారు. సాళ్ల మధ్య బంతి, మల్లి వంటి పూల జాతులతో పాటు ఆకు కూరలు వంటివి సాగు చేస్తున్నారు. లక్కవరంలో రైతు నర్సింహమూర్తి హైబ్రీడ్ బంతిని పండిస్తూ అదనపు ఆదాయం పొందడంతో పలువురు రైతులు పూలు సాగు మోజులో పడ్డారు. నర్సాపురం, అడ్డూరులలో బంతి, ఆకుకూరలను పండిస్తున్నారు. నవంబరులో బంతి నారు వేస్తే డిసెంబరు నుంచి పూత దశకు చేరుకుంటుంది. ఆ సమయంలో అయ్యప్ప, సింహాచలేశుని భక్తులు అధికంగా ఉండటంతో వారే బంతి పూలను ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారని రైతులు తెలిపారు. మడుల వద్దకు వచ్చి మరీ కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. 25 కిలోల బంతి రూ.300 పైగా ధర పలుకుతుండటంతో ఆదాయం బాగుందని మహాలక్ష్మి అనే మహిళ రైతు తెలిపారు. బొప్పాయి ప్రధాన ఆదాయం కాగా బంతి అదనపు ఆదాయంగా మారడంతో సాగు ఖర్చులు పోతున్నాయని అంటున్నారు. జనవరితో బంతి పూత అయిపోతుంది. ఆ తర్వాత గోంగూర, చుక్కకూర, కొత్తిమీర వంటి ఆకుకూరలను పండించనున్నట్లు నర్సాపురం రైతులు చెబుతున్నారు. మొన్నటి వరకు ఈ గ్రామ రైతులు ఉల్లి సాగు చేసేవారు. అప్పట్లో కిలో రూ.10 లోపే ఉండటంతో ఉల్లికి స్వస్తి చెప్పి దాని స్థానంలో బొప్పాయి అంతర పంటగా బంతి సాగు చేస్తున్నారు.


ఆకు కూరలు కట్టలు కడుతున్న మహిళా రైతు

ఆదుకుంటుంది



బొప్పాయి ప్రధానం ఆదాయం ఉంటోంది. అంతర పంటగా బంతి సాగు వల్ల రూ.అయిదు వేలు వరకు అదనపు ఆదాయం వస్తోంది. దీనికి ప్రత్యేకంగా పెట్టుబడులు పెట్టాల్సిన అవసరం లేదు. బొప్పాయికి పెట్టే నీరే దీనికి ఉపయోగపడుతోంది. ఈ ఏడాది ఎకరాలో బొప్పాయి వేశాను. కాయలు అమ్మకాలు బాగానే ఉన్నాయి. బొప్పాయితో పాటు బంతి వేయడంతో ఖర్చులకు ఇబ్బంది లేకుండా పోయింది. బంతి సీజన్ పూర్తయితే ఆకుకూరలు పూర్తిగా అంతర పంటలుగా వేస్తాం. అదనపు ఆదాయం సమకూరడంతో జీవితం బాగానే సాగిపోతుంది. మా ఊర్లో చాలామంది ఇలాంటి పంటలనే పండిస్తారు.

– కొణతాల జోగరావు, ఉద్యాన రైతు, నర్సాపురం, చోడవరం మండలం

అంధుల పాలిట ఆశాదీపం బ్రెయిలీ

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: అంధుల పాలిట ఆశాదీపం లూయి బ్రెయిలీ అని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.వి. రమణ పేర్కొన్నారు. గురువారం స్థానిక భవిత కేంద్రంలో బ్రెయిలీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టి.వి.రమణ మాట్లాడుతూ బ్రెయిలీని స్ఫూర్తిని తీసుకొని పిల్లలను చదివించడంతో పాటు భవిత కేంద్రం సేవలు వినియోగించుకోవాలని తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ ఉపాధ్యాయుడు భీశెట్టి రాజు పాల్గొన్నారు. లక్కవరం ప్రాథమిక పాఠశాల్లో లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఎం. నరసింగరావు మాట్లాడారు.


లక్కవరం ప్రాథమిక పాఠశాల్లో బ్రెయిలీ జయంతిని నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

రేషన్ డిపోలో విజిలెన్స్ అధికారుల తనిఖీ

చోడవరం గ్రామీణం: చంద్రన్న పండగ సరకులు పంపిణీలో భాగంగా గురువారం విజిలెన్స్ అధికారులు పలు డిపోలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎడ్లవీధిలో 9వ, బోళ్ల వీధిలో నాలుగో నంబరు, నరసయ్యపేటలో 15వ నంబరు డిపోలను అధికారులు తనిఖీ చేశారు. చంద్రన్న పండగ సరకులు ఎంతవరకు పంపిణీ చేశారో తెలుసుకోవడంతో పాటు లబ్ధిదారులందరికీ సరకులు అందుతున్నాయోలేదో తెలుసుకునేందుకు బృందాలుగా ఏర్పడి తనిఖీ చేశారని సీహెచ్‌డీటీ సుందర్శనరావు తెలిపారు.


ఎడ్లవీధిలో 9వ నంబరు డిపోను తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

చేనేత కార్మికులకు కొత్త పింఛన్ల పంపిణీ

బంగారుమెట్ట (బుచ్చెయ్యపేట), న్యూస్‌టుడే: మండలంలోని బంగారుమెట్టలో చేనేత కార్మికులకు గురువారం పింఛన్లు పంపిణీ చేశారు. ఇక్కడ చేనేత కార్మికులకు కొత్తగా పింఛన్లు మంజూరయ్యాయి. స్థానిక తెదేపా నాయకులు వీటిని అందజేశారు. తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పింఛన్ల సొమ్మును అయిదు రెట్లకు పెంచిందని, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, చేనేత కార్మికులు ఆనందంగా జీవనం సాగిస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదత్రావు వరహాలబాబు, దొండా శ్రీను, సాయం శ్రీను, యల్లపు జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.


బంగారుమెట్టలో పింఛన్లను పంపిణీ చేస్తున్న నాయకులు

విద్యార్థులకు బహుమతుల అందజేత

బుచ్చెంపేట (రోలుగుంట), న్యూస్‌టుడే: మండలంలోని బుచ్చెంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన వైజ్ఞానిక రంగవల్లిక పోటీలలో విజేతలైన విద్యార్థులకు గురువారం బహుమతులు అధికారులు అందజేశారు. ఈ వినూత్న పోటీలను ఇక్కడి సైన్స్ ఉపాధ్యాయుడు ఐ.శ్రీనివాస్ నిర్వహించగా పాఠశాలకు చెందిన 8, 9, 10 తరగతులకు చెందిన సుమారు 50 మంది పాల్గొన్నారు. వీరిలో విజేతలైన 10వతరగతి విభాగంలో నడిపింటి జానకి, ఆర్.ఉమాదేవి, 9వ తరగతిలో నర్రు రేవతిదేవి, అనిమిరెడ్డి ప్రసాద్, 8వతరగతి విభాగంలో కేతిరెడ్డి సత్యశ్యామల, వంటాకుల భవానిలకు అధికారులు మండల ఈవోఆర్డీ రామ్మోహన్‌రావు, ఎంఈఓ కిరణ్మయి పీఆర్ ఏఈ శివసత్యనారాయణ తదితరులు బహమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చెంపేట సర్పంచి చీపురుపల్లి సావిత్రి, వెంకునాయుడు,ఎంపీటీసీ సభ్యురాలు వులబాల చంద్ర, మాజీసర్పంచి ఉలబాల పోతురాజునాయుడు తదితరులు పాల్గొన్నారు.


బహుమతులను అందజేస్తున్న అధికారులు

కస్తూర్బా పాఠశాలలో విచారణ

రోలుగుంట, న్యూస్‌టుడే: స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాలలో గురువారం సర్వశిక్షాభియాన్ ఉపసంచాలకురాలు పార్వతీదేవి విచారణ జరిపారు. పాఠశాలలో విద్యార్థినులకు సరైన ఆహారం అందించడం లేదంటూ విశ్రాంత ఉపాధ్యాయుడు రామారావు చేసిన ఫిర్యాదును పురస్కరించుకుని ఆమె పాఠశాలకు వచ్చి విచారణ చేపట్టారు. వంటలు, వంట గదిలో నిత్యావసర సరకులు పరిశీలించారు. మెనూ అమలు తీరుపై అందరినీ అడిగారు. అనంతరం పార్వతీదేవి మాట్లాడుతూ విచారణ అంశాలను నివేదిక రూపంలో ఉన్నతాధికారులకు అందజేస్తామని చెప్పారు.

ఉపాధి కూలీలకు గునపాల పంపిణీ

పెదపూడి (బుచ్చెయ్యపేట): మండలంలోని పెదపూడిలో ఉపాధి కూలీలకు గురువారం గునపాలు, పంపిణీ చేశారు. రెండేళ్ల క్రితం ఇక్కడ 286 మంది కూలీలకు గునపాలు మంజూరయ్యాయి. అయితే కొంతమంది లబ్ధిదారులు తమకు గునపాలు అందలేదని అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై అధికారులు విచారణ చేపట్టారు. ఈమేరకు కొత్తగా మంజూరు చేసి వాటిని లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సారిపల్లి రాము, ఉప సర్పంచి వియ్యపు రాజు, గోకివాడ వరకృష్ణ, కుంచం సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

సహజవనరుల పరిరక్షణ కీలకం

రోలుగుంట, న్యూస్‌టుడే: మన అవసరాల కోసం సహజసిద్ధంగా ఏర్పడిన అనేక వనరులను నాశనం చేస్తున్నామని, దీనివల్ల పర్యావరణ పరిరక్షణకు విఘాతం కలుగుతుందని రోలుగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ఆనంద్‌కుమార్, ఎర్రుస్వామి, సహదేవుడు, లక్ష్మి, సురేష్ తదితరులు పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రిన్సిపల్ సుజాత నేతృత్వంలో రోలుగుంటలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మరుగుదొడ్ల వినియోగం, పచ్చదనం-పరిశుభ్రత, సహజవనరుల పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ, తదితర అంశాలపై ర్యాలీ నిర్వహించడంతో పాటు గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రజల్లో చైతన్యం కలిగించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న కళాశాల విద్యార్థులు

చోడవరం

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక ప్రేమసమాజంలో గురువారం జరిగిన రక్తదాన శిబిరానికి విశేష స్పందనవచ్చింది. విశాఖపట్నం ఎ.ఎస్.రాజా బ్లడ్‌బ్యాంక్ సహకారంతో విశ్వనాథం టైప్ ఇన్‌స్టిట్యూట్ బాబ్జి, ఫోరం ఫర్ బెటర్, ప్రేమసమాజం మేనేజర్ ప్రసాద్‌రాజు సహకారంతో ఈ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 57మంది రక్తదానం చేశారు. ఎ.ఎస్.రాజా బ్లడ్ బ్యాంక్ మేనేజర్ రవిశంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఇంటా మరుగుదొడ్డి నిర్మించుకోవాలి



టి.అర్జాపురంలో కార్డులు పంపిణీ చేస్తున్న జెడ్పీ సీఈవో

టి.అర్జాపురం (రావికమతం), న్యూస్‌టుడే: జిల్లాను ఫిబ్రవరి 15వ తేదీ నాటికి బహిరంగ మల విసర్జన రహిత (ఓడీఎఫ్)గా చేయడానికి అధికారులంతా కృషి చేస్తున్నారని, ఇంటింటా మరుగుదొడ్లను నిర్మించుకుని ఇందుకు ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈవో) జయప్రకాష్ నారాయణ కోరారు. గురువారం టి.అర్జాపురంలో నిర్వహించిన జన్మభూమి మా ఊరు గ్రామ సభలో సీఈవో పాల్గొన్నారు. టి.అర్జాపురాన్ని ప్రధానంగా వేధిస్తున్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని మండల తెదేపా అధ్యక్షుడు రాజాన కొండనాయుడు, ఉప సర్పంచి ఇల్లపు సన్యాసినాయుడు సీఈవో దృష్టికి తీసుకెళ్లారు. మరుగుదొడ్ల నిర్మాణంలో అవకతవకలు జరిగాయని, 400 మరుగుదొడ్లు నిర్మించకుండా నిర్మించినట్టు బిల్లులు చేయించుకొని స్వాహా చేశారని, దీనిపై విచారణ జరిపించాలని ఉప సర్పంచి ఇల్లపు సన్యాసినాయుడు, అద్దేపల్లి రమేష్‌నాయుడులు సీఈవోకు ఫిర్యాదు చేశారు. సభలో కొత్త రేషన్ కార్డులు, ఉప కారవేతనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సిద్ధయ్య, ఈవోపీఆర్డీ మహేష్, ఎంపీటీసీ సభ్యులు మడగల ఫాల్గుణ, మామిడి ఈశ్వరరావు, మండల ఇంజినీరింగ్ అధికారిణి సుమతి, గృహ నిర్మాణ సంస్థ ఏఈ పాత్రుడు తదితరులు పాల్గొన్నారు. కాగా టి.అర్జాపురం సమస్యాత్మక గ్రామం కావడంతో గొడవలు జరగకుండా కొత్తకోట ఎస్సై శేఖరం ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

సాంస్కృతిక ప్రదర్శనలు..

జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా మూడో రోజు గురువారం జెడ్.బెన్నవరం, మేడివాడ, పి.పొన్నవోలు గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు జరిగాయి. ఈ సందర్భంగా రంగవల్లులు, విద్యార్థులచే మరుగుదొడ్ల నిర్మాణంపై లఘు నాటికలు, పలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. కిత్తంపేటలో జరిగిన జన్మభూమి గ్రామ సభలో ఎంపీపీ దంగేటి రామకృష్ణ పాల్గొని సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఎంపీడీఓ జయప్రకాశరావు, తహసీల్దారు సిద్ధయ్య, ఎంఈవో అప్పారావు, డిప్యూటీ తహసిల్దారు భాస్కరరావు, ఈవోపీఆర్డీ మహేష్, సర్పంచిలు అరిశంకల రామారావు, కర్రి మణమ్మ, గోగం వరహాలదొర, గొర్లె విజయకుమార్, కర్రి అర్జున తదితరులు పాల్గొన్నారు.



శరభవరంలో విద్యార్థుల ర్యాలీ

శరభవరం (రోలుగుంట), న్యూస్‌టుడే: మండలంలోని శరభవరం, బుచ్చెంపేట, కొంతలం గ్రామాల్లో గురువారం జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. గ్రామాల్లో పరిశుభ్రత పచ్చదనం, బహిరంగ మల విసర్జనకు స్వస్తి చెప్పి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకుని రోగాల వ్యాప్తిని అరికట్టాలంటూ ర్యాలీలు నిర్వహించారు. శరభవరం, కొంతలం, బుచ్చెంపేటలలో పాఠశాల విద్యార్థులు, గ్రామస్థులతో ఈ ర్యాలీ కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఆనందరావు, ఎంపీడీఓ శచీదేవి, ఈవోఆర్డీ రామ్మోహన్‌రావు, ఇన్‌చార్జ్ తహసీల్దార్ చైనులు, అధికారులు విజేత, కరుణ తోపాటు ఆయా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



లక్కవరంలో విద్యార్థుల ర్యాలీ

చెంబుకు స్వస్తి చెబుద్దాం...!

లక్కవరం, గవరవరం (చోడవరం గ్రామీణం) : బహరంగ మలవిసర్జనను నిర్మూలను ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిస్తూ విద్యార్థులు గురువారం ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ గ్రామం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు ప్రిన్సిపల్ విజయబాబు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. లక్కవరం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు చెంబుతో శవయాత్రను నిర్వహించారు. హెచ్‌ఎం జి.జె.సుందర్‌సింగ్, ఉపాధ్యాయులు, ప్రజలు పాల్గొన్నారు. లక్ష్మీపురం జడ్పీ పాఠశాల విద్యార్థులు చెంబుతో శవయాత్ర చేశారు. గవరవరం ఉన్నత పాఠశాల విద్యార్థులు బహిరంగ మలవిసర్జనపై గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. హెచ్‌ఎం. రామయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దొండపూడి (రావికమతం) : మండల వ్యాప్తంగా గురువారం పలు గ్రామాల్లో స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా ఓడీఎఫ్‌పై ర్యాలీలు నిర్వహించారు. ఇంటింటా మరుగుదొడ్డి... ఊరంతా ఆరోగ్యం.. అంటూ నినాదాలు చేస్తూ ప్రజల్లో మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన కల్పించారు. ఈమేరకు దొండపూడిలోని జడ్పీ హైస్కూలు, ప్రాథమిక పాఠశాలకు చెందిన వందలాది మంది విద్యార్థులు, సర్పంచి గర్రెడ్డి తాతబాబు, ఉప సర్పంచి వెదురుపర్తి వెంకటాచారి, జడ్పీ హైస్కూలు హెచ్.ఎం నాగేశ్వరరావు, ఎస్‌ఎంసి ఛైర్మన్ గొంతెన శ్రీను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే కిత్తంపేటలో అక్కడి యు.పి స్కూలు విద్యార్థులు మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన ర్యాలీ చేపట్టారు.



దొండపూడిలో విద్యార్థుల ర్యాలీ

ప్రజా చైతన్యంతోనే స్వచ్ఛభారత్

లక్ష్మీపురం, ఖండేపల్లి (చోడవరం గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రతి ఇంటిలో వ్యక్తిగత మరుగుదొడ్డి ఉండాలని మండలాధ్యక్షురాలు గూనూరు కొండతల్లి పేర్కొన్నారు. గురువారం మండలంలోని లక్ష్మీపురం, ఖండేపల్లి, నర్సయ్యపేట, దామునాపల్లి గ్రామాల్లో జన్మభూమి మా ఊరు గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఖండేపల్లి, దామునాపల్లి సభలలో పాల్గొన్న ఎంపీపీ మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా రూపుదిద్దుకోవడానికి ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. అనంతరం గ్రామస్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఖండేపల్లి గ్రామంలో తాగునీటి పథకం, శ్మశాన వాటిక, రెండు సామాజిక భవనాలు కావాలని సర్పంచి జెట్టి మాణిక్యం అధికారులను కోరారు. లక్ష్మీపురంలో మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు పాల్గొని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. సర్పంచి శిరిశోళ్ల ఆదిగణపతినాయుడు మాట్లాడుతూ రేషన్‌కార్డులు, ఇళ్లు, పింఛన్లు తనకు అందకుండా అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని ఎంపీడీఓ జి.వి.చిట్టిరాజ్‌ను నిలదీశారు. నర్సయ్యపేటలో సర్పంచి గట్టా అరుణ, వైస్ ఎంపీపీ నానికుమార్ చేతులమీదుగా చంద్రన్న బీమా పత్రాలను లబ్ధిదారులను అందజేశారు. దామునాపల్లిలో సర్పంచి పాతాళం శ్రీను తాగునీటి పథకంతో పాటు పాఠశాలకు ప్రహరీ తదితర సమస్యలను ఎంపీపీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో చోడవరం ఎంపీటీసీ సభ్యురాలు మారేడిపూడి రమాదేవి, మాజీ ఎంపీపీ గూనూరు పెద్దబాబు, తహసీల్దారు రవి తదితరులు పాల్గొన్నారు.



ఖండేపల్లిలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ కొండతల్లి

సమస్యల పరిష్కార వేదిక

కోమళ్లపూడి (బుచ్చెయ్యపేట), న్యూస్‌టుడే: మండలంలోని కోమళ్లపూడిలో గురువారం స్వచ్ఛభారత్ ర్యాలీ నిర్వహించారు. మూడోరోజు స్వచ్ఛభారత్ అంశంపై జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు తొలుత గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక తులసీ కల్యాణ మండపంలో జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దాడి సూరినాగేశ్వరరావులు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి జన్మభూమి కార్యక్రమం చక్కని వేదికగా నిలుస్తుందని చెప్పారు. తమ గ్రామానికి తాగునీటి పథకం మంజూరు చేయించాలని డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గేదెల వెంకయ్యమ్మ, నోడల్ అధికారి కేశవ్‌పాండే, సహాయ నోడల్ అధికారి అప్పలస్వామి, తహసీల్దార్ కేవీవీ శివ, తదితరులు పాల్గొన్నారు.



కోమళ్లపూడిలో నాయకులు, అధికారులు ర్యాలీ

నేడు లక్ష్మీ గణపతి హోమం

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక స్వయంభూ విఘ్నేశ్వరుని దేవాలయంలో శుక్రవారం ఉదయం 8 గంటలకు సంకష్టహర చతుర్థి సందర్భంగా లక్ష్మీగణపతి హోమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు కొడమంచిలి గణేష్ గురువారం తెలిపారు.

పాడిరైతులకు పండగ బోనస్ పంపిణీ

సీతయ్యపేట (బుచ్చెయ్యపేట), న్యూస్‌టుడే: మండలంలోని సీతయ్యపేట పాల సేకరణ కేంద్రాల్లో పాడి రైతులకు గురువారం పండగ బోనస్ పంపిణీ చేశారు. విశాఖ డెయిరీకి పాలు సరఫరా చేస్తున్న రైతులకు సంక్రాంతి సందర్భంగా బోనస్ అందిస్తున్నారు. దీనిలో భాగంగా సీతయ్యపేట 1, 2 పాలసేకరణ కేంద్రాల్లో సుమారు 100 మంది రైతులకు రూ.లక్ష బోనస్ పంపిణీ చేశారు. అలాగే పశువులకు దాణా కోసం పాత్రలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు వజ్రపు శ్రీను, జడ్పీటీసీ మాజీ సభ్యుడు గోకివాడ కోటేశ్వరరావు, వేతన కార్యదర్శి కరణం నాగేశ్వరరావు, నందవరపు రాజుబాబు, డెయిరీ సిబ్బంది గణేష్, అప్పారావు, నారాయణరావు, అప్పలనాయుడులు పాల్గొన్నారు.

కొండెంపూడిలో నిర్వాసితుల ఆందోళన

కొండెంపూడి (బుచ్చెయ్యపేట), న్యూస్‌టుడే: కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) కోసం సేకరించిన భూములకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ కొండెంపూడి గ్రామస్థులు జన్మభూమి గ్రామసభలో ఆందోళనకు దిగారు. గురువారం ఇక్కడ జన్మభూమి మా ఊరు కార్యక్రమం జరిగింది. అధికారులు గ్రామసభ నిర్వహిస్తుండగా ముందు కేవీకే భూములకు నష్టపరిహారంపై సమాధానం చెప్పాలని, ఆ తర్వాతే మిగతా విషయాల గురించి మాట్లాడాలంటూ సభను అడ్డుకున్నారు. సుమారు అరగంట వరకు సభను ముందుకు సాగనివ్వలేదు. భూములు కోల్పోయి నష్టపోయిన వారికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని, నిర్వాసితులకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ఏడాది క్రితం భూములు తీసుకున్నారని, ఇంతవరకు నష్టపరిహారం చెల్లించలేదన్నారు. సభను అడ్డుకోవద్దని, ఏమైనా సమస్యలు ఉంటే రాతపూర్వకంగా తెలియజేస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని ఎంపీడీఓ కొండలరావు, డిప్యూటీ తహసీల్దార్ రామారావులు సర్దిచెప్పారు. ఉన్నతాధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఆ తర్వాత సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి అదట్రావు సత్యనారాయణమ్మ, ఎంపీటీసీ సభ్యుడు అదట్రావు సత్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు.



గ్రామసభను అడ్డుకుంటున్న నిర్వాసితులు

౬౦౦ మందికి వైద్యసేవలు

సీతయ్యపేట (బుచ్చెయ్యపేట), న్యూస్‌టుడే: మండలంలోని సీతయ్యపేటలో సమర సత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. అనిల్ నీరుకొండ ఆసుపత్రి సహకారంతో స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన శిబిరంలో సుమారు 600 మందికి వైద్యసేవలు అందించారు. 25 మంది వైద్య నిపుణులు పాల్గొని రోగులకు పరీక్షలు చేశారు. 121 మందికి వివిధ రకాల శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించారు. ఈ కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ ఉత్తరాంధ్ర ధర్మప్రచారక్, రేజేటి నరసింహాచార్యులు, డివిజన్ ప్రచారకుడు ఆడారి గంగాధర్, మండల గౌరవాధ్యక్షుడు గోకివాడ పోతురాజు నాయుడు, మండల కన్వీనర్ నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు వజ్రపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



సీతయ్యపేటలో రోగులకు వైద్యసేవలు

ఎలమంచిలి

సీపీఎస్ రద్దుకు వినతి

ఆవసోమవరం (అచ్యుతాపురం), న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు, ఉద్యోగుల ప్రయోజనాలకు విరుద్ధంగా అమలు చేస్తున్న కంట్రిబ్యూటరీ పింఛను విధానాన్ని (సీపీఎస్) రద్దు చేయించడానికి కృషి చేయాలని ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య (యూటీఎఫ్÷ నాయకులు కోరారు. ఆవసోమవరంలో గురువారం జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి హాజరైన యూటీఎఫ్ నాయకులు దీనికి సంబంధించిన వినతిపత్రాన్ని ఆయనకు అందించారు.

సంక్రాంతి కానుకల పంపిణీ

తోటాడ(మునగపాక), న్యూస్‌టుడే: సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకోవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కానుకలు అందజేస్తోందని తోటాడ సర్పంచి దాడి వీరమహాలక్ష్మినాయుడు కోరారు. తోటాడలో గురువారం సంక్రాంతి చంద్రన్న కానుకలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొయిలాడ వెంకట్, సహకార సంఘం డైరెక్టరు రాపేటి పరమేశ్, దాడి శ్రీనివాసరావు, చదరం భాస్కరరావు, పి.నాగేంద్ర పాల్గొన్నారు.

మైమరపించిన మాయాబజార్

మునగపాక, న్యూస్‌టుడే: మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ 61వ జన్మదినోత్సవం సందర్భంగా మునగపాకలో ఆయన అభిమానులు నిర్వహిస్తున్న సురభి నాటకోత్సవాలు గురువారంతో ముగిశాయి. చివరిరోజున శ్రీ వేంకటేశ్వర నాట్యమండలి (సురభి) వారు ప్రదర్శించిన మాయాబజార్ పౌరాణిక నాటకం ఆద్యంతం ప్రేక్షకులను ఆకట్టుకొంది. కనురెప్పపాటులో సెట్టింగుల మార్పులు, కనికట్టు చేసే దృశ్యాలతో కళాకారులు నాటకం ప్రేక్షకులను మైమరపించింది. వివాహ భోజనంబు, వింతైన వంటకంబు అంటూ ఘటోత్కచుడి భోజన ఆరగింపు, అభిమన్యుడు-ఘటోత్కచుడిల యుద్ధ సన్నివేశాలు, అభిమన్య-శశిరేఖల ప్రేమగీతాలు వంటివి విశేషంగా ఆకట్టుకున్నాయి. రెండున్నర గంటలపాటు సాగిన నాటకాన్ని ప్రేక్షకులు ఆసక్తిగా తిలకించారు. చుట్టుపక్కల గ్రామాలనుంచి వేలాదిమంది ప్రేక్షకులు తరలివచ్చారు.


మాయా బజార్ నాటకంలోని సన్నివేశం


భారీగా హాజరైన ప్రేక్షకులు

సేవా కార్యక్రమాలతో ఆత్మసంతృప్తి


వేడుకల్లో పాల్గొన్న చీడికాడ జడ్పీటీసీ సభ్యురాలు సత్యవతి, పెదబాబు, రఘుబాబు తదితరుఉల

వాడ్రాపల్లి (మునగపాక), న్యూస్‌టుడే: సేవా కార్యక్రమాలతోనే ఆత్మసంతృప్తి కలుగుతుందని అనకాపల్లి వర్తక సంఘం కార్యదర్శి కొణతాల లక్ష్మినారాయణ (పెదబాబు) అన్నారు. మండలంలోని వాడ్రాపల్లిలో గోపాల మిత్ర దాడి అప్పారావు (చిన్నా) ఆధ్వర్యంలో గురువారం మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ 61వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామస్థుల సమక్షంలో కేక్ కట్ చేశారు. పెదబాబు చేతులమీదుగా 216 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామకృష్ణ రైతు సమస్యలపై అనేక ఉద్యమాలు చేపట్టారన్నారు. ఆయన అభిమానులు మునగపాకలో భారీ ఎత్తున సురభి నాటకోత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ మలసాల కిషోర్, తాళ్లపాలెం మాజీ సర్పంచి వల్లభ నారాయణ, సింహాద్రి, మునగపాక రైతు సంఘం అధ్యక్షుడు పెంటకోట రమణబాబు, మాజీ కార్యదర్శి ఆడారి గణపతి అచ్చింనాయుడు, మాజీ సర్పంచి నేమాల పూర్ణశంకరరావు, కాండ్రేగుల చందూ కొణతాల అభిమానులు పాల్గొన్నారు.

మునగపాక: కొణతాల రామకృష్ణ జన్మదిన వేడుకలు మునగపాకలో గురువారం రాత్రి ఆయన అభిమానులు నిర్వహించారు. చీడికాడ జడ్పీటీసీ సభ్యురాలు పి. సత్యవతి పెంటకోట రమణబాబు, ఆడారి గణపతి అచ్చింనాయుడు, నేమాల పూర్ణశంకరరావు, కాండ్రేగుల చందు, పెంటకోట రాము తదితరులు కేక్ కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

సీపీఎం మహాసభల్లో ప్రజా సమస్యలపై చర్చ

మోసయ్యపేట (అచ్యుతాపురం), న్యూస్‌టుడే: ప్రజా సమస్యలే వేదికగా సీపీఎం మహాసభలు ఈనెల 6, 7 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జి. కోటేశ్వరరావు తెలిపారు. అచ్యుతాపురంలో గురువారం మహాసభలకు సంబంధించిన జాతాను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. స్థానిక నిర్వాసితులు పన్నెండేళ్లగా సమస్యలతో ఇబ్బంది పడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు రొంగలి రాము, కూండ్రపు సోమునాయుడు, కర్రి అప్పారావు, వెంకన్న, రామ సదాశివరావు, బుద్ధరంగారావు తదితరులు పాల్గొన్నారు.

సంఘంగా సెజ్ పరిశ్రమల యజమానులు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: స్థానిక ప్రత్యేక ఆర్థిక మండలిలో (సెజ్) విస్తరించిన పరిశ్రమల యజమానులు సంఘంగా ఏర్పడ్డారు. సంఘానికి గౌరవ అధ్యక్షునిగా బ్రాండిక్స్ భారతీయ భాగస్వామి దొరైస్వామిని ఎన్నుకోగా... అధ్యక్షునిగా వసుధఫార్మా కంపెనీకి చెందిన ప్రసాదరాజును, ప్రధాన కార్యదర్శిగా ఎంఎస్ఎన్.ప్రసాద్, ముఖ్య కార్యనిర్వహణ కార్యదర్శిగా డాక్టర్ నాగరాజును ఎన్నుకున్నారు. వీరితోపాటు 9 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. మరో 36 మంది కంపెనీల ప్రతినిధులు ఈసంఘంలో సభ్యులగా చేరారు. మరో 40 మంది వరకు చేరనున్నట్లు తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైన దొరైస్వామిని మిగిలిన సభ్యులు, సంఘం ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ సెజ్‌లో ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి కృషి చేస్తామన్నారు.

మత్స్యకారులకు రూ. మూడు కోట్ల రుణాలు

మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు శంకరరావు

రాంబిల్లి, న్యూస్‌టుడే: జిల్లాలో చేపల వేటపై ఆధారపడుతున్న ఎస్సీ, ఎస్టీ మత్స్యకారులకు అవసరమైన వాహనాలు, వలలు, ఇతర సామగ్రి 90 శాతం రాయితీతో అందిస్తున్నామని మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు (జేడీ) పి.శంకరరావు చెప్పారు. గురువారం రాంబిల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రూ. మూడు కోట్లు వెచ్చించి చేపలను మార్కెట్‌కు తరలించేందుకు మూడు, నాలుగు చక్రాల వాహనాలు, శీతలీకరణ పెట్టెలు, వలలను అందిస్తున్నామన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఈ సామగ్రి అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. 75 శాతం రాయితీపై జీపీఎస్ పరికరాలు, 50 శాతం రాయితీపై ఫైబర్‌బోట్లను ఇస్తున్నామన్నారు. యూనిట్ వ్యయం రూ. ఐదు లక్షల విలువైన ఫైబర్‌బోట్లు 26 మంజూరయ్యాయని తెలిపారు. మత్స్యకారులు 300 మందికి 75 శాతం రాయితీపై వలలు అందించే చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ వలలకు యూనిట్ వ్యయం రూ. 25 వేలు ఉండగా రూ. 18,750 రాయితీ ఉంటుందన్నారు. మంచినీటిపై చేపలవేట సాగించే జిల్లాలోని 200 మందికి 75 శాతం రాయితీపై సైకిళ్లు, వలలు మంజూరయ్యాయని పేర్కొన్నారు. జన్మభూమి కమిటీలు సూచించిన లబ్ధిదారులను రుణాలకు ఎంపిక చేస్తున్నామన్నారు. బోట్లు, వలలు, ఇతర సామగ్రి కొనుగోలుకు లబ్ధిదారులు కోరుకున్న సంస్థ నుంచే రప్పిస్తున్నామని జేడీ శంకరరావు చెప్పారు. ప్రభుత్వం రాయితీపై అందించే పరికరాలను మత్స్యకారులు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు.


మత్స్యశాఖ జేడీ శంకరరావు

పాడి రైతుల సంక్షేమమే డెయిరీ లక్ష్యం

పంచదార్ల (రాంబిల్లి), న్యూస్‌టుడే: పాడి రైతుల సంక్షేమమే ధ్యేయంగా డెయిరీ అమలుచేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొంటూ నాణ్యమైన పాలను ఉత్పత్తి చేయాలని విశాఖ డెయిరీ ఐకాన్ ఆసుపత్రి ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆడారి ఆనందకుమార్ రైతులను కోరారు. మండలంలో పంచదార్ల శివారు అప్పారాయుడుపాలెం పాలసంఘంలో గురువారం 181 మంది రైతులకు రూ. 6.20 లక్షల నగదు అందజేశారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ దూళి రంగనాయకులు, సర్పంచి వి. దిన్నుబాబు పాల్గొన్నారు.

అచ్యుతాపురం: దోసూరు పాలసంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు మండల పైడితల్లి గురువారం 242 మందికి రూ. 2.9 లక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేతన కార్యదర్శి ఆత్మకూరి శ్రీనివాసరావు, గ్రామపెద్దలు తమరాన తాతబాబు పాల్గొన్నారు.

పాడిరైతులకు సంక్రాంతి బోనస్ కింద రూ. 15 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు హెరిటేజ్ డెయిరీ జోనల్ మేనేజర్ వి.దివాకరరావు తెలిపారు. గురువారం ఆయన స్థానిక పాడిరైతులకు బోనస్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు, పర్యవేక్షులు నాగఅప్పారావు, రాఘవేంద్ర పాల్గొన్నారు.

మునగపాక: మంగళవరపుపేట పాలసొసైటీలో వందమంది పాడిరైతులకు డెయిరీ జోనల్ అధికారి ఎన్.నాగేశ్వరరావు రూ. 2.31 లక్షల బోనస్ పంపిణీ చేశారు. సంఘం అధ్యక్షుడు యల్లపు నాగ సూరి అప్పారావు, కార్యదర్శి పెంటకోట నాగేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కోటా బియ్యం అమ్ముకుంటే కార్డు రద్దు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: కోటా బియ్యాన్ని ఎవరైనా బయట మార్కెట్‌లో అమ్ముకుంటే వారి రేషన్ కార్డును రద్దు చేయాలని రాష్ట్ర ఆహార సంఘం సభ్యులు ఎల్.బి.వెంకట్రావు ఆదేశించారు. గురువారం ఆయన ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలోని పలు రేషన్ డిపోలను తనిఖీ చేశారు. కార్డుదారులతో మాట్లాడారు. సరకుల పంపిణీపై ఆరాతీశారు. తూనికలు, కొలతలను పరిశీలించారు. సరకుల్లో నాణ్యతను చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు రేషన్ బియ్యం మంచివి కావంటూ అమ్ముకుంటున్నారన్నారు. ఇలా చేసేవారికి బియ్యం ఇవ్వడం అనవసరం అన్నారు. వాస్తవానికి కోటా బియ్యం చాలా మంచివన్నారు. వాటిని కొనుగోలు చేసిన వారిపై క్రిమినల్ కేసులు పెడతామన్నారు. సైతారుపేట రోడ్డులో రెండు డిపోలకు కలిపి ఒకే చోట సరకులు ఇవ్వడం వల్ల ఇబ్బందిగా ఉందని కార్డుదారులు వివరించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డిపోల సంఘం జిల్లా అధ్యక్షుడు చిట్టిరాజు, సీహెచ్‌డీటీ మురళీబాబు, రేషన్ డిపో డీలర్ల సంఘం నాయకులు రాజేంద్రప్రసాద్, వీఆర్ఓలు పాల్గొన్నారు.


కానుకలను పంపిణీ చేస్తున్న వెంకట్రావు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వసతి గృహాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, మధ్యాహ్నం భోజన పథకానికి సన్న బియ్యం సరఫరా చేయాలని నిర్ణయించామని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు ఎల్.బి.వెంకట్రావు చెప్పారు. గురువారం ఆయన ఎలమంచిలిలో విలేకరులతో మాట్లాడారు. ఇందుకోసం కార్యాచరణ ప్రణాళిక తయారు చేశామన్నారు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి బియ్యం రప్పిస్తామన్నారు. విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఈ చర్యలు తీసుకుంటున్నామన్నారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు బాగోకపోతే వాటిని డీలర్లు ఇచ్చేస్తే మార్చి కొత్తవి ఇస్తారన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా నిఘా వేశామన్నారు.

దివ్యాంగుల కోసం స్థానికంగా సదరం శిబిరం


శిబిరానికి హాజరైన దివ్యాంగులు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పొందాలనే లక్ష్యంతో క్షేత్రస్థాయిలో సదరం శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు తెలిపారు. స్థానిక ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం జరిగిన సదరం శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాకూడా దివ్యాంగులకు రూ. 1500 చొప్పున పింఛన్లు అందిస్తోందన్నారు. దివ్యాంగులు అనకాపల్లి, విశాఖపట్నం వెళ్లి ఇబ్బంది పడలేరన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలో ఒకటి చొప్పున శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు వైద్యులతో ప్రత్యేకంగా సమావేశమైన ఆయన దివ్యాంగుల గుర్తింపు విధిలా కాకుండా మానవీయ కోణంలో చూడాలని కోరారు. అనంతరం జరిగిన శిబిరంలో 145 మంది శారీరక వైకల్యం, 38 మంది ఈఎన్‌టీ, 45 మంది కంటిచూపు, 62 మంది నరాల బలహీనత, 27 మంది మానసిక దివ్యాంగులకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్తు అధ్యక్షుడు చేకూరి శ్రీనివాసరాజు, ఉపాధ్యక్షుడు రాజాన రమేష్‌కుమార్, జడ్పీటీసీ సభ్యుడు జనపరెడ్డి శ్రీనివాసరావు, ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాల ఛైర్మన్ ధర్మిరెడ్డి ప్రసాద్, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ జనపరెడ్డి నర్సింగరావు, పీలా తులసీరాం, లాలం నాగేశ్వరరావు, మేరుగు బాపునాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎలమంచిలి

సినిమాలు

రాజా : **ఒక్క క్షణం**
రామచంద్ర : **2 కంట్రీస్**
శ్రీసత్యనారాయణ : **హలో**
శ్రీ సత్యనారాయణ స్క్రీన్2- **జుమాంజి**
షిర్డిసాయి : **అమెజాన్ అడ్వంచర్**
పర్తిసాయి : **ఎంసీఏ**
వేంకటేశ్వర : **ఇన్‌సైడస్**

బెల్లం ధరలు

అనకాపల్లి: అనకాపల్లి బెల్లం మార్కెట్‌లో గురువారం 18,809 దిమ్మలు అమ్మకాలు చేశారు.

రకం	ధర పదికిలోలు రూ.
రంగులు	350
మధ్యరకాలు	312
నాసిరకాలు	270



రానున్న 15 నెలల్లో 15 కొత్త సంక్షేమ పథకాలు



ఉపకార వేతనాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, ఛైర్‌పర్సన్‌లు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం రానున్న 15 నెలల్లో 15 సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టడానికి సిద్ధంగా ఉందని స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. గురువారం ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలోని ఫైరాఫీస్ కాలనీలో ఏర్పాటు చేసిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపా పదవీ కాలంలో మరో 15 నెలలు ఉందన్నారు. ఈ సమయంలో ప్రజలు ఊహించనంత అభివృద్ధి పనులు చేస్తామన్నారు. కొత్తకొత్త పథకాలను ప్రవేశపెట్టి ప్రతీ ఇంటికీ ప్రయోజనం కలిగేలా చేస్తామన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి మాట్లాడుతూ అర్హులందరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు ఇస్తున్నామన్నారు. మిగిలిన పోయిన వారు దరఖాస్తులు పెట్టుకుంటే వారికీ ఇస్తామన్నారు. అనంతరం విద్యార్థులకు ఉపకార వేతనాలు, రైతులకు రుణమాఫీ పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణశాఖ అధ్యక్షుడు ఆడారి ఆనంద్‌కుమార్, వైస్ ఛైర్మన్ కొఠారు సాంబ, తెదేపా పట్టణశాఖ ప్రధాన కార్యదర్శి పిట్టా శ్రీను, మళ్ల కొండబాబు, కమిషనర్ వేగి సత్యనారాయణ, టీపీఓ. గౌరు, డీఈఈ సురేష్‌కుమార్, తెదేపా నాయకులు ఆడారి వెంకట్, మున్సిపల్ కౌన్సిలర్‌లు బొడ్డేటి చంద్రరావు, తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎర్రవరం, పాతవీధి సుబ్రహ్మణ్యస్వామి ఆలయాల వద్ద జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఇక్కడ స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

గూండ్రుబిల్లి (ఎలమంచిలి), న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు కోరారు. గురువారం ఎలమంచిలి మండలంలోని గూండ్రుబిల్లి, లక్కవరం గ్రామాల్లో జన్మభూమి గ్రామ సభలు జరిగాయి. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ ఇక్కడ ప్రజలు ఇచ్చిన వినతులు సత్వరం పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఛైర్మన్ విజయబాబు, ఎంపీడీఓ సందీప్, గ్రామ సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆసుపత్రి నిధులు సక్రమంగా ఖర్చు చేయాలి



వైద్యులతో మాట్లాడుతున్న నాయక్

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రిలో అభివృద్ధి నిధలను సక్రమంగా ఖర్చు చేయాలని వైద్య విధాన పరిషత్ జిల్లా కోఆర్డినేటర్ డీటీ. నాయక్ అన్నారు. గురువారం ఆయన ఎలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చిన నిధులు గురించి రికార్డులు పరిశీలించారు. అవసరం ఉన్న పనులకు ఖర్చు చేస్తే రోగులకు ఉపయోగపడుతుందన్నారు. మార్చిలోగా ఖర్చు చేయాలన్ని పనుల గురించి చర్చించారు. అనంతరం ఆసుపత్రిలో వార్డులు తనిఖీ చేశారు. ఆసుపత్రి పరిశుభ్రంగా ఉండటంతో వైద్యులను అభినందించారు. ప్రసూతి సేవలు పెంచాలన్నారు. వైద్యుల చక్కగా వైద్యసేవలు అందిస్తే ఓపీ బాగా పెరుగుతుందన్నారు. మందులకు కొరత లేదన్నారు. చిన్నచిన్న శస్త్రచికిత్సలు ఇక్కడే చేయాలన్నారు. అవసరమైతే నిపుణులైన వైద్యులను బయటనుంచి రప్పించి వారికి వేతనం చెల్లించే వెసులుబాటు ఉందని గుర్తు చేశారు. రోగులతో మాట్లాడారు. వైద్య సేవల గురించి ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు. మందుల గొదామును తనిఖీ చేశారు.

ఉమ్మడి అవసరాలపై స్పందించండి

మడుతూరు (అచ్యుతాపురం), న్యూస్‌టుడే: గ్రామంలో నెలకొన్న ఉమ్మడి సమస్యలు, ప్రజలందరి అవసరాలను జన్మభూమి కార్యక్రమానికి హాజరయ్యే అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు కోరారు. మండలంలో మడుతూరు, ఆవసోమవరం, చీమలాపల్లి గ్రామాలలో గురువారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. ఆవసోమవరంలో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు పాల్గొని ప్రసంగించగా మడుతూరు కార్యక్రమానికి ఎమ్మెల్సీ పప్పల హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ వ్యక్తిగత అవసరాల కోసం ప్రజలు రావడంకంటే గ్రామస్థులు ఉమ్మడి అవసరాలను పరిష్కరించుకోవడానికి ముందుకు రావాలన్నారు. దీంతో స్పందించిన ఎంపీటీసీ సభ్యులు మోటూరు సంజీవ్ మాట్లాడుతూ మడుతూరులో వ్యవసాయ ఆయకట్టు ఉన్నా నీరులేక పొలాలు పండించుకోవడం వీలు కావడం లేదన్నారు. ఆవసోమవరంలో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రజలందరికి మంచిచేయాలనే ఉద్దేశంతోనే తెదేపా ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమాల్లో ఎంపీపీ చేకూరి శ్రీనివాసరాజు, జడ్పీటీసీ సభ్యులు జనపరెడ్డి శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు రాజాన రమేష్‌కుమార్, సర్పంచులు శనివాడ జువ్వాలనాయుడు, మామిడి శివఅప్పారావు, ఎంపీడీఓ బలరాముడు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు

ఇల్లులేని కుటుంబాలకు ఎన్టీఆర్ గృహాలు

మామిడివాడ (రాంబిల్లి), న్యూస్‌టుడే: ఇల్లులేని ప్రతికుటుంబానికి పార్టీలకు అతీతంగా ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకంలో ఇల్లు మంజూరు చేస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. మండలంలో మామిడివాడలో గురువారం నిర్వహించిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచితవైద్య శిబిరాన్ని సందర్శించి బీపీని చూపించుకున్నారు. గర్భిణుల సీమంతం కార్యక్రమంలో పాల్గొని వారిని ఆశీర్వదించారు. చిన్నారులకు అన్నప్రాసన చేశారు. గోకివాడ, మూలజంప గ్రామాల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ప్రత్యేకధికారి శంకరరావు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నం అనిత, మార్కెట్ కమిటీ ఛైర్మన్ దూళి రంగనాయకులు, ప్రత్యేకధికారి శంకరరావు, తహసీల్దారు మహేశ్వరరావు,ఎంపీడీఓ పి. నిర్మల, తెదేపా మండల కమిటీ అధ్యక్షుడు వి. దిన్నుబాబు, ఈఓఆర్డీ పి. పద్మజ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



చిన్నారులకు అన్నప్రసన్న చేస్తున్న ఎమ్మెల్యే రమేష్‌బాబు

రాలీలు.. ముగ్గుల పోటీలు

పాఠశాలల్లో జన్మభూమి సందడి

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: మండలంలో వివిధ ప్రభుత్వ పాఠశాలలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాలు సందడిగా జరిగాయి. గురువారం చీమలాపల్లి, కొండకర్ల, హరిపాలెం, పూడిమడక, స్థానిక గురుకుల పాఠశాలలో విద్యార్థులు అవగాహన ర్యాలీలు, మానవహారాలు పండగ వాతావరణంలో నిర్వహించారు. హరిపాలెం ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. చీమలాపల్లి ఆదర్శ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు సీమాంధ్ర జిల్లాలతో కూడిన మ్యాపుకు అందమైన రంగులను వేసి జైజన్మభూమి నినాదాన్ని రాశారు. పూడిమడకలో సర్పంచి మేరుగు కొండమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీని నిర్వహించారు. స్థానిక ఏపీ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులు పాఠశాల నుంచి స్థానిక కూడలి వరకు ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వై. జగదీశ్వరరావు, పీఈటీ ధర్మిరెడ్డి రాజు, నాయకులు మేరుగు బాపునాయుడు, మామిడి శివఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రాంబిల్లి, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీలు నిర్వహించారు. పంచదార్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. సత్యనారాయణరాజు, కస్తూరిబా బాలికా విద్యాలయం ప్రత్యేకధికారిణి ఎస్. ఉమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మునగపాక, న్యూస్‌టుడే: వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొని స్వచ్ఛభారత్‌లో భాగస్వాములు కావాలని కోరుతూ మునగపాక జిల్లాపరిషత్తు ఉన్నతపాఠశాల విద్యార్థులు గురువారం మునగపాకలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాండ్రేగుల వెంకట సూర్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



చీమలాపల్లిలో ముగ్గుకు రంగులు అద్దుతున్న విద్యార్థినులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

వాడ్రాపల్లి, నాగవరం (మునగపాక), న్యూస్‌టుడే: అర్హులైన ప్రతీ కుటుంబానికి నేరుగా సంక్షేమపథకాలు అందజేసేందుకే రాష్ట్రప్రభుత్వం జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహిస్తుందని ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఎం. జి. ఎస్ ప్రసాదు కోరారు. మండలంలోని వాడ్రాపల్లి, నాగవరం గ్రామాల్లో గురువారం జన్మభూమి- మా ఊరు కార్యక్రమాలను నిర్వహించారు. వాడ్రాపల్లి సదస్సులో పాల్గొన్న ప్రసాదు మాట్లాడుతూ గత జన్మభూమిలో ప్రజలు చేసుకొన్న దరఖాస్తులన్నింటినీ పరిశీలించి ఈ జన్మభూమి కార్యక్రమంలో అర్హత ఉన్నవారందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు, పక్కా గృహాలు మంజూరు చేస్తున్నామన్నారు. అనంతరం నాగవరంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో అర్హులైనవారికి సంక్షేమపథకాలు అందజేశారు. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మండల వైద్యాధికారి బి. అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. గర్భిణులకు సీమంతాలు చేశారు. సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కె. శ్రీనివాసరావు, ఎంపీడీఓ డి. శాంతలక్ష్మి, తహసీల్దార్ జి. రాంబాబు, ఎంఈఓ ఎస్. ఎస్. పద్మావతి, మాజీ ఎంపీపీ ఆడారి మంజు, జన్మభూమి కమిటి సభ్యులు మళ్ల వరహా నరశింగరావు, మళ్ల శేషు, కాండ్రేగుల నూకఅప్పారావు, నాగవరం సర్పంచి అప్పికొండ సన్యాసిరావు, పాలిపిని అప్పారావు, ఇందలి రమణ పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న నియోజకవర్గ ప్రత్యేక అధికారి ప్రసాదు

శాంతి భద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాల వితరణ

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం రూ. 5 లక్షల సొంత నిధులతో సీసీ కెమెరాలు కొనుగోలు చేసి పోలీసులకు అందిస్తున్నానని తెదేపా పట్టణశాఖ అధ్యక్షుడు ఆడారి ఆనంద్‌కుమార్ చెప్పారు. గురువారం ఆయన పట్టణ పోలీస్ స్టేషన్‌లో పోలీసు అధికారులను కలిశారు. శాంతి భద్రతల పరిరక్షణకు తనవంతు సాయంగా వీటిని అందిస్తున్నానన్నారు. ఎలమంచిలిలో బుధవారం శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై కూరగాయల వ్యాపారి దాడి చేసిన సంఘటనపై ఇరువర్గాల వారితో మాట్లాడారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు తగ్గుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెదేపా నాయకులు ఆడారి శ్రీధర్ తదితరులు ఉన్నారు.



పోలీసులతో మాట్లాడుతున్న ఆడారి ఆనంద్‌కుమార్

ఘనంగా బ్రెయిలీ జయంతి

అనకాపల్లి పట్టణం: పట్టణంలో బ్రెయిలీ జయంతి వేడుకలు గురువారం జరిగాయి. విభిన్న ప్రతిభావంతుల సంఘ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రతిభ చూపిన దివ్యాంగులను సత్కరించారు. కార్యక్రమంలో సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు వీరుయాదవ్, దివ్యాంగుల హక్కుల పోరాట సమితి గ్రామీణ జిల్లా అధ్యక్షులు డి. రాము, అంధుల అసోసియేషన్ సంఘ అధ్యక్షుడు కె. వెంకటేశ్వరావు పాల్గొన్నారు. అంతకు ముందు బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఆమ్‌ఆద్మీపార్టీ ఆధ్వర్యంలో పలువురు దివ్యాంగులకు వస్త్రాలు పంపిణీ చేశారు.

పాడేరు

పరిశోధనా స్థానం ఉద్యోగుల బదిలీ

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక వ్యవసాయ పరిశోధనా స్థానంలో పనిచేస్తున్న ఇద్దరు ఉద్యోగులు బదిలీ అయ్యారు. వ్యవసాయ విస్తరణ అధికారి బాబూరావుదొర పశ్చిమగోదావరి జిల్లా విజయరాయి పరిశోధనా స్థానానికి, కార్యనిర్వహణ అధికారిగా పనిచేస్తున్న రామకృష్ణ అనకాపల్లి పరిశోధనా స్థానానికి బదిలీపై వెళ్లారు. వీరి స్థానంలో అభినందనరెడ్డి, వెంకటరావు గురువారం విధుల్లో చేరారు.

విద్యార్థులకు అభినందన సభ

పాడేరు: గతేడాది పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు స్థానిక గురుకుల కళాశాల ప్రాంగణంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో గురువారం అభినందన సభ జరిగింది. వనవాసీ కళ్యాణాశ్రమ్ విద్యా ప్రముఖ్ రామచంద్రయ్య, జి.మాడుగుల కళాశాల ప్రిన్సిపల్ సింహాచలం నాయుడు, విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. ఏపీఆర్ వైస్ ప్రిన్సిపల్ అప్పారావు, ఏబీవీబీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాత్రుడు, కన్వీనర్ సత్యనారాయణ, పాడేరు పట్టణ అధ్యక్షుడు సంజీవ్, కార్యదర్శి కొండబాబు, సభ్యులు ఆనంద్, సింహాచలం పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

కిటుమల గ్రామసభలో ఎమ్మెల్యే ఈశ్వరి



కిటుమల సభలో రుణమాఫీ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ఈశ్వరి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి చెప్పారు. కిటుముల, అంజలిశనివారం పంచాయతీల్లో జన్మభూమి గ్రామసభలు గురువారం జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ కిటుముల పంచాయతీలో 48 మంది గిరిజనులకు రూ.7.5 లక్షల మేర రుణమాఫీ జరిగిందన్నారు. 1160 మందికి చంద్రన్న బీమా పథకం, 153 ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేసినట్లు చెప్పారు. 608 మరుగుదొడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని, 80 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. రూ.42 లక్షలతో సీసీ రహదారులను నిర్మిస్తున్నామన్నారు. జాజుల పాలెం నుంచి అంజలీశనివారం వరకు రహదారి నిర్మాణానికి రూ.3 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. ఎంపీపీ మచ్చమ్మ, సర్పంచి లక్ష్మీ, తెదేపా నాయకులు లక్ష్మణరావు, ప్రసాద్, సత్యనారాయణ, సుబ్బారావు, అధికారులు పాల్గొన్నారు. అంజలిశనివారం పంచాయతీకి రహదారి నిర్మించని కారణంగా జన్మభూమి కార్యక్రమాన్ని బహిష్కరించినట్లు సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బోనంగి చిన్నయ్యపడాల్ చెప్పారు. ఐదేళ్లుగా రహదారి నిర్మించకుండా వదిలేశారని, ఎమ్మెల్యే హాజరవుతున్న గ్రామసభను మాజీ సర్పంచి బెన్నలింగంతో కలిసి బహిష్కరించామన్నారు.

కొయ్యూరు: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి పార్వతమ్మ అన్నారు. పెదమాకవరం, కినపర్తి, బాలారం, బకులూరు గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. ఎంపీపీ సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యుడు శ్రీరామ్మూర్తి, ఏఎంసీ ఛైర్మన్ చిట్టిబాబు, తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో ఇమ్మానుయేల్ ప్రభుత్వ పథకాలను వివరించారు. కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను లబ్ధిదారులను పంపిణీ చేశారు. గర్భిణులకు సీడీపీవో గౌతమి సామూహిక సీమంతం నిర్వహించారు. సర్పంచులు రాజులమ్మ, చిన్నయ్య, చిన్నమ్ములు, లక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు అక్కయమ్మ, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

మన్యంలో ఈనాడు

***కొయ్యూరు:** ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి కొయ్యూరు మండలంలో పర్యటిస్తారు. నడింపాలెంలో జరిగే జన్మభూమి మాఊరు గ్రామసభల్లో పాల్గొంటారు.*

మోదపల్లి వాసుల బైఠాయింపు

పాడేరు పట్టణం: సమస్యలు పరిష్కరించని గ్రామసభలు వద్దంటూ మోదపల్లి గ్రామస్థులు జన్మభూమి కార్యక్రమాన్ని బహిష్కరించారు. వంట్లమామిడి, గుత్తులపుట్టు, జి.కొత్తూరు, మోదపల్లి పంచాయతీల్లో తహసీల్దార్, ఎంపీడీవో ఆధ్వర్యంలో గ్రామసభలు జరిగాయి. మోదపల్లి పంచాయతీలో ఎంపీడీవో మధుమోహన్‌కుమార్ అధ్యక్షతన జరిగిన గ్రామసభకు స్థానికులు ఒక్కరూ హాజరుకాలేదు. సమస్యలను పరిష్కరించడంలో అధికారులు జాప్యం చేస్తున్నారంటూ మాజీ మంత్రి మణికుమారి, తెదేపా ఎస్టీ సెల్ అధ్యక్షుడు బొర్రా నాగరాజు ఎదుట వార్డు సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామసభను ముగించుకుని వెళ్తున్న అధికారుల వాహనాలను గ్రామస్థులు అడ్డుకున్నారు.

బాక్సైట్ తవ్వకాల రద్దుకు డిమాండు

గూడెంకొత్తవీధి: బాక్సైట్ తవ్వకాలకు సంబంధించిన అనుమతులను రద్దు చేయాలని దామనాపల్లి సర్పంచి రామకృష్ణ డిమాండ్ చేశారు. వంచుల జన్మభూమి గ్రామసభలో బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనుమతులు రద్దు చేయాలని కోరుతూ తహసీల్దారు చిరంజీవి పడాల్‌కు వినతిపత్రం ఇచ్చారు. సర్పంచి కాంతమ్మ, వైకాపా నాయకులు జోగిరాజు, రాజేష్, చిన్నబ్బాయి, ప్రసాద్ పాల్గొన్నారు.



బాలారం సభలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి పార్వతమ్మ



వంచుల సభలో తహసీల్దారు చిరంజీవిపడాల్‌కు వినతిపత్రం ఇస్తున్న వైకాపా నాయకులు

లేటరైట్ తవ్వే యత్నాలను విరమించుకోవాలని లేఖలు

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: జడుమూరులో లేటరైట్ తవ్వకాలు చేపట్టే యత్నాలను విరమించుకోవాలని మాజీ సర్పంచి ఊలం బంగారయ్య, స్థానికులు డిమాండ్ చేశారు. కలెక్టరు, ఐటీడీఏ పీవో, సబ్ కలెక్టరు, తహసీల్దారుకు గురువారం ఈ మేరకు లేఖలు రాశారు. జడుమూరుకు సమీపంలోని కన్నతల్లి మొట్ట కొండలో 1994లో ఐటీడీఏ సిల్వర్‌ఓక్ మొక్కలు పెంచేందుకు ఒక్కో కుటుంబానికి 1.32 ఎకరాల చొప్పున 32 కుటుంబాలకు లాటరీ పద్ధతిలో ఎంపిక చేసి ఇచ్చారన్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో కాఫీ తోటలు సాగు చేస్తూ స్థానికులు జీవనం సాగిస్తున్నారని చెప్పారు. రొంపుల గ్రామానికి చెందిన పోతురాజు చంటిబాబు పేరుతో మైనింగ్ వ్యాపారులు కన్నతల్లి మెట్టలో లేటరైట్ తవ్వకాలకు ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. తవ్వకాల ప్రయత్నాలను నిలిపివేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, లేకుంటే ఆందోళనలు చేస్తామని స్పష్టం చేశారు.

పూర్తి కాని చల్లాయి రహదారి

చింతపల్లి, న్యూస్‌టుడే: కొమ్మంగి పంచాయతీ చల్లాయి రహదారి నాలుగేళ్లుగా అసంపూర్తిగా దర్శనమిస్తోంది. ఆర్‌అండ్‌బీ రహదారి నుంచి రౌరింతాడ మీదుగా చల్లాయి వరకు రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రూ.1.80 కోట్లు మంజూరు చేసింది. గుత్తేదారు పనులను మధ్యలో వదిలేశారు. అప్పటి నుంచి రహదారి నిర్మాణం అసంపూర్తిగా ఉండిపోయింది. సంబంధిత అధికారులు స్పందించి నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.



రహదారి పక్కన కంకర కుప్పలు

జీడిమామిడి తోటలకు తెగుళ్ల బెడద

కొయ్యూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలో సాగవుతున్న జీడిమామిడి తోటలకు తెగుళ్లు సోకుతున్నాయి. కొయ్యూరు మండలంలో 30 వేల ఎకరాలకుపైగా జీడిమామిడి తోటలు విస్తరించి ఉన్నాయి. తోటల్లో ఇప్పుడిప్పుడే పూత వస్తోంది. బకులూరు, ఆడాకుల, కొమ్మిక పంచాయతీ పరిధిలోని తోటలకు తెగుళ్లు సోకాయి. లేత చిగురు, పూత ఉన్న చోట మొక్కలు ఎండిపోతున్నాయని రైతులు చెబుతున్నారు. ఉద్యాన శాఖాధికారులు స్పందించి తెగుళ్ల నివారణ చర్యలను తెలియజేయాలని కోరుతున్నారు.



కంఠారం సమీపంలో తెగులు సోకిన తోట



చలి నేపథ్యంలో జనసంచారం లేని చింతపల్లి కూడలి

వణికిస్తున్న చలితో నిర్మానుష్యం

చింతపల్లి, న్యూస్‌టుడే: చింతపల్లిలో చలి తీవ్రత మళ్లీ పెరిగింది. జనవరి ప్రారంభంలో అల్పపీడనం కారణంగా మబ్బులు అలుముకుని చలి తీవ్రత తగ్గింది. రెండు రోజులుగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. గురువారం ఉదయం చలి తీవ్రత బాగా పెరిగింది. ఐదు డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో ఉదయం వేళల్లో బయటకు రావడానికి జనం వెనకాడుతున్నారు. ఉదయం వేళ చింతపల్లి కూడలి నిర్మానుష్యంగా దర్శనమిచ్చింది.

రాజేంద్రపాలెంలో చెంబుకు శవయాత్ర

కొయ్యూరు, న్యూస్‌టుడే: బహిరంగ మల విసర్జనను నిరసిస్తూ కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం గ్రామంలో స్థానిక మహిళలు గురువారం చెంబుకు శవయాత్ర నిర్వహించారు. ప్లాస్టిక్ చెంబులను చూపుతూ బహిరంగ మలవిసర్జన వద్దు.. అందరం మరుగుదొడ్లు నిర్మించుకుందామంటూ నినాదాలు చేశారు. సర్పంచి కృష్ణకుమారి మాట్లాడుతూ.. ప్రభుత్వం మహిళ ఆత్మగౌరవాన్ని మరింత ఇనుమడింపజేసేందుకు మరుగుదొడ్ల నిర్మాణాలను ప్రోత్సహిస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకుని ఓడీఎఫ్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు సహకారం అందించాలని కాకరపాడు గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల వైస్ ప్రిన్సిపల్ వరలక్ష్మి కోరారు. మర్రివాడ, మూలపేట గ్రామాల్లోనూ స్థానికులు ర్యాలీలు నిర్వహించారు. వీఆర్వో హంసాదేవి, వీఆర్పీ ప్రసాద్, అధ్యాపకులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.



రాజేంద్రపాలెంలో ర్యాలీగా వస్తున్న మహిళలు

పాడేరు

వెంకట రమణ
ఒక్క క్షణం

104 సమాచారం

పాడేరు పట్టణం: మినుములూరు పీహెచ్‌సీ పరిధిలో శుక్రవారం ఉదయం కుజ్జెలి పంచాయతీ డి.మోదపుట్టు, ఎ.మోదపుట్టు, ఇసుకల, మధ్యాహ్నం గెడ్డంపుట్టు గ్రామంలో సంచార వైద్య సిబ్బంది వైద్య సేవలు అందిస్తారు. హుకుంపేట పీహెచ్‌సీ పరిధిలో మూలియపుట్టు పంచాయతీ బీరం, బర్మన్‌గుడ గ్రామాల్లో ఉదయం, పాటిమామిడి పరిసర గ్రామాల్లో మధ్యాహ్నం వైద్య సేవలు కొనసాగుతాయి.

స్వచ్ఛతపై విద్యార్థుల ర్యాలీ



జి.మాడుగుల మండల పరిషత్తు కార్యాలయం ఎదుట మానవహారంగా విద్యార్థులు

పాడేరు, న్యూస్‌టుడే : జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా పాడేరు పట్టణంలో విద్యార్థులు గురువారం స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. జూనియరు కళాశాల, గురుకుల కళాశాల, ప్రైవేటు కళాశాలల విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. అంబేడ్కర్ కూడలి నుంచి సినిమా హాల్ సెంటర్ మీదుగా ఐటీడీఏ, ఆర్టీసీ కాంప్లెక్సు వరకు ర్యాలీ సాగింది.

జి.మాడుగుల: బహిరంగ మల విసర్జనను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను నిర్మించుకోవాలని ఎంపీపీ వరహాలమ్మ సూచించారు. కొత్తూరు గురుకుల కళాశాల, పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులు స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. జి.మాడుగులలోని మూడు రోడ్ల కూడలి మీదుగా మండల పరిషత్తు కార్యాలయానికి చేరుకుని అక్కడ మానవహారంగా ఏర్పడ్డారు. సర్పంచి రహిమాన్, తహసీల్దార్ పంతులు, ఎంపీడీవో ప్రేమాకరరావు, అధికారులు పాల్గొన్నారు.

చింతపల్లి గ్రామీణం: చింతపల్లి డిగ్రీ కళాశాల విద్యార్థులు చౌడుపల్లి పంచాయతీ కేంద్రంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. ప్రిన్సిపల్ శ్రీనివాసపాత్రుడు ఆధ్వర్యంలో కాలువలు, వీధులను శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లారు. రహదారికి ఇరువైపులా తుప్పలను తొలగించారు. గ్రామ కార్యదర్శి వెంకటరమణ, ప్రోగ్రాం అధికారి గణేష్ పాల్గొన్నారు.

సీలేరు: దుప్పులవాడలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ అధికారి శ్రీను, ప్రిన్సిపల్ రాము, వైద్య సిబ్బంది త్రిమూర్తులు, రాజు పాల్గొన్నారు.



చౌడుపల్లిలో పరిసరాలను శుభ్రం చేస్తున్న చింతపల్లి డిగ్రీ కళాశాల విద్యార్థులు

పల్లె కబుర్లు

పాడేరు పట్టణం: పోలీసుల అదుపులో ఉన్న బాకూరు కోటేశ్వరరావును వెంటనే విడుదల చేయాలని గిరిజన, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండు చేశారు. పాడేరులోని గిరిజన సంఘ కార్యాలయంలో గురువారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. నాగరాజు, సుందరరావు, లక్ష్మణ్, శ్రీను, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పాడేరు పట్టణం: ఇరడాపల్లి పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు రెండు రోజులుగా కోడిగుడ్ల పంపిణీ నిలిచిపోయింది. అధికారులు స్పందించి గుడ్ల పంపిణీని పునరుద్ధరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

పాడేరు పట్టణం: ఇరడాపల్లి పంచాయతీ ఇ-కొత్తూరు ప్రాథమిక పాఠశాల కొద్దిరోజులుగా తెరచుకోవడం లేదు. ఉపాధ్యాయులు రాకపోవడంతో విద్యార్థులు రోజూ పాఠశాలకు వచ్చి తిరిగి వెళ్తున్నారని గ్రామస్థులు చెబుతున్నారు.

గూడెంకొత్తవీధి: పెద్ద అగ్రహారంలో వ్యాధులతో పశువులు మృత్యువాత పడుతున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. నెలల రోజుల వ్యవధిలో 30 పశువులు మృతిచెందాయన్నారు. గ్రామంలో వైద్యశిబిరం నిర్వహించాలని కోరుతున్నారు.

జి.మాడుగుల: బోయ వాల్మీకులను ఎస్టీల్లో చేర్చే విషయంపై కేంద్ర ఎస్టీ కమిషన్‌తో చర్చిస్తామని కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు లోకుల గాంధీ చెప్పారు. సింగర్భ పంచాయతీ ఎం.నిట్టాపుట్టులో గురువారం ఆయన పర్యటించారు. మాజీ సర్పంచి ప్రసాద్, ఈశ్వరరావు, రాజు, వెంకటరమణ, నారాయణమ్మ, పుష్పలత, ప్రియాంక, చిలకమ్మ పాల్గొన్నారు.

జి.మాడుగుల: జన్మభూమి కార్యక్రమం వల్ల ప్రజలకు ఒరిగిందేమి లేదని మాజీ ఎంపీపీ వెంకటగంగరాజు అన్నారు. గతంలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభల్లో వచ్చిన వినతులను అధికారులు పక్కన పడేశారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న జన్మభూమి గ్రామసభల్లో స్థానికులు ప్రజాప్రతినిధులు, అధికారులను నిలదీయడం ప్రభుత్వ పాలనకు అద్దం పడుతోందన్నారు.

జి.మాడుగుల: జి.మాడుగుల పంచాయతీ సాడేకు గ్రామానికి చెందిన కోటా గంగయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబానికి రూ.5 వేలు చెక్కును సర్పంచి రహిమాన్ గురువారం అందజేశారు. వెలుగు ఏపీఎం నీలాచలం, సిబ్బంది పాల్గొన్నారు.

సీలేరు: సంక్రాంతి సెలవుల్లో జెన్‌కో ఉద్యోగులు, స్థానికులు ఎవరైనా ఊరెళ్తే పోలీసు స్టేషన్‌లో సమాచారం అందించాలని ఎస్సై విభూషణరావు కోరారు. చోరీల నియంత్రణలో భాగంగా తాళం వేసి ఉన్న ఇళ్లపై ప్రత్యేక నిఘా పెడతామన్నారు.

పాడేరు: కమిటీలు, గ్రామ సభల తీర్మానాలు లేకుండా ప్రభుత్వం ఏకపక్షంగా బోయ వాల్మీకులను ఎస్టీలో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానించడం దారుణమని పౌర హక్కుల సంఘం జిల్లా సంయుక్త కార్యదర్శి జవ్వాది సూర్యనారాయణ అన్నారు. జన్మభూమి గ్రామసభల్లో ఇందుకు వ్యతిరేకంగా తీర్మానాలు చేసి ప్రభుత్వానికి నివేదించాలని అధికారులను, ప్రజాప్రతినిధులను డిమాండు చేశారు.

పాడేరు: పార్టీ ఫిరాయించి అధికార తెదేపాలో చేరిన ఎమ్మెల్యే ఈశ్వరి నైతికతను నిరూపించుకునేందుకు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ప్రజాతీర్పు కోరాలని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు దేముళ్లు డిమాండు చేశారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు.

జీసీసీకి కాఫీ విక్రయాలతో మేలు

గూడెంకొత్తవీధి: కాఫీ గింజలను జీసీసీకి విక్రయించడం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని గూడెంకొత్తవీధి శాఖ మేనేజరు రాజు చెప్పారు. కుంకంపూడి, చెరకుంపాలెం, వాడమామిడి, ఈతరొబ్బలు, సాగులు, బూసులు, కంపుమానుపాకలు, తీములబంద రైతులతో గురువారం సమావేశమయ్యారు. కాఫీ విక్రయాలకు జీసీసీ బ్రెజిల్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. సేంద్రియ కాఫీని బ్రెజిల్‌కు విక్రయించడం ద్వారా మంచి ధర వచ్చే అవకాశం ఉందన్నారు. మొదటి విడతగా రొబస్టా రకం కాఫీ కేజీ రూ.43, పార్చ్‌మెంట్ రకం కేజీ రూ.80 చొప్పున కొనుగోలుకు అపెక్స్ కమిటీ ధర నిర్ణయించిందన్నారు. ఒకే విడతలో రైతులకు చెల్లింపులు చేయనున్నట్లు పేర్కొన్నారు. కాఫీ విక్రయాలు పూర్తయిన తర్వాత వచ్చిన లాభాలను రెండో విడతలో చెల్లిస్తామన్నారు. జీసీసీ గోదాము పర్యవేక్షకుడు హేమంత్, తెదేపా జిల్లా కార్యదర్శి మహేష్, సేల్స్‌మెన్ నర్సింగరావు పాల్గొన్నారు.

వారపు సంతలకు సంక్రాంతి శోభ

చింతపల్లి: వారపు సంతలు సంక్రాంతి శోభను సంతరించుకున్నాయి. ప్రతిరోజూ మన్యంలో ఎక్కడో ఒకచోట వారపుసంతలు జరుగుతూనే ఉంటాయి. చింతపల్లి మండలంలో ఆదివారం కోరుకొండ, సోమవారం అన్నవరం, మంగళవారం లోతుగెడ్డ కూడలి, బుధవారం చింతపల్లి, గురువారం లంబసింగిలో వారపుసంతలు జరుగుతాయి. గిరిజనులు అన్ని అవసరాలకూ సంతలపైనే ఆధారపడతారు. అటవీ, వ్యవసాయ ఉత్పత్తులను సంతలకు తీసుకువచ్చి వ్యాపారులకు విక్రయిస్తుంటారు. ఆ మొత్తంతో అవసరమైన వస్తువులను కొనుగోలు చేస్తారు. సంక్రాంతికి ముందు జరిగే సంతలు వస్త్ర దుకాణాలు, అలంకరణ సామగ్రితో కళకళలాడుతున్నాయి. గిరిజన మహిళలు పెద్దఎత్తున కొనుగోళ్లు చేస్తుండటంతో సంతలన్నీ సందడిగా కనిపిస్తున్నాయి.



అలంకరణ వస్తువులను కొనుగోలు చేస్తున్న మహిళలు

పండుటాకులకూ తప్పని పడిగాపులు

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి మాఊరు గ్రామసభల్లో పండుటాకులకు పడిగాపులు తప్పడం లేదు. పంచాయతీల వారీగా నిర్వహిస్తున్న జన్మభూమి గ్రామసభల్లోనే సామాజిక పింఛన్లను పంపిణీ చేస్తున్నారు. ప్రతి నెలా మొదటి వారంలో పింఛన్ల పంపిణీ జరుగుతుంది. లబ్ధిదారులు ఆయా పంచాయతీ కేంద్రాలకు వచ్చి పింఛన్లను తీసుకునే వారు. ఈ నెల 2 నుంచి జన్మభూమి గ్రామసభలు ప్రారంభమయ్యాయి. గ్రామ సభలకు జనసమీకరణ చేపట్టడంలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పథకంలో పింఛన్లు పొందుతున్న వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులను పంచాయతీ కార్యదర్శులు గ్రామసభలకు రప్పిస్తున్నారు. వీరందరికీ గ్రామసభ ముగిసిన తర్వాత పింఛన్లను పంపిణీ చేస్తామంటూ అధికారులు చెబుతున్నారు. దీంతో వృద్ధులు ఉదయాన్నే గ్రామసభలకు వచ్చి పూర్తయ్యే వరకూ నిరీక్షించాల్సి వస్తోంది. ఉదయం చలి, మధ్యాహ్నం ఎండ కారణంగా వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామసభలకు హాజరైతే పింఛను సొమ్ము చేతికి అందుతున్న ఆశతో వృద్ధులు ఓపిగ్గా ఎదురుచూస్తున్నారు. పాడేరు మండలం చింతలవీధి పంచాయతీ పరిధిలోని వృద్ధులు గురువారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పంచాయతీ కార్యదర్శి కోసం ఎదురుచూసి ఆయన రాకపోవడంతో వెనుదిరిగారు.

– న్యూస్‌టుడే, చింతపల్లి, పాడేరు పట్టణం



చింతపల్లిలో పింఛన్ల కోసం వచ్చిన వృద్ధులు

మృత శిశువు జననం

గూడెంకొత్తవీధి: చింతపల్లి సామాజిక ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం కారణంగా శిశువు మృతి చెందిందని శిశువు తండ్రి సాగిన కుమారస్వామి గురువారం ఆరోపించారు. రింతాడ పంచాయతీ ఏబులం గ్రామానికి చెందిన ఈశ్వరమ్మను ప్రసవం కోసం చింతపల్లి ఆసుపత్రికి తీసుకువెళ్లామన్నారు. పరీక్షించిన వైద్యులు అప్పుడే ప్రసవం జరగదని చెప్పి ఐరన్ మాత్రలు ఇచ్చి ఇంటికి పంపారన్నారు. ఇంటికి వచ్చిన తర్వాత మళ్లీ నొప్పులు రావడంతో ఆసుపత్రికి వెళ్లగా మృత శిశువు జన్మించిందని వాపోయారు.

ఏపీటీఎఫ్ డైరీ ఆవిష్కరణ

గూడెంకొత్తవీధి: ఏపీటీఎఫ్ డైరీని తహసీల్దారు చిరంజీవిపడాల్ ఎంపీడీవో రవిరత్నకుమార్ గురువారం ఆవిష్కరించారు. ఎన్జీవో సంఘ మండల అధ్యక్షుడు కిశోర్‌చంద్ర, ఏపీటీఎఫ్ మండల అధ్యక్షుడు రెడ్డి వెంకటేశ్వర్లు, ఎంపీయూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాళేశ్వరరావు, సంఘ ప్రతినిధులు పావని, రవి, లక్ష్మి, చిన్నయ్యదొర, మల్లేశ్వరరావు, జ్యోత్స్న, సురేష్, ఆర్ఐలు సత్యనారాయణ, గంతన్న పాల్గొన్నారు.

చింతపల్లి గ్రామీణం: ఏపీటీఎఫ్ దైనందిని, క్యాలెండర్‌ను ఎంఈవో ప్రసాద్ గురువారం ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు చిట్టినాయుడు, శశికుమార్, గంగరాజు పాల్గొన్నారు.

కనరూ.. తాగునీటి వెతలు!

తాగేది గరళమని.. ఆరోగ్యాన్ని హరిస్తుందని వారికి తెలుసు. గత్యంతరం లేని పరిస్థితుల్లో కలుషిత జలాలనే తాగునీటి అవసరాలకు వినియోగిస్తున్నారు పాడేరు మండలం ఇరడాపల్లి పంచాయతీ ఇ-కొత్తూరు గ్రామస్థులు. రక్షిత తాగునీటి పథకం మోటారు మరమ్మతుకు గురవడం, సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామంలో తాగునీటి సమస్య నెలకొంది. గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఊట గెడ్డలను ఆశ్రయించి వారంతా తాగునీటి అవసరాలను కలుషిత నీటిని వడగట్టి తెచ్చుకుంటున్నారు. జన్మభూమి కార్యక్రమంలో పాల్గొనేందుకు గ్రామాలకు వస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు సమస్య తీవ్రతను పరిశీలించి మోటారు మరమ్మతుకు చర్యలు చేపట్టాలని ఇ-కొత్తూరు గ్రామస్థులు కోరుతున్నారు.



– న్యూస్‌టుడే, పాడేరు పట్టణం

మాడుగుల

వెండితెర

శ్రీసాయిలక్ష్మి: అనుక్షణం, సాయిలక్ష్మి: ఎంసీఏ
సాయిసిరి మాక్స్: ప్రాజెక్టు జెడ్
ఎల్‌కె.పూర్ణా: హలో
రవిటాకీస్(కొత్తకోట): 2 కంట్రీస్
శ్రీ వెంకటేశ్వర(రావికమతం): ఎంసీఏ
కనకరత్నం(మాడుగుల): ఒక్క క్షణం

గ్యాస్ సమాచారం

చోడవరం: స్థానిక పుష్కల గ్యాస్ ఏజన్సీ నుంచి సిలెండర్లు శుక్రవారం చోడవరం, ఖండేపల్లి, చుక్కపల్లి, అర్జునగిరి, తురువోలు, చీడికాడ గ్రామాల వినియోగదారులకు పంపిణీ చేస్తారు.

నేడు అప్పలరాజుపురంలో వాసవిక్లబ్ సమావేశం

చీడికాడ, న్యూస్‌టుడే: మండలంలోని అప్పలరాజుపురంలో శుక్రవారం వాసవిక్లబ్ మండల సమావేశం నిర్వహించనున్నట్లు ఆ క్లబ్ మండల శాఖ అధ్యక్షుడు పుట్టా వెంకటేశ్వరరావు చెప్పారు. మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహించే సమావేశానికి వాసవిక్లబ్ సభ్యులందరూ హాజరు కావాలని ఆయన కోరారు.

మేడిచర్ల(కె.కోటపాడు), న్యూస్‌టుడే

ఫలితాల మాదిరిగానే సమస్యల్లోనూ మొదటిస్థానంలో నిలుస్తోంది మండలంలోని మేడిచర్ల ఉన్నత పాఠశాల. ఈ ప్రాంతీయుల కోరిక మేరకు ఇక్కడ ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేశారు. ఇక్కడి ఉపాధ్యాయుల చక్కని విద్యాబోధనతో నూరు శాతం ఫలితాలు వస్తున్నాయి. అయితే ఇదే పాఠశాలను అనేక సమస్యలు పట్టిపీడిస్తున్నాయి.



మేడిచర్ల ఉన్నత పాఠశాల

ఫలితాల్లోనే కాదు... సమస్యల్లోనూ ప్రథమమే!


మేడిచర్ల ఉన్నత పాఠశాల పరిస్థితి

ఉన్నతపాఠశాల ఆవరణలో తుప్పలు బలిసి ఉన్నాయి. ప్రహరీ లేని కారణంగా దీన్ని బహిర్భూమిగా వాడుతున్నారు. కొంతమేర ప్రహరీ ఉన్నప్పటికీ కొత్త భవనాన్ని నిర్మించేందుకు అవసరమైన సామగ్రిని తరలించేందుకు ఉన్న ప్రహరీని గుత్తేదారు కూల్చివేశారు. భవన నిర్మాణం పనులు పూర్తయినా ఆ గుత్తేదారుడు కూల్చివేసిన ప్రహరీని తిరిగి నిర్మించలేదు. కొత్తగా నిర్మించిన భవనానికి ఇంకా కొన్ని పనులు చేయాల్సి ఉంది. మరుగుదొడ్లు ఉన్నప్పటికీ వీటి తలుపులు దెబ్బతిన్నాయి. పాఠశాలకు అవసరమయ్యే నీటిని అందించేందుకు బోరు ఉన్నా పైపులైను దెబ్బతినడంతో విద్యార్థులకు అవసరమయ్యే నీరు లభించడం లేదు. మరుగుదొడ్లకు నీటి సదుపాయం లేకపోవడంతో విద్యార్థులు వీటిని వినియోగించడం మానేశారు. దూరంగా పంట పొలాలకు వెళ్లి అత్యవసరాలను తీర్చుకుంటున్నారు. తెలుగు ఉపాధ్యాయుడి పోస్టు ఖాళీగా ఉంది. తొలుత నుంచి వ్యాయామోపాధ్యాయుల పోస్టు ఖాళీగా ఉంది.

అన్నింటా రాణిస్తున్న విద్యార్థులు

మేడిచర్లలో ఉన్నత పాఠశాలను ప్రారంభించిన నాటి నుంచి పదో తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణతను సాధిస్తున్నారు. మిగిలిన తరగతులలోనూ విద్యార్థులు చదువులో బాగా రాణిస్తున్నారు. వ్యాయామోపాధ్యాయుడు లేనప్పటికీ ఇక్కడి విద్యార్థులు జిల్లా జోనల్‌స్థాయిలో జరిగిన ఆటల పోటీల్లో రాణిస్తూ పతకాలు సాధిస్తున్నారు. ఒక విద్యార్థి ఇటీవల ట్రిపుల్ ఐటీ సీటు సాధించాడు. ప్రస్తుతం 66మంది విద్యార్థులు ఇక్కడ ఆరు నుంచి పదో తరగతి వరకు చదువుచున్నారు. దేవరాపల్లి మండలం కొత్తపెంటలోని ఉన్నత పాఠశాలను ఎత్తివేయడంతో ఇక్కడి విద్యార్థులంతా మేడిచర్ల ఉన్నత పాఠశాలలో ప్రవేశం పొంది ఇక్కడే చదువుతున్నారు. ప్రస్తుతం వీరంతా ఇతర వాటిలోను రాణిస్తున్నారు.

విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు



సమస్యలు ఎక్కువగా ఉండటం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మొత్తం సమస్యలపై ఉన్నతాధికారులు స్పందించాలి. సమస్య అనేది లేకుండా చూడాలి. ఎక్కువ సమస్యలు ఉండటం వల్ల వీటి ప్రభావం చదువుపై పడనుంది. ఈ విషయంలో ప్రజాప్రతినిధులు చొరవచూపాలి.

– వేచలపు వెంకటరమణ, మేడిచర్ల.

తెలుగు ఉపాధ్యాయుడిని నియమించాలి



తెలుగు ఉపాధ్యాయుడిని తక్షణమే నియమించాలి. ఈ పోస్టు నెలల తరబడి ఖాళీగా ఉన్నందున తెలుగు పాఠాలు చెప్పేవారు లేక విద్యార్థులు వెనుకబడిపోతున్నారు.

– పూడి నారాయణ మూర్తి, ఎంపీటీసీ సభ్యుడు, మేడిచర్ల.

ఉన్నతాధికారులకు నివేదించాం

ఉపాధ్యాయుల పోస్టు భర్తీపై ఉన్నతాధికారులకు నివేదించాం. త్వరలోనే తెలుగు ఉపాధ్యాయుని పోస్టు భర్తీ అవుతుంది. ఈ పోస్టు ఖాళీగా ఉన్నప్పటికీ చదువుపరంగా విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం. మరుగుదొడ్లు వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకుంటాం. తాగునీటి పైపు లైనును మరమ్మతులు చేయిస్తాం.

– రామారావు, ప్రధానోపాధ్యాయులు, మేడిచర్ల

మరుగుదొడ్లకు ఊడిపోయిన తలుపులు



గ్రంథాలయాలు వినియోగించుకోవాలి

కె.కోటపాడు, న్యూస్‌టుడే : ప్రతీ ఒక్కరూ గ్రంథాలయాలను వినియోగించుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.ఉదయకుమార్ సూచించారు. బుధవారం సాయంత్రం కె.కోటపాడులోని శాఖా గ్రంథాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగాల నిమిత్తం ప్రభుత్వం నిర్వహించే పోటీ పరీక్షలకు సంబంధించి పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇలా అన్నిరకాల ఉద్యోగాలకు సంబంధించి సమగ్ర సమాచారం ఉన్నందున వీటిని వినియోగించుకోవాలని సూచించారు. ఈయన వెంట కె.కోటపాడు శాఖా గ్రంథాలయాధికారిణి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న కార్యదర్శి

నేడు డి.సురవరంలో ఎన్ఎస్ఎస్ శిబిరం

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మాడుగుల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో శుక్రవారం నుంచి ఏడు రోజులు పాటు మండలంలోని సాగరం గ్రామంలో ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం ఆఫీసర్ ఎం. రామ్‌కుమార్ తెలిపారు. ఈ శిబిరంలో భాగంగా గ్రామంలో మొక్కలు నాటడం, మరుగుదొడ్ల నిర్మాణాల వల్ల ఉపయోగాలు ప్రజలకు అవగాహన కల్పించడం, జన్మభూమి కార్యక్రమాలు చేపట్టనున్నామని తెలిపారు.

తాగునీటి సమస్య తీరినట్టే



ప్లాంట్‌ను ప్రారంభించిన అధికారులు

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఒమ్మలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్వో ప్లాంట్‌ను గురువారం గ్రామ సర్పంచి నందారపు యశోద, మండల విద్యాశాఖఅధికారిణి దేముడమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ పాఠశాలల్లో ప్రభుత్వం అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఎంపీటీసీ సభ్యుడు బొడ్డపు బాస్కరరావు, పాఠశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కాత కన్నారావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు ఏక రూప దుస్తులు అంజేశారు.

స్వచ్ఛంగా దేవరాపల్లి బస్టాండు

దేవరాపల్లి, న్యూస్‌టుడే: దేవరాపల్లి ఆర్టీసీ బస్టాండ్‌ని స్వచ్ఛంగా తీర్చిదిద్దుతామని ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) జి. జయరావు వెల్లడించారు. జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన దేవరాపల్లి ఆర్టీసీ బస్టాండుని గురువారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ప్రయాణికులు, స్థానికులతో మాట్లాడారు. ఆర్టీసీ ద్వారా అందుతున్న సేవలపై ఆరా తీశారు. ప్రయాణికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బస్టాండ్‌లో మరుగుదొడ్లు లేక ప్రయాణికులు పాటు ఇబ్బంది పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకురాగా త్వరలో ఈ సమస్యలన్నింటిని పరిష్కరించాలన్న ఉద్దేశంతోనే ఈ బస్టాండుని స్వచ్ఛ బస్టాండ్‌గా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు. దేవరాపల్లికి వచ్చే ప్రతి బస్సుకి వనిత కార్డులు చెల్లుబాటు అయ్యే విధంగా అక్కడే ఉన్న వివిధ ఆర్టీసీ డిపోల మేనేజర్లను ఆదేశించారు. బస్‌పాసుల జారీ కేంద్రాన్ని ఏర్పాటు చెయ్యడానికి అనుమతినిచ్చారు. పార్శిల్ సేవల్ని త్వరలో అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఆయన వెంట ఆర్టీసీ సీటీఎం (ఆపరేషన్స్) కె.బ్రహ్మానందరెడ్డి, విశాఖ రీజినల్ మేనేజరు జి.సుదీష్ కుమార్, అర్బన్ డిప్యూటీ సీటీఎం సుధాబిందు, రూరల్ డిప్యూటీ సీటీఎం కె.వెంకటరావు, బస్ పాసుల సీటీఎం సుధాకర్, సింహాచలం డిపో మేనేజరు హెచ్.దివ్య, ఆర్టీసీ సిబ్బంది నాయకుడు వాలేటి నాగరాజు తదితరులు ఉన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న ఆర్టీసీ ఈడి జయరావు

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోండి

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ జన్మభూమి ప్రత్యేక అధికారి, జీసీసీ ఎండీ, రవిప్రకాష్ అన్నారు. మండలంలోని వీజేపురం, పొంగళిపాక గ్రామాల్లో గురువారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఉపసర్పంచి నాయన సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు ఉండూరి దేముడు మాట్లాడుతూ గతం పది సంవత్సరాలు క్రితమే ఓడీ ఎఫ్ గ్రామంగా, శుభ్రం అవార్డులు వచ్చాయన్నారు. అనంతరం జీసీసీ ఎండీ రవిప్రకాశ్ మాట్లాడుతూ పొంగళిపాక గ్రామాన్ని ఒకే తాటిపై నడుపుతున్న దేముడు, సత్యనారాయణకు అభినందనలు తెలిపారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు, చంద్రన్న ఉచిత సరకులు, పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామారావు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుత్ను జీసీసీ ఎండీ రవిప్రకాస్

మాడుగుల

గర్భిణులకు సీమంతం

చీడికాడ, న్యూస్‌టుడే: మండలంలోని తురువోలు, అప్పలరాజుపుర గ్రామాల్లో గురువారం జన్మభూమి కార్యక్రమాల సందర్భంగా గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. తురువోలు, తంగుబిల్లి అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో జరిగిన సీమంతాల కార్యక్రమానికి ఎంపీపీ కళావతి, సర్పంచి లాలం ధనలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు రెడ్డి గోపయ్యమ్మ, తహసీల్దారు పి. భాగ్యవతి, పంచాయతీ విస్తరణాధికారి చైతన్య హాజరయ్యారు.

అర్హులందరికి సంక్షేమ పథకాల వర్తింపే జన్మభూమి లక్ష్యం



సూరెడ్డిపాలెంలో మాట్లాడుతున్న ఎంపీపీ సబ్బవరపు పుష్పావతి

కె.కోటపాడు, న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపచేయడమే జన్మభూమి కార్యక్రమం లక్ష్యమని మండలాధ్యక్షురాలు సబ్బవరపు పుష్పావతి అన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమాలు గురువారం ఎంపీడీఓ సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో ఎ.కోడూరు, సూరెడ్డిపాలెం గ్రామాల్లో, తహసీల్దార్ బీవీ రాణి ఆధ్వర్యంలో మేడిచర్ల, ఎ.భీమవరం గ్రామాల్లో జరిగాయి. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను అధికారుల వద్ద ప్రస్తావించారు. పింఛన్లు సరిగా అర్హులకు అందలేదని మాజీ ఎమ్మెల్యే పూడి మంగపతిరావు మేడిచర్ల కార్యక్రమంలో అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచులు లెక్కల అక్కమ్మ, సూరెడ్డి కన్నంనాయుడు, పూడి చిట్టెమ్మ, తర్రా నారాయణరావులతో పాటు ఎంపీటీసీ సభ్యులు బొడ్డు ఉమాదేవి, పిల్లల జయ, పూడి నారాయణమూర్తి, రైవాడ జలాశయ నీటి సంఘం ఛైర్మన్ బొడ్డు తాతయ్యబాబు తదితరులు పాల్గొన్నారు. అన్నిచోట్ల ఉచిత వైద్య శిబిరాలు, సామూహిక సీమంతాలు, విద్యార్థులచే ర్యాలీలు నిర్వహించారు.

సంక్షోభం నుంచి సంక్షేమం వైపు పాలన

దేవరాపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర విభజన తరువాత నూతనంగా ఏర్పడిన తెలుగు రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి సంక్షేమం వైపు నడిపిస్తూ తెలుగోడి సత్తా ఏమిటో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూపిస్తున్నారని మండలాధ్యక్షుడు కిలపర్తి భాస్కరరావు అన్నారు. మండలంలోని మారేపల్లి, వెంకటరాజపురం, వాకపల్లిలలో గురవారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. వాకపల్లి కార్యక్రమానికి ఎంపీపీ హాజరుకాగా, మూడు గ్రామాల్లో జరిగిన సభల్లో జడ్పీటీసీ సభ్యురాలు గాలి వరలక్ష్మి పాల్గొన్నారు. వెంకటరాజపురంలో అన్నప్రాసన చేశారు. కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులతో పాటు అందరికి చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జి.మహలక్ష్మి, ఎంపీడీఓ డి.చంద్రశేఖర్, తహసీల్దారు వై.ఎస్.నాగరాజు, ఆయా గ్రామాల సర్పంచులు అవుగడ్డ కోటిపల్లినాయుడు, లెక్కల దాలిబాబు, వేపాడ కుమారి, మారేపల్లి ఎంపీటీసీ సభ్యుడు మలిరెడ్డి మహలక్ష్మి నాయుడు సహా పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

తురువోలు, అప్పలరాజుపురం (చీడికాడ), న్యూస్‌టుడే: ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలని ఓడీఎఫ్ మండల ప్రత్యేకాధికారి, బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారి ఎ.ఎస్.ప్రకాశ్‌రావు పేర్కొన్నారు. గురువారం అయిదో విడత జన్మభూమి కార్యక్రమం మండలంలోని తురువోలు, అప్పలరాజుపురం తహసీల్దారు పి.భాగ్యవతి, ఎంపీడీఓ ఆర్.ఎం.గ్లాడ్స్ ఆధ్వర్యంలో జరిగాయి. తురువోలు, అప్పలరాజుపురం సర్పంచులు లాలం ధనలక్ష్మి, చుక్క అప్పలనాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎంపీపీ కుచ్చు కళావతి, జడ్పీటీసీ సభ్యురాలు పోలుపర్తి సత్యవతి, మండల సమన్వయాధికారి టి.సత్యనారాయణ, ఓడీఎఫ్ ప్రత్యేకాధికారి ఎ.ఎస్.ప్రకాశరావు, ఇతర ప్రజాప్రతినిధులు, మండల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వివిధ శాఖల నుంచి ప్రజలు పథకాలు, వాటిపై అవగాహన కల్పించారు.



తురువోలులో రాయితీ పత్రాలను అందజేస్తున్న ఎంపీపీ

ఒమ్మలి (మాడుగుల గ్రామీణం), న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా గురువారం మధ్యాహ్నం ఒమ్మలిలో సర్పంచి యశోద ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారిణి శైలజ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.



అధికారులకు వినతిపత్రాలు అందజేస్తున్న గ్రామస్థులు

మారేపల్లి ఇరు వర్గాల మధ్య ఘర్షణ



మారేపల్లిలో ఇఘర్షణ పడుతున్న ఇరు వర్గాల సభ్యులు

మారేపల్లి (దేవరాపల్లి), న్యూస్‌టుడే: మండలంలోని మారేపల్లిలో గురువారం జరిగిన జన్మభూమి సర్పంచి, తెదేపా వర్గీయుల మధ్య ఘర్షణ జరిగింది. జడ్పీటీసీ సభ్యురాలు గాలి వరలక్ష్మి ప్రసంగం అనంతరం సర్పంచి అవుగడ్డ కోటిపల్లి నాయుడు మాట్లాడుతూ తమ పంచాయతీలో ఇంకా 48 మంది అర్హులకు పింఛన్లు రావలసి ఉందని వారందరికీ ఒకేసారి మంజూరయ్యేలా ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యురాలు ప్రయత్నించాలని కోరారు. అదే సమయంలో వేదికపై ఉన్న జన్మభూమి కమిటీ సభ్యుడు కిల్లి గోవింద కలుగజేసుకుని గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అప్పటి సర్పంచి ఫిర్యాదు చేయడం వల్ల 28 మందికి పింఛన్లు నిలిచిపోయాయని, వాటితో పాటు గ్రామంలో 48 మంది ఉండిపోయారని వారి పేర్లు అప్‌లోడ్ అయి ఉన్నాయనడంతో వివాదం చెలరేగింది. కిల్లి గోవింద వ్యాఖ్యలపై మాజీ సర్పంచి అవుగడ్డ రామ్మూర్తి నాయుడు, సర్పంచి కోటిపల్లి నాయుడుతో వారి వర్గీయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అతనితో వారు వాగ్వాదానికి దిగారు. ఇరు వర్గాల వారు వేదికపై కెక్కి ఒకరినొకరు తోసుకున్నారు. జడ్పీటీసీ సభ్యురాలు గాలి వరలక్ష్మి, ఎంపీడీఓ డి.చంద్రశేఖర్ ఇరువర్గాల వారిని సముదాయించడానికి ఎంత ప్రయత్నించినా ఫలితం లేక పోయింది. విషయం తెలుసుకున్న ఎస్సై పి.నరసింహమూర్తి వెంకటరాజపురం నుంచి మారేపల్లి చేరుకుని పరిస్థితి అదుపులోకి తెచ్చారు. అనంతరం ఎంపీడీఓ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సభ సజావుగా సాగింది.



దేవరాపల్లిలో ర్యాలీ చేస్తున్న విద్యార్థినీ విద్యార్థులు

ప్రతి ఇంటా మరుగుదొడ్డి వాడాలి

దేవరాపల్లి, న్యూస్‌టుడే: ప్రతి ఇంటా మరుగుదొడ్డి వాడాలంటూ ప్రజల్లో అవగాహన కల్పించడానికి దేవరాపలి ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు గురువారం ఉదయం ర్యాలీ చెయ్యగా, సాయంత్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ర్యాలీ చేశారు. కొత్తపెంటలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిరికి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ జరిగింది. వేచలంలో జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయుడు ఈర్లె గోవిందరావు ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీ చేశారు.

బత్తివానిపాలెం(కె.కోటపాడు)న్యూస్‌టుడే: జన్మభూమి మాఊరు ప్రభుత్వ కార్యక్రమం స్ఫూర్తితో గురువారం కింతాడ శివారు బత్తివానిపాలెంలో కె.కోటపాడు అయ్యన్న జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల విద్యార్థులు ఓడీఎఫ్‌పై ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లగా వీరు సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకుడు బత్తి వెంకటరమణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గాడి అప్పారావు, ఇన్‌ఛార్జి ప్రోగ్రాం అధికారులు లీనార్డ్, హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అర్జునగిరి (చీడికాడ), న్యూస్‌టుడే: ఇంటింటికి మరుగుదొడ్డి నిర్మించుకొండి.. ఆరోగ్యంగా జీవించండి.. మరుగుదొడ్డిని వినియోగించండి.. ప్రకృతిని కాపాడుదాం అంటు.. విద్యార్థులు అర్జునగిరి వీధుల్లో నినాదాలతో ర్యాలీ చేశారు. గురువారం సాయంత్రం మండలంలోని అర్జునగిరి ప్రాథమిక ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయుడు కె.ప్రసాదు ఆధ్వర్యంలో గ్రామంలోని అన్ని వీధుల్లో ప్లకార్డులు, బ్యానర్ చేతపట్టి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో వెంకటలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న అయ్యన్న జూనియర్ కళాశాల విద్యార్థులు

నిరుద్యోగులకు ఆర్థిక తోడ్పాటు

దేవరాపల్లి, న్యూస్‌టుడే: నిరుద్యోగుల్లో వ్యక్తిగత నైపుణ్యం కలిగిన వారికి వివిధ కార్పొరేషన్ల ద్వారా రాయితీ రుణాలందిస్తూ వారి జీవనోపాధి అవకాశాలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోడ్పాటునందిస్తున్నారని ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు అన్నారు. మండలంలోని ఎన్.గజపతినగరంకి చెందిన ఆటో డ్రైవర్ బురడి రాము అనే వ్యక్తి బీసీ కార్పొరేషన్ ద్వారా రూ. రెండు లక్షల రాయితీ రుణాన్ని మంజూరు చేశారు. ఈ రుణంతో కొత్త ఆటో కొనుగోలు చేశారు. ఆ ఆటోని లబ్దిదారుడుకి ఎంపీపీ భాస్కరరావు గురువారం అందజేశారు.

కొణతాల జన్మదిన వేడుకలు

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక దుర్గాదేవి ఆడిటోరియంలో గురువారం మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీవీజీ కుమార్, చీడికాడ .జడ్పీటీసీ సభ్యురాలు సత్యవతి హాజరయ్యారు. ఆర్‌సీఎం వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నగేష్, చదరం శ్రీనివాసరావు, చీడికాడ ఎంపీటీసీ సభ్యురాలు కుమారి, భీమశెట్టి పైడినాయుడు, దంగేటి సూర్యారావు, వరహాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న రంగవల్లికలు

చీడికాడ, న్యూస్‌టుడే: ఈ చిత్రాల్లోని ముగ్గులు చూస్తుంటే విద్యార్థినుల నైపుణ్యత, ఎంత ఆసక్తి.. సృజనాత్మకత ఉందో అర్థమవుతోంది. జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని పురస్కరించుకుని గురువారం కోనాం బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు రంగవల్లికల పోటీలను నిర్వహించారు. ఇటీవల 'ఈనాడు'లో ప్రచురితమవుతున్న ముగ్గులను విద్యార్థినులు సాధనచేసి రంగవల్లికలు ఎంతో చక్కగా ఆకట్టుకునేలా పోటీలో వేశారు. బాలికలు వేసిన ముగ్గులను సర్పంచి చలుగు ఈశ్వరమ్మ, ప్రిన్సిపల్ గ్రేస్, పంచాయతీ కార్యదర్శి భరద్వాజ్ పరిశీలించారు. రంగవల్లిక పోటీల్లో ప్రథమ బహుమతిని కమలదుర్గ, ద్వితీయ బహుమతిని ఇందుమతి (తొమ్మిదో తరగతి), తృతీయ బహుమతి స్వాతి (ఏడో తరగతి), ప్రత్యేక బహుమతులు మేరజ, మమత గెలుపొందారు. విజేతలకు ఈ నెల తొమ్మిదిన కోనాంలో నిర్వహించనున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో విద్యార్థులకు బహుమతులను అందజేస్తామని పంచాయతీ కార్యదర్శి చెప్పారు.



సంక్రాంతి శోభ ఉట్టిపడేలా తీర్చిదిద్దుతున్న ముగ్గు



ఆకట్టుకునేలా రంగవల్లిక

తెరపై ఈనాడు
శ్రీకన్య: ఎంసీఏ
సాయిశ్రీకన్య: ఒక్కక్షణం
కన్య మినీ: అమెజాన్ అడ్వంచర్
కన్య: ఇన్‌సైడస్: ద లాస్ట్ కీ
బంగార్రాజు: 2 కంట్రీస్
రాజు మూవీ మ్యాక్స్: హలో
శ్రీకన్య (మాకవరపాలెం): హలో
వెంకటవేమ (వేములపూడి): 2 కంట్రీస్

నర్సీపట్నం

నేడు చంద్రన్న సంచార వైద్య సేవలు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: గొలుగొండ, నాతవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని నర్సింగిబిల్లి, చెర్లోపాలేల్లో శుక్రవారం ఉదయం 10 నుంచి ఒంటిగంట వరకు.. ఎస్.మల్లవరం, లక్ష్మీపురాల్లో మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు చంద్రన్న సంచార వైద్య సిబ్బంది రోగులకు సేవలు అందించనున్నారు.

సమస్యల పరిష్కారానికే మీ ముందుకొస్తున్నాం

మంత్రి అయ్యన్నపాత్రుడు

కొత్తఎల్లవరం (గొలుగొండ), న్యూస్‌టుడే: ప్రజల సమస్యల తక్షణ పరిష్కారానికి జన్మభూమి గ్రామసభలు ఎంతో ఉపయోగపడతాయని రాష్ట్ర రహదారులు, భవనాలశాఖ మంత్రి అయ్యన్నపాత్రుడు అన్నారు. గొలుగొండ మండలం కొత్త ఎల్లవరంలో గురువారం నిర్వహించిన జన్మభూమి-మా ఊరు గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. ముందుగా దేశభక్తిని చాటిచెప్పే పలు గీతాలకు బాలికలు చేసిన నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అయ్యన్న మాట్లాడుతూ ప్రజలు తమ పనుల నిమిత్తం వివిధ శాఖల కార్యాలయాలకు కాళ్లరిగేలా తిరుగుతుంటారని... రకరకాల కారణాల వల్ల అధికారులు అందుబాటులో ఉండని పరిస్థితులను అందరూ చూసే ఉంటారన్నారు. అలాంటిది ఒకరోజు మొత్తం అధికారులంతా మీ ముందుకే వచ్చి సమస్యలు అడిగి తెలుసుకునే అవకాశం జన్మభూమి ద్వారా వస్తోందన్నారు. ఈ ఒక్క రోజయినా సొంత పనులు పక్కన బెట్టి అధికారులు, ప్రజా ప్రతినిధుల ముందుకొచ్చి మీసాదక బాధకాలు చెప్పుకోవడం వలన సమస్యల నుంచి గట్టెక్కే అవకాశం వస్తుందని తెలిపారు. రాష్ట్రం మొత్తంమీద చూస్తే ఇప్పటి వరకు 46 లక్షల మందికి పింఛన్లు అందిస్తుండగా.. ఈ జన్మభూమిలో మరో 5 లక్షల మందికి మంజూరు చేశామన్నారు. పేద కుటుంబాల్లో భార్యాభర్తలిద్దరూ చంద్రన్న బీమా పథకంలో చేరాలని సూచించారు. మరుగుదొడ్ల నిర్మాణంపై నిర్లక్ష్యం వహించే వారి రేషన్ కార్డులు రద్దు చేస్తే తప్పు ఏమిటో చెప్పాలన్నారు. ప్రతి ఒక్కరూ సొంత అవసరాల కోసం కాకుండా అందరికి ఉపయోగపడే పథకాల కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అప్పలనాయుడు, మండల పరిషత్తు అధ్యక్షుడు లక్ష్మీనారాయణతోపాటు వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


దేశభక్తి గీతానికి నృత్యం చేస్తున్న బాలికలు

సమాజ వికాసమే ప్రభుత్వ ధ్యేయం


జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న ఛైర్‌పర్సన్ అనిత తదితరులు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: సమాజ వికాసమే ప్రభుత్వ ధ్యేయమని పురపాలిక ఛైర్‌పర్సన్ చింతకాయల అనిత, వైస్ ఛైర్మన్ సన్యాసిపాత్రుడు అన్నారు. గురువారం పట్టణంలోని 8, 10, 11, 12 వార్డుల్లో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ముఖ్యమంత్రి సందేశం అనంతరం పౌరులతో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. పట్టణంలో గత మూడేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. ఈ ఏడాది చేపట్టనున్న పథకాలను వివరించారు. స్వచ్ఛతకు సహకరించాలని కోరారు. ఎనిమిదో వార్డులో రామకోవెల రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయిస్తున్నా పనులు మాత్రం మొదలు కావడం లేదని పన్ను చెల్లింపుదారుల సంక్షేమ సంఘం కార్యదర్శి శివనారాయణ రాజు తెలిపారు. పదకొండో వార్డులో కౌన్సిలర్ బోడపాటి సుబ్బలక్ష్మి మాట్లాడుతూ హామీ ఇచ్చిన పనులు నెరవేర్చడంలో తాత్సారం చేస్తున్నారని విమర్శించారు. పదకొండోవార్డు సభలో ప్రత్యేకాధికారిగా నియమితులైన డి.ఎఫ్.ఒ. డాక్టర్ గెడ్డం శేఖర్ బాబు ప్రసంగించారు. ప్రతి కుటుంబానికి పది సంక్షేమ పథకాలు చేరాలన్నది ప్రభుత్వం లక్ష్యమని వివరించారు. పదో వార్డు సభలో కౌన్సిలర్ రేవు నళిని కుమారి పాల్గొన్నారు. అర్హులకు కొత్త కార్డులు పంపిణీ చేశారు. కమిషనర్ జంపా సురేంద్ర, డీఈ కామేశ్వరరావు సభలు నడిపించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కొండల అగ్రహారం (మాకవరపాలెం గ్రామీణం), న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని పార్టీ మండల అధ్యక్షుడు రుత్తల శేషుకుమార్ అన్నారు. గురువారం మాకవరపాలెం మండలంలోని కొండల అగ్రహారంలో సర్పంచి పోలిరెడ్డి అచ్చియ్యమ్మ అధ్యక్షతన జన్మభూమి-మా ఊరు కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి హాజరైన శేషుకుమార్ మాట్లాడుతూ మంత్రి అయ్యన్నపాత్రుడు చొరవతో మాకవరపాలెం మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. అనంతరం లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు, చంద్రన్న కానుకలను అందించారు. ఈ సందర్భంగా వేదికపై పాఠశాల విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు సుర్ల గౌరీ శంకర్‌రావు, పంచాయతీ విస్తరణాధికారి ఎస్.సత్యనారాయణ, ఉప తహసీల్దార్ కె.ప్రసాద్‌రావు పాల్గొన్నారు.


కొండల అగ్రహారం సభలో కార్డులు పంపిణీ చేస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

భీమబోయినపాలెం (మాకవరపాలెం): భీమబోయినపాలెంలో తహసీల్దారు తారకేశ్వరి అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభను విద్యార్థులు ప్రార్థన గీతంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షుడు పరిషత్తు వబ్బలరెడ్డి వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. జంగాలపల్లి గ్రామసభలో విశాఖ డెయిరీ డైరెక్టర్ ఎస్.సూర్యనారాయణ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో భీమబోయినపాలెం, జంగాలపల్లి సర్పంచులు సూరెడ్డి తలుపులయ్య, సింగంపల్లి వెంకటపద్మ, భీమబోయినపాలెం ఎంపీటీసీ సభ్యుడు రుత్తల సన్నిప్రసాద్, వ్యవసాయాధికారిణి హేమ, జన్మభూమి కమిటీ సభ్యులు రుత్తల జోగిపాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

గన్నవరం పంచాయతీని అగ్రగామిగా నిలుపుతాం

గన్నవరం (నాతవరం), న్యూస్‌టుడే: గన్నవరం పంచాయతీలో మంత్రి అయ్యన్నపాత్రుడు సహకారంతో అనూహ్య అభివృద్ధిని సాధించామని మండల పరిషత్తు అధ్యక్షుడు శింగంపల్లి సన్యాసిదేముడు పేర్కొన్నారు. సర్పంచి శింగంపల్లి జగద అధ్యక్షతన నిర్వహించిన గురువారం జన్మభూమి సభలో ఆయన మాట్లాడుతూ కొద్ది రోజుల్లోనే పంచాయతీని బహిరంగ మల విసర్జనరహితంగా (ఓడీఎఫ్) ప్రకటించేందుకు గట్టి ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్యేకాధికారి కృష్ణకుమారి పంచాయతీలో స్వచ్ఛభారత్ లక్ష్యం పూర్తికి అందరూ సహకరించాలని కోరారు. ఉప సర్పంచి వెంకటరమణ మాట్లాడుతూ వి.బి.పట్నం గ్రామంలో ఉపాధిహామీ పథకంలో పనిచేసిన 17 మందికి ఏడాదిగా వేతనాలు రాలేదని, చంద్రన్న బీమా సొమ్ము జాప్యంపై బీమా మిత్ర పట్టించుకోలేదంటూ పేర్కొన్నారు. అనంతరం కొత్త రేషను కార్డులను పంపిణీ చేశారు. ఎంపీడీఓ యాద గిరేశ్వరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన

మల్లుభూపాలపట్నం (నాతవరం), న్యూస్‌టుడే: తహసీల్దారు కనకారావు ఆధ్వర్యంలో మల్లుభూపాలపట్నంలో గ్రామసభ జరిగింది. ఈ సభలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వర్రె అడివి ఆధ్వర్యంలో విద్యార్థులు తెలుగుతల్లి, అమరావతి వెలుగు అనే రెండు అంశాలపై చక్కని ప్రదర్శన చేపట్టారు. అనంతరం ఉప సర్పంచి కె.నూకరాజు అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు.


మల్లుభూపాలపట్నంలో సభలో విద్యార్థుల ప్రదర్శన

నేటి జన్మభూమి పాక్షికంగా రద్దు

మాకవరపాలెం గ్రామీణం: మండలంలోని శుక్రవారం మూడు గ్రామాల్లో జరిగే జన్మభూమి-మాఊరు కార్యక్రమం పాక్షికంగా రద్దు చేసినట్లు నోడల్ అధికారి బి.వి.శ్రీనివాసకుమార్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు. శుక్రవారం నర్సీపట్నం మండలం ధర్మసాగరం ప్రాంతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటన నేపథ్యంలో ఉదయం జరగాల్సిన ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన, గ్రామాల అభివృద్ధికి చేపట్టే ప్రణాళికలు, కొత్త రేషన్ కార్డులు, చంద్రన్న సరకుల పంపిణీ వంటి కార్యక్రమాలు వాయిదా పడినట్లు వివరించారు.

భవిష్యత్తులో పాడిపరిశ్రమే జీవనాధారం

జిల్లేడిపూడి (నాతవరం), న్యూస్‌టుడే: పాలతో తయారు చేసే ఆహార పదార్థాలకు ప్రపంచవ్యాప్తంగా గిరాకీ పెరుగుతోందని విశాఖ డెయిరీ డైరెక్టర్, ఎలమంచిలి పురపాలక సంఘం ఛైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి పేర్కొన్నారు. గురువారం మండలంలోని జిల్లేడిపూడిలో నిర్వహించిన లేగదూడల ప్రదర్శనలో ప్రత్యేక అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా పాల అవసరాలు రోజురోజుకు పెరుగుతున్నందున వీటి ఉత్పత్తిని పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. భవిష్యత్తులో పాడి పరిశ్రమే జీవనాధారంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ అధ్యక్షుడు డి.రాఘవేంద్రరావు మాట్లాడుతూ పాడి పరిశ్రమ అభివృద్ధికి తమ వంతు సహకారం ఇస్తున్నామని తెలిపారు. సంస్థ జిల్లా కార్యనిర్వహణాధికారి సూర్యప్రకాశరావు మాట్లాడుతూ మేలు జాతి పెయ్యల ఉత్పత్తికి అవసరమైన వీర్యాన్ని మూడొంతల రాయితీతో అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నర్సీపట్నం పురపాలక సంఘం వైస్‌ఛైర్మన్ సన్యాసిప్రాత్రుడు, విశాఖ డెయిరీ డైరెక్టర్ ఎస్.సూర్యనారాయణ మాట్లాడారు. సర్పంచి లాలం లోవ, గోపాలమిత్ర రమణ పాల్గొన్నారు. అనంతరం లేగదూడల ప్రదర్శన నిర్వహించారు.


జిల్లేడిపూడి సభలో మాట్లాడుతున్న రమాకుమారి

నర్సీపట్నంలో చెంబు శవయాత్ర

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: బహిరంగ మల విసర్జన అనర్థాలపై ప్రజల్లో మరింత చైతన్యం రగిలించేందుకు నర్సీపట్నం పురపాలికలోని బలిఘట్టం, పెదబొడ్డేపల్లిలో చెంబు శవయాత్ర నిర్వహించారు. బలిఘట్టంలో ఛైర్‌పర్సన్ చింతకాయల అనిత, కమిషనర్ జంపా సురేంద్ర, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు. పెదబొడ్డేపల్లిలో కౌన్సిలర్లతోపాటు డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు. నర్సీపట్నం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ కామేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థినులు, ప్రతిభ హైస్కూల్ విద్యార్థులు పట్టణంలో స్వచ్ఛత ర్యాలీలు నిర్వహించారు.


బలిఘట్టంలో శవయాత్రలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

నర్సీపట్నం

'పింఛన్ల పంపిణీలో జాప్యం వద్దు'

చీడిగుమ్మల (గొలుగొండ), న్యూస్‌టుడే: ప్రతినెలా 1, 2 తేదీల్లో వృద్ధ, వితంతు, దివ్యాంగులకు ప్రభుత్వం అందిస్తున్న పింఛన్ల పంపిణీలో జాప్యం చేయకూడదని మండల పరిషత్తు అధ్యక్షుడు సుర్ల లక్ష్మీనారాయణ కార్యదర్శులకు సూచించారు. గురువారం చీడిగుమ్మలలో పలువురు లబ్ధిదారులకు పింఛన్ల సొమ్ము అందిస్తూ పలు సూచనలు చేశారు. ఇంకో పది రోజుల్లో పండగ వస్తున్న నేపథ్యంలో ఎవరూ ఇబ్బందులు పడకుండా సకాలంలో నగదు అందించాల్సిన అవసరం ఉందన్నారు. బ్యాంకుల్లో పని కాలేదని... జన్మభూమి సభలకు హాజరు కావాలనే నెపంతో పంపిణీ ఆలస్యం జరగకుండా చూసుకోవాలన్నారు. సభలకు అందుబాటులో ఉంటూనే పేదలకు సొమ్ము చేరే విధంగా సమయాన్ని కేటాయించుకోవాలన్నారు. రేషన్ డీలర్లు చంద్రన్న సంక్రాంతి కానుకల సంచులు కార్డుదారులకు అందివ్వాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

రోగులకు ఉచితంగా పండ్లు, రొట్టెలు పంపిణీ

నర్సీపట్నం, న్యూస్‌టుడే: నర్సీపట్నం నియోజకవర్గం తెదేపా సామాజిక మాధ్యమం ఇన్‌ఛార్జి ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు (బుజ్జి) తన జన్మదినం సందర్భంగా స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలోని రోగులకు గురువారం ఉచితంగా పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఇందులో ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టరు సుధాశారద, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రాక కోసం...

ధర్మసాగరంలో ముందుగానే పండగ సందడి



ధర్మసాగరం గ్రామంలోని నమూనా అంగన్‌వాడీ కేంద్రం

ధర్మసాగరం (నర్సీపట్న గ్రామీణం), న్యూస్‌టుడే: జన్మభూమి గ్రామసభలో పాల్గొనడానికి సాక్షాత్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు తమ గ్రామానికి విచ్చేస్తుండడంతో ధర్మసాగరం గ్రామస్థులు పొంగిపోతున్నారు. ఆయన రాక సందర్భంగా ఊరంతా రంగవల్లులతో తీర్చిదిద్దుతున్నారు. సంక్షేమ పథకాలైనా, అభివృద్ధి పనులైనా ప్రభుత్వం నుంచి గరిష్ఠంగా వినియోగించుకున్న పంచాయతీల్లో ధర్మసాగరానిదే అగ్రస్థానం. గత సర్పంచి, ప్రస్తుతం మండలాధ్యక్షురాలు సుకల రమణమ్మ శ్రద్ధ, ఈ గ్రామాన్ని దత్తత తీసుకున్న మంత్రి అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి కృషి ఫలితంగా మౌలిక సదుపాయాలన్నీ సమకూరాయి. ముఖ్యమంత్రి రాకతో దీర్ఘకాలికంగా తాము ఆకాంక్షిస్తున్న పలు అభివృద్ధి పనులకు మోక్షం లభిస్తుందని స్థానికులు ఆశిస్తున్నారు.

స్థానికులు కోరుతున్నదేమిటంటే...

★ గ్రామంలో వంద ఎకరాల విస్తీర్ణం కలిగిన పెద్దచెరువు ఉంది. దీనినుంచి చాలానీరు వృథాగా గెడ్డలో కలుస్తోంది. వృథా నీటిని గ్రామంలో మరో ఏడు వర్షాధార చెరువులకు ఎత్తిపోతల ద్వారా మళ్లిస్తే దాదాపు 350 ఎకరాలకు సాగునీరు లభిస్తుంది.

★ ధర్మసాగరం నుంచి పెద్దచెరువు మీదుగా నర్సీపట్నం పురపాలికలోని బలిఘట్టాన్ని కలుపుతూ తారు రోడ్డు నిర్మాణానికి రూ. 3 కోట్లు కేటాయింపు జరిగినప్పటికీ పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయి.

★ గ్రామంలో 513 కుటుంబాలు ఉన్నాయి. 92 ఇళ్లకు మాత్రమే కొళాయిలు ఉన్నాయి. మిగతావారు 38 వీధి కొళాయిలు, 31 బోర్లపై ఆధార పడుతున్నారు. ఇంటింటికీ కొళాయిలు మంజూరు చేయాలని కోరుతున్నారు.

★ ధర్మసాగరం పంచాయతీ శివారు గ్రామం దుగ్గాడను ఆనుకుని వున్న శ్రీరామపురాన్ని కలిపి ప్రత్యేక పంచాయతీ చేయాలని దుగ్గాడ గ్రామస్థులు కోరుతున్నారు. ఇలా చేయడానికి అభ్యంతరం లేదని ధర్మసాగరం పంచాయతీ పాలకవర్గం గతంలోనే తీర్మానాన్ని అందజేసింది.

★ గ్రామంలో రామాలయం శిథిలం కావడంతో ఇటీవల పడగొట్టించారు. చక్కని రామాలయాన్ని నిర్మించాలన్నది గ్రామస్థుల ఆశయం. దీనికి ప్రభుత్వ తోడ్పాటు ఆశిస్తున్నారు.

ధర్మసాగరంలో అన్నీ ప్రత్యేకతలే

ధర్మసాగరం చిన్న పంచాయతీ అయినప్పటికీ అన్నింటిలోనూ సమగ్ర అభివృద్ధి సాధించింది. ఊరంతా పచ్చదనం సోయగంతో కనువిందు చేస్తుంటుంది. రూ. 3.11 కోట్ల ప్రభుత్వ నిధులలతో ఏకంగా 41 సిమెంట్‌రోడ్లు నిర్మించారు. వాటికిరువైపులా 2300 మొక్కలు నాటించి పెంచారు. నీరు-చెట్టు కింద ఏకంగా రూ. 2.16 కోట్ల ఖర్చుతో చెరువుల్లో పూడిక తీయించుకున్నారు. ఊళ్లో ప్రతి ఇంటికీ ఇంకుడుగుంత ఉంది. వాడుకనీరంతా భూగర్భంలోకే పంపిస్తుంటారు. పాఠశాలలో డిజిటల్ తరగతి గదులు ఉన్నాయి. ఊళ్లో 171 విద్యుత్తు స్తంభాలు ఉండగా 164 స్తంభాలకు ఎల్‌ఈడీ దీపాలు పెట్టారు. నూరుశాతం మరుగుదొడ్లు ఉన్నాయి.

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పూర్తి

ధర్మసాగరం (నర్సీపట్నం గ్రామీణం), న్యూస్‌టుడే: ధర్మసాగరంలో ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. గ్రామానికి సమీపంలోని లే-అవుట్ భూమిలో హెలిపాడ్ సిద్ధం చేశారు. హెలిపాడ్ ప్రధాన రహదారికి దగ్గర్లో ఉండడంతో జనం అటువైపు రాకుండా ఇనుప చట్రాలను అమర్చారు. సి.ఎం కాన్వాయ్ ట్రయిల్‌రన్ నిర్వహించారు. హెలిపాడ్ నుంచి కూడలి వరకు స్వాగత ఫ్లెక్సీలు పెట్టారు. సీఎం గ్రామంలోకి వస్తుండడంతో ఉపాధిహామీ పథకంలో నాటిన మొక్కల చుట్టూ పాడితవ్వి సున్నం చల్లించారు. సి.ఎం వచ్చేదారిలో వానపాముల ఎరువు యూనిట్‌లను శుభ్రం చేశారు. రోడ్డుమీద అటవీశాఖ నాటిన మొక్కలకు వస్త్రంతో కంచె కట్టారు. సభకు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి చినరాజప్ప, ఎంపీ శ్రీనివాసరావు, ఎమ్మెల్సీలు హాజరవుతున్నారు. జన్మభూమి గ్రామ సభలు జరుగుతుండటంతో ఎమ్మెల్యేలు హాజరు కాకపోవచ్చు. పట్టాల పంపిణీ కార్యక్రమం ఉండటంతో పాయకరావుపేట ఎమ్మెల్యే అనిత హాజరుతున్నారు. తన దత్తత గ్రామానికి ముఖ్యమంత్రి వస్తుండటంతో మంత్రి అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి ఉదయం నుంచి గ్రామంలోనే ఉండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. మండల ప్రత్యేకాధికారి సిహెచ్.మహలక్ష్మి, బీసీ కార్పొరేషన్ అధికారి గీతాదేవి తదితరులు ధర్మసాగరం విచ్చేశారు.



ఎన్టీఆర్ విగ్రహం వద్ద ముస్తాబు పనులు



వైద్యాధికారిణి శరణ్యతో మాట్లాడుతున్న విజయలక్ష్మి

వైద్య సేవలపై అవగాహన పెంచండి

భీమబోయినపాలెం (మాకవరపాలెం): ప్రభుత్వ ఆసుపత్రులలో అందించే వైద్య సేవల గురించి జన్మభూమి గ్రామసభల్లో ప్రజలకు తెలియజేయాలని .జిల్లా ఉప వైద్య, ఆరోగ్య శాఖాధికారి విజయలక్ష్మి అన్నారు. గురువారం భీమబోయినపాలెంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆమె సందర్శించారు. గ్రామ సభల ప్రాంగణంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారనే విషయంపై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. ఈనెల 28న నిర్వహించనున్న పోలియో చుక్కల కార్యక్రమంపై చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఓ రామచంద్రరావు, శివ పాల్గొన్నారు.

బందోబస్తుకు భారీగా బలగాలు

ధర్మసాగరం (నర్సీపట్నం గ్రామీణం), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధర్మసాగరం గ్రామం విచ్చేస్తున్న నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. దాదాపు తొమ్మిది వందలమందిని భద్రత విధుల నిమిత్తం వినియోగిస్తున్నారు. పదిహేనుమంది చొప్పున డీఎస్పీలు, సీఐలు, 60 మంది ఎస్సైలు, ఏడువందలమంది కానిస్టేబుళ్లు, హోంగార్డులు, 200 మంది స్పెషల్ పార్టీ పోలీసులను వినియోగిస్తున్నారు. గురువారం సాయంత్రం వీరిలో మూడొంతుల మంది విధులకు హాజరయ్యారు. ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ ఇక్కడకు విచ్చేసి పోలీసులను ఉద్దేశించి మాట్లాడారు. అప్పగించిన విధులు బాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు. విధి నిర్వహణలో ఏమరుపాటు వద్దని సూచించారు. అదనపు ఎస్.పి. (పరిపాలన) జి.శ్రీకాంత్, నర్సీపట్నం ఏఎస్పీ ఆరీఫ్ అహ్మద్ తదితరులు బందోబస్తు ఏర్పాట్లు పర్యవేక్షించారు. సాయంత్రం రోడ్లు, భవనాలశాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు సభాస్థలిని సందర్శించారు. ఏర్పాట్లను పరిశీలించి అదనపు సంయుక్త కలెక్టర్ సిరి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పీడీ సత్యసాయి శ్రీనివాస్‌కు సూచనలు చేశారు.



పోలీసులకు విధులు కేటాయిస్తున్న సి.ఐ.లు రేవతమ్మ, కోటేశ్వరరావు

ప్రధాన న్యాయమూర్తిని కలిసిన న్యాయవాదులు

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: నర్సీపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కె.శ్రీరామమూర్తి, ఆర్. అప్పారావు ఆధ్వర్యంలో న్యాయవాదుల బృందం గురువారం హైదరాబాద్‌లోని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి రమేష్ రంగనాథ్‌ని కలిశారు. నర్సీపట్నంలో రూ. కోటికి పైగా వెచ్చించి నిర్మించిన న్యాయస్థాన భవనాల నిర్మాణం పూర్తయినందున వీటిని ప్రారంభించేందుకు విచ్చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రొటోకాల్ న్యాయమూర్తి నాగార్జున రెడ్డిని కూడా వీరు కలిశారు. నెలాఖరులో నర్సీపట్నం విచ్చేసేందుకు వారు సుముఖత వ్యక్తం చేశారని న్యాయవాదులు తెలిపారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు టి.గంగరాజు, మాజీ అధ్యక్షుడు చింతల ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట

మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చాలి

పాయకరావుపేట: మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చాలని వెంకటనగరం సర్పంచి, మత్స్యకార నాయకుడు చోడిపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గురువారం తూ.గో.జిల్లా కాకినాడలో మత్స్యకారులు నిర్వహించిన నిరసన కార్యక్రమానికి వెళ్లి మద్దతు ప్రకటించినట్లు వివరించారు. రానున్న రోజుల్లో అన్ని గ్రామాల్లోనూ ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు.

లారీడ్రైవర్‌కు రెండేళ్ల జైలు

కోటవురట్ల: లారీడ్రైవర్‌కు రెండేళ్ల జైలు శిక్ష పడిందని కోటవురట్ల ఎస్సై తారకేశ్వరరావు గురువారం తెలిపారు. ఆయన కథనం మేరకు.. 2011లో జి.సింగవరం గ్రామానికి చెందిన పంచదార్ల రాము సరుగుడు కర్రను తీసుకెళ్లడానికి కె.వెంకటాపురం వద్ద ఉన్న శ్రీరాంపురానికి లారీపై వచ్చాడు. తిరిగి వెళ్తుండగా లారీ ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో అతనిపై కేసు నమోదు చేశారు. విచారణ అనంతరం రెండేళ్ల జైలు, రూ.6,500 జరిమానా విధించినట్లు ఎస్సై చెప్పారు.

గ్రిక్ పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులు



విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: మండలంలోని ఎస్.రాయవరం బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు కొరుప్రోలు జరిగిన జోనల్-8 గ్రిక్ పోటీల్లో సత్తా చాటి, తొమ్మిది విభాగాల్లో పాఠశాలకు పతకాలు సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు కర్రి గణేశ్వరరావు తెలిపారు. దీంతోపాటు అండర్-17 విభాగంలో బాలికలు ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచారన్నారు. బాలికల అండర్-17 విభాగంలో వాలీబాల్, త్రోబాల్ పోటీల్లో, బాలుర అండర్-17 విభాగంలో డిస్కస్‌త్రో పోటీలో ప్రథమ స్థానం, బాలికల హైజంప్, బాలుర షార్ట్‌పుట్ పోటీల్లో ద్వితీయస్థానం, బాలికల షార్ట్‌పుట్, బాలుర పరుగులో తృతీయస్థానాలు సాధించారు. అండర్-14 విభాగంలో బాలికల కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించారు. గెలుపొందిన విద్యార్థులను పీడీ కె.రవి, ఉపాధ్యాయులు అప్పలరాజు, నర్సింగరావు, మృత్యుంజయరావు తదితరులు అభినందించారు.

ఓడీఎఫ్ సాధనపై ర్యాలీ

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఆరోగ్యాంధ్రప్రదేశ్ కోసం ప్రతిఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించాలంటూ నక్కపల్లి మండలంలో పలు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శన చేపట్టారు. గురువారం నక్కపల్లిలోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, గొడిచెర్ల, వేంపాడు తదితర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. దీనిలోభాగంగా వందలమంది విద్యార్థులు, ఆయా పాఠశాలల బోధన సిబ్బంది వీధుల్లో నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఇందులో ప్రిన్సిపల్ రామచంద్రరావు, ప్రధానోపాధ్యాయులు రాచకొండ శ్రీనివాస్, పద్మావతి, డి.ఎస్.భవాని, ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, కుందూరు రాజు, ఎన్.ఎస్.ఎస్.పీఓ కొండలరావు తదితరులు పాల్గొన్నారు.



నక్కపల్లిలో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

ఎస్.రాయవరం: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో లక్ష్మీదేవరాజుపేట, గుర్రాజుపేట, గెడ్డపాలెం, కొరుప్రోలు తదితర పాఠశాలల్లో విద్యార్థులు గురువారం ర్యాలీ చేపట్టారు. స్వచ్ఛభారత్, మొక్కల పెంపకం, మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన ర్యాలీ చేశారు. పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా జీవించవచ్చని, ప్రతిఇంటికీ వ్యక్తిగత మరుగుదొడ్డి తప్పనిసరిగా నిర్మించుకోవాలని నినాదాలు చేశారు. పి.ధర్మవరంలో విద్యార్థులకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు వేణు, రమాదేవి, వెంకట్రావు, పంచాయతీ కార్యదర్శి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మీదేవరాజు పేటలో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

నిరుపేదలను ఆదుకుంటాం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: నిరుపేదలను ఆదుకునేందుకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వాయిస్ ఫర్ ది రైట్ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాల మహానాడు రాష్ట్ర సెక్రటరీ జనరల్ బోడపాటి శివదత్ పేర్కొన్నారు. గురువారం ఈనెల 22, 23 తేదీల్లో నిర్వహించనున్న ఉచిత వైద్యశిబిరానికి సంబంధించిన గోడ పత్రం విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాయకరావుపేట, తుని మండలాల పరిధిలో సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రెండు రోజుల పాటు వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. దీనిలో హైదరాబాదు, విశాఖపట్నం నుంచి వైద్యనిపుణులు పాల్గొంటారని, ఉచితంగా మందులు అందజేస్తారని ప్రకటించారు. బోడపాటి కాంతం, దిబ్బ శ్రీను, బి.నాగసత్యనారాయణ, ఎం.శ్రీను, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్నిరంగాల్లో ప్రతిభ చాటాలి

కోటవురట్ల, న్యూస్‌టుడే : విద్యార్థులు అన్ని రంగాల్లోనూ ప్రతిభ చాటాలని జన్మభూమి డివిజన్ ప్రత్యేకాధికారి రవిశంకర్ అన్నారు. గురువారం మండలంలో తంగేడు గ్రామంలో జరుగుతున్న జన్మభూమి కార్యక్రమాన్ని పరిశీలించడానికి వచ్చిన ఆయన గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో ఆంగ్ల పుస్తకాలు చదివించారు. తప్పులు లేకుండా చదవడంతో అభినందించారు. జన్మభూమి సందర్భంగా విద్యార్థులు పాఠశాల ఆవరణలో వేసిన రంగవల్లికలు చూసి ఆనందించారు. బాగా వేసిన విద్యార్థులను ఎంపిక చేసి, బహుమతులను అందజేశారు. చదువుతోపాటు క్రీడల్లో, పోటీ పరీక్షల్లోనూ రాణించాలన్నారు. ఎంపీడీఓ కళ్యాణి, మండల ప్రత్యేకాధికారి శ్రీధర్, ఎంఈఓ దాసు, ప్రధానోపాధ్యాయులు వెంకటలక్ష్మి, వెంకట అప్పారావు పాల్గొన్నారు.

పాడిరైతులకు సంక్రాంతి బోనస్



పాడి రైతులకు నగదు అందిస్తున్న సర్పంచి వెంకటరమణ

పిప్పల కొత్తపల్లి (కోటవురట్ల), న్యూస్‌టుడే : పాల ఉత్పత్తిదారుల కుటుంబాలు సంక్రాంతి పండగను బాగా జరుపుకోవాలని బోనస్‌ను అందిస్తున్నామని సర్పంచి రొంగల వెంకటరమణ అన్నారు. గురువారం మండలంలో పిప్పల కొత్తపల్లి గ్రామంలో ఉన్న విశాఖ డెయిరీ పాల ఉత్పత్తి కేంద్రంలో పాలుపోస్తున్న పాడిరైతులకు సంక్రాంతి పండగ బోనస్‌గా సర్పంచి వెంకటరమణ, సూపర్‌వైజర్ శ్రీను, ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు సత్యనారాయణ చేతులమీదుగా నగదు అందించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ పాడి రైతుల అభివృద్ధికి విశాఖ డెయిరీ కృషి చేస్తోందని, డెయిరీ అమలు చేస్తున్న పథకాలను పాడి రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల ఉత్పత్తిదారులు, డెయిరీ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



ర్యాలీ చేస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె.శైలజ పేర్కొన్నారు. గురువారం విద్యార్థులతో కలిసి పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బహిరంగ మల, మూత్ర విసర్జన ద్వారా రోగాలు వ్యాపిస్తున్నట్లు చెప్పారు. వీటి నివారణకు ఇంటింటికీ వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలని చెప్పారు. అంతా సంపూర్ణ ఆరోగ్యం కోసం ఆహారపు అలవాట్లలోనూ మార్పులు చేసుకోవాలని వివరించారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని చెప్పారు. అధ్యాపకులు కె.శ్రీహరి, భీమసేన, దివ్య, రాజశేఖర్, శివ తదితరులు పాల్గొన్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

సత్యవరం(పాయకరావుపేట): ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సీడీసీ ఛైర్మన్ బోయిడి శ్రీనివాసరావు తెలిపారు. సత్యవరంలో సామూహిక మరుగుదొడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మించుకోవాలని పేర్కొన్నారు. వృద్ధులు, దివ్యాంగులు వితంతువులకు పింఛన్లు సకాలంలో అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కిందని చెప్పారు. పేదలను ఆదుకునేందుకు పథకాలను అందుబాటులోకి తెచ్చారని వివరించారు. తెదేపా మండలశాఖ మాజీ అధ్యక్షులు కీర్తి సీతారాం, పరిశుద్ధరావు పాల్గొన్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో భారీ ఆస్తినష్టం

కె.వెంకటాపురం (కోటవురట్ల), న్యూస్‌టుడే : మండలంలో కె.వెంకటాపురం గ్రామంలో విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్ వలన టీవీలు, ఫ్రిజ్‌లు, ఫ్యాన్లు దగ్ధమయ్యాయి. గ్రామంలో ఓ వ్యక్తి ఇల్లు నిర్మిస్తున్నాడు. ఆ ఇంటి ఇనుప ఊచలు కరెంటు తీగలకు తగలడంతో షార్ట్‌సర్క్యూట్ అయ్యింది. దీంతో సుమారు 60 టీవీలు, 5 ఫ్రిజ్‌లు, 10 ఫ్యాన్లు దగ్ధమయ్యాయని, సుమారు రూ.5లక్షల విలువైన పరికరాలు కాలిపోయాయని గ్రామస్థులు చెబుతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో ఎస్సీ, బీసీ కాలనీల్లో సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీనిపై విద్యుత్తు అధికారులకు ఫిర్యాదు చేశామని గ్రామస్థులు చెప్పారు.





దగ్ధమైన ఫ్రిజ్ చూపిస్తున్న బాధితుడు, కాలిపోయిన టీవీ

నాయకత్వ శిక్షణకు విద్యార్థుల ఎంపిక

ఎస్.రాయవరం: ఈనెల 6, 7, 8 తేదీల్లో కర్నూలులో జరిగే జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర స్థాయి నాయకత్వ (లీడర్‌షిప్) కార్యకర్తల శిక్షణకు ఎస్.రాయవరం మండలం నుంచి ఆరుగురు విద్యార్థులు ఎంపికైనట్లు పాయకరావుపేట డివిజన్ కార్యదర్శి కొలగాని వరప్రసాద్ తెలిపారు. శ్రీఆదర్శ పాఠశాల నుంచి అపర్ణ, అనిత, ఆనంద్, అశ్విని, విశ్వశాంతి హైస్కూల్ నుంచి నాగచంద్రతేజ, ప్రేమసాయి పాఠశాల నుంచి జి.అరవింద్ ఎంపికైనట్లు తెలిపారు. వీరిని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.త్రిమూర్తులు, డివిజన్ కార్యదర్శి వరప్రసాద్ అభినందించారు.

ఆకట్టుకున్న భక్తి గీతాలాపన



ఆలయంలో కచేరీ చేస్తున్న కళాకారులు

ఉపమాక(నక్కపల్లి): ఉపమాక వెంకన్న ఆలయంలో భక్తిగీతాలాపన భక్తులను విశేషంగా అలరించింది. ధనుర్మాస వేడుకల్లో భాగంగా తితిదే అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో తితిదే అధికారులు ఇక్కడ ప్రత్యేకంగా అన్నమాచార్య సంకీర్తనలు, ఆధ్యాత్మిక ప్రసంగాల కార్యక్రమాలను ఏర్పాటు చేయించారు. దీనిలోభాగంగా గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అనేక భక్తిపాటలను కళాకారులు పాడారు. వేడుకల్లో భాగంగా ఉత్సవమూర్తులకు ఆలయ ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు, అర్చకులు కృష్ణమాచార్యులు నిత్య పూజలు చేశారు.

104 వైద్య సమాచారం



నక్కపల్లి, న్యూస్‌టుడే: పాయకరావుపేట మండలంలో గురువారం 104 వైద్యసేవలు అందనున్నాయి. దీనిలో భాగంగా వాహనం ఉదయం పెదరామభద్రపురం, మధ్యాహ్నం కొత్తూరు గ్రామాల్లో అందుబాటులో ఉంటుంది.

పాయకరావుపేట



అందరికీ పథకాలు.. అదే మాలక్ష్యం



భోజనం బాలేదని ఎమ్మెల్యే అనితకు చెబుతున్న విద్యార్థులు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: అందరికీ పథకాలు అందించి సమస్యలు పరిష్కరించడమే ధ్యేయమని నియోజకవర్గ ప్రత్యేకాధికారి పుష్పమణి పేర్కొన్నారు. గురువారం మండలంలోని పి.ఎల్.పురం, నామవరం గ్రామాల్లో జరిగిన జన్మభూమి గ్రామసభల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. పి.ఎల్.పురంలో పోలవరం కాలువ మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని వాటికి అడ్డుకట్ట వేయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. పాల్మన్‌పేట, ఈదటంలోనూ గ్రామసభలు జరిగాయి. తహసీల్దారు పాండురంగారెడ్డి, ఎంపీడీవో ఎ.ఎ.సాంబశివరావు, ఈవోఆర్డీ పి.వెంకటనారాయణ, పశుసంవర్ధకశాఖ ఏడీ జి.వెంకటస్వామి పాల్గొన్నారు.

గొడిచెర్ల, గుల్లిపాడు, డీఎల్ పురం(నక్కపల్లి), న్యూస్‌టుడే: నక్కపల్లి మండలంలో గురువారం జరిగిన అయిదో విడత జన్మభూమి కార్యక్రమాల్లో ప్రజలనుంచి పలు సమస్యలపై వినతులు వచ్చాయి. ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు, తహసీల్దార్ రాణి అమ్మాజీ, ఈఓఆర్డీ పి.ఎస్.కుమార్‌ల ఆధ్వర్యంలో అధికారుల బృందాలు గొడిచెర్ల, కాగిత, డీఎల్‌పురం, గుల్లిపాడు, అమలాపురం, జి.జగన్నాథపురం గ్రామాల్లో పర్యటించి ప్రజలతో సమావేశమయ్యారు. అనంతరం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమాలపై మాట్లాడారు. గొడిచెర్లలో మాత్రం స్థానికులు పలు సమస్యలపై అధికారులకు వినతులు అందించారు. కాగితలో జరిగిన సభలో పంచాయతీ కార్యదర్శి విధులకు సరిగా హాజరుకావడంలేదని ఫిర్యాదు చేశారు. గుల్లిపాడులో పశువైద్యాధికారి, సిబ్బంది బదిలీపై వెళ్లడంతో సేవలు అందడంలేదని వాపోయారు. గ్రామానికి చెందిన విద్యార్థిని ఎన్.విజయ ఆటపాటలు, చదువులో ముందుండటంతో పతకం బహూకరించారు. గ్రామంలో శుద్ధజలం ప్లాంటు కావాలని, సాగునీటి సంఘాలతో పనులు చేసినా నిధులు రాలేదని ఛైర్మన్ కన్నారావు ఫిర్యాదు చేశారు. గొడిచెర్ల సభలో ఇక్కడి ఉన్నత పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. సర్పంచులు నల్లల లక్ష్మీకుమారి, సూరకాసుల రామలక్ష్మి, గింజాల లక్ష్మణరావు, దేవవరపు దివాణం, ఎంపీటీసీ సభ్యులు వైబోయిన రమణ, కోశెట్టి కనక, లొడగల చంద్రరావు ఎంఈఓ ప్రసాద్ పాల్గొన్నారు.

కొరుప్రోలు, గుర్రాజుపేట, పెదఉప్పలం (ఎస్.రాయవరం), న్యూస్‌టుడే: మండల స్థాయి అధికారులంతా మీ దగ్గరికి వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని ఎంపీపీ వినోద్‌రాజు అన్నారు. కొరుప్రోలులో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి స్వచ్ఛభారత్‌పై ర్యాలీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పథకాలను నిశితంగా పరిశీలించి అర్హులకు పథకాలను అమలు చేసే విధంగా ఇక్కడే అర్జీలు స్వీకరిస్తున్నామన్నారు. గుర్రాజుపేట, పెదఉప్పలం గ్రామాల్లో నిర్వహించిన సభలో ప్రత్యేకాధికారి కోటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో స్వీకరించిన వినతుల పరిష్కారానికి అధికారులంతా ప్రాధాన్యం ఇస్తామన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు బొట్టా లక్ష్మి, మండల తెదేపా అధ్యక్షులు నల్లపురాజు వెంకటరాజు, ఎంపీడీఓ స్వరూపారాణి, తహసీల్దార్ వేణుగోపాల్, సర్పంచులు ప్రత్తిపాటి వరలక్ష్మి, కురందాసు శ్రీనివాసరావు, వీర్ల రవిశంకర్, ఎంపీటీసీ సభ్యురాలు యర్రా అమ్మాజీ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లింగాపురం (కోటవురట్ల), న్యూస్‌టుడే : అర్హులైనవారందరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనిత అన్నారు. గురువారం మండలంలో లింగాపురం గ్రామంలో ఎంపీడీఓ కళ్యాణి ఆధ్వర్యంలో సర్పంచి పోలమ్మ సమక్షంలో జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమానికి ఎమ్మెల్యే అనిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రజల క్షేమం కోసం నిరంతరం శ్రమపడుతున్నామన్నారు. రేషన్ కార్డు లేనివారికి, అర్హులైన వారికి పింఛన్లు అందిస్తున్నామన్నారు. పుట్టిన బిడ్డ క్షేమంగా ఉండాలని ఆసుపత్రిలోనే ప్రసవం అయిన తరువాత తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఇంటికి పంపస్తున్నామన్నారు. తెదేపా పాలన వచ్చిన తరువాత లింగాపురం గ్రామంలో 85 మంది విద్యార్థులకు ఏడాదికి 1200 చొప్పున ఉపకార వేతనాలు అందిస్తున్నామని, 238 మందికి రైతు రుణమాఫీ, డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాల పత్రాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం మహిళలకు వడ్డీ రుణ పత్రాలను, పాడి రైతులకు పశుగ్రాస చెక్కులను, విద్యార్థులకు ఉపకార వేతనాలను ఎమ్మెల్యే అనిత, మండల తెదేపా నాయకులు లాలం కాశీనాయుడు, సర్పంచి పోలమ్మ, మండల ప్రత్యేకాధికారి శ్రీధర్, ఎంపీపీ వరహాలమ్మ, ఎంపీడీఓ కళ్యాణి, తహసీల్దార్ శ్రీనివాస్ తదితరుల చేతులమీదుగా అందజేశారు. అలాగే పిప్పళ్ల కొత్తపల్లి, ఆక్సాహెబ్‌పేట, తంగేడు గ్రామాల్లో గ్రామసభలు జరిగాయి.

కోటవురట్ల, న్యూస్‌టుడే : కోటవురట్ల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలో లింగాపురం జన్మభూమి కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే అనితను జిల్లా బాలిక ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు కలిశారు. పాఠశాలలో పెడుతున్న మధ్యాహ్న భోజన పథకం బాగోవడం లేదని, అందులో పురుగులు ఉంటున్నాయన్నారు. దీంతో వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని.. అవసరమైతే వారిని తొలగించి, కొత్తవారిని నియమించాలని ఎంపీడీఓ కళ్యాణి తదితరులను ఎమ్మెల్యే ఆదేశించారు.



నామవరంలో గర్భిణులకు సీమంతం

పాఠశాలల్లో విద్యార్థుల సందడి

కోటవురట్ల, న్యూస్‌టుడే : మండలంలో పలు ప్రభుత్వ పాఠశాలల్లో జన్మభూమి కార్యక్రమం పండగ వాతావరణంలో జరిగింది. గురువారం లింగాపురం, చౌడువాడ, కె.వెంకటాపురం, తంగేడు, రాజుగోపాలపురం, కైలాసపట్నం, రాజుపేట, గవరపేట, పాములవాక, కోటవురట్ల కేజీబీవీ పాఠశాలల్లో పాఠశాలల్లో చదివే విద్యార్థులకు రంగవల్లికలు, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. లింగాపురం పాఠశాలలో విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలతో అలరించారు.



అమలాపురంలో సమస్యలు వివరిస్తున్న స్థానికులు



కృష్ణుడు, గోపికల నృత్యం చేస్తున్న చిన్నారులు



రేషన్‌కార్డులు అందజేస్తున్న ఎంపీపీ, అధికారులు

రేషన్ డిపోలో తనిఖీలు



చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న సభ్యుడు వెంకటరావు

కాగిత(నక్కపల్లి), న్యూస్‌టుడే: నక్కపల్లి మండలం కాగిత రేషన్‌డిపోలో రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు ఎల్.బి.వెంకటరావు గురువారం తనిఖీ చేశారు. ఆమేరకు ఇక్కడకు వచ్చిన డిపోలో రికార్డులను పరిశీలించారు. నిర్వహణపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వం ఏర్పాటు చేసిన చంద్రన్న సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలకు, అంగన్‌వాడీలకు సన్నబియ్యం ఇచ్చేలా ఏర్పాట్లు చేసిందన్నారు. ప్రభుత్వం ఇస్తున్న రేషన్ బియ్యాన్ని అమ్మినా, కొన్నా వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. డిపోల ద్వారా పేదలకు పంచదార, పప్పులు అందించేలా సర్కారు చర్యలు చేపడుతోందన్నారు.

